ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఢిల్లీలో ఎఐసిసి పెద్దలతో చర్చోపచర్చలు షురూ! 2
గాజా వ్యవహారంలో ట్రంప్‌కు నెతన్యాహు మద్దతు 5

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 6 పేజీలు: 10+4 వెల: 6.50

# 'గీత' దాటితే కఠిన చర్యలే



గురువారం హైదరాబాద్‌లో జరిగిన సిఎల్పీ సమావేశంలో సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి: సిఎల్పీ సమావేశంలో సిఎం రేవంత్

### కులగణన, ఎస్సీ వర్గీకరణపై రెండు బహిరంగ సభలు

### సూర్యాపేట, మెదక్ సభలకు రాహుల్, ఖర్గే రాక

### ఐదున్నరగంటలు సుదీర్ఘంగా సాగిన సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సూచించారు. గురువారం జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ లైన్ దాటుతున్న నేతలపై సీరియస్‌గా ఉండాలని హెచ్చరించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్ హెచ్చార్డీ)లో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం, ఏఐసీసీ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యేలకు పలు సూచనలు చేశారు. సీఎం, దీపాదాస్ మున్షి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి కార్యక్రమంజరిగింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేయాల్సిన బాధ్యతలు ఎమ్మెల్యేలదే అని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో హామీల అమలుకు ముందడుగు వేయాలని, సీసీ రోడ్లు, ఆలయాలు, నిర్మాణ అనుమతులకు, అభివృద్ధి పనులు, నిధుల మంజూరు కోసం మంత్రులను కలవాలని సీఎం ఎమ్మెల్యేలకు సూచించారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల పదవులను కేటాయించే,రిజర్వేషన్లను అమలు చేసే బాధ్యత కూడా ఎమ్మెల్యేలదే అని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హస్తం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరితో కలసి ముందుకువెళ్లి పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సూచనలు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల చొరవతో బీసీ కులగణన, ఎస్సీ >>2

# కాంగ్రెస్‌కు ఫ్యామిలీ ఫస్ట్



## ఎన్డీయేకు దేశం ఫస్ట్

### రాజ్యసభలో ప్రధాని మోడీ ధ్వజం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దేశప్రగతినిగురించే తాము, తమ ప్రభుత్వ ఆలోచనలు ఎప్పుడూ ఉంటాయని ఫ్యామిలీ ఫస్ట్ అనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అయితే దేశం ఫస్ట్ అనేది మా సిద్ధాంతమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. రాజ్యసభలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధానిమోడీ మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా ఉందని మనం దరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలుచేసారు. దేశప్రగతి, పేద ప్రజల అభ్యున్నతి పైనే మా ఆలోచనలు ప్రణాళికలుంటాయని, పదేళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తునానమని, సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్ నినాదంతో ముందుకెళుతున్నామని ప్రజలు మమ్మల్ని మూడుసార్లు విశ్వసించారని ఫ్యామిలీఫస్ట్ అన్నది కాంగ్రెస్ సిద్ధాంతమని, నేషన్‌ఫస్ట్ అనేది మా విధానం అని మోడీ వ్యాఖ్యానించారు. దేశానికి ఎదురయ్యే సమస్యలు తెలివితో పరిష్కరించాలని, మూడోసారి మాకు అవకాశం దక్కిందంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థంచేసుకున్నారనే భావించాలని, అభివృద్ధి దిశగానే మా ఆలోచనలు, పథకాలు ఉంటాయన్నారు. మా హయాంలో సమయం మొత్తం దేశప్రగతికోసమే వినియోగిస్తున్నామని, దేశంలో చివరి వ్యక్తికి సైతం సంక్షేమం అందించడం మా లక్ష్యం అని మోడీ అన్నారు. సుదీర్ఘకాలం దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని, అంతపెద్ద పార్టీ ఒక కుటుంబానికే పరిమితం అయిందని ప్రజలకళ్లకు >>2

# విద్యార్థులకు తీవ్ర నష్టం



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన కెటిఆర్, వినోద్ తదితరులు

## యుజిసి నిబంధనలపై బిఆర్‌ఎస్ అభ్యంతరం

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

### సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల దాకా విస్తరించాలని గడ్కరీకి వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలోని బిఆర్‌ఎస్ నేతల బృందం గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసింది. యుజిసి ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బిఆర్‌ఎస్ నేతలు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది.ఆ తర్వాత 365బి జాతీయ రహదారిని సూర్యపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ కేంద్ర మంత్రి నితిన్ గడర్కీరీని కోరింది. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం యుజిసి నిబంధనలో చేయదలచిన మార్పులపైన కేంద్ర ప్రభుత్వానికి మా పార్టీ ఆలోచనలను లెటర్ రూపంలో తెలియజేశామని తెలిపారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా దేశ పౌరులు విజయవంతంగా తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారంటే దానికి ప్రధాన కారణం దేశంలోని యూనివర్సిటీలే, యూనివర్సిటీలో జరుగుతున్న రీసెర్చ్ పరిశోధనల ఫలితాల వల్లనే ఇది సాధ్యమైందన్నారు. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధితో పాటు అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు, యూనివర్సిటీలు ఐఐటి వంటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాసంస్థలు కూడా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం యూజీసీ నిబంధనలో తేవాలనుకుంటున్న మార్పులపైన మా పార్టీ డిమాండ్లను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధానికి తెలియజేశామన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకానికి వేసే సర్చ్ కమిటీలకు బాధ్యతను పూర్తిగా రాష్ట్ర గవర్నర్‌కు అప్పగిస్తూ కేంద్రం తీసుకురానున్న యుజిసి నిబంధనల పైన ధర్మేంద్ర ప్రధాన్‌కి కూలంకషంగా వివరించామన్నారు. రానున్న నూతన యుజిసి మార్గదర్శకాలు మార్పుల పైన మా పార్టీ తరఫున విద్య రంగ మేధావులతో ఒక సమావేశం నిర్వహించిన తర్వాత మా పార్టీ ఆలోచనలను కేంద్ర >>2



# 'పాలమూరు'కు జాతీయహోదా సాధ్యం కాదు..


### స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

**హైదరాబాద్,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ఖరాఖండిగా తేల్చిచెప్పింది. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రాజెక్టుసాంకేతిక, ఆర్థికమదింపు చేయకుండా జాతీయ హోదా ఇవ్వడం సాధ్యం కాదని వివరణ ఇచ్చింది.2015 జూన్ 11న తెలంగాణ ప్రథమ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కరివెన వద్ద ప్రాజెక్టు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడులక్షల ఎకరాలు, రంగారెడ్డిజిల్లాలో 2.7లక్షల ఎకరాలు నల్లగొండజిల్లాలో 30వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభం నుంచి జాతీయహోదా కోసం రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేస్తూనే ఉంది. పలుమార్లు విజ్ఞప్తులు కూడా చేశారు.హైదరాబాద్‌కుతాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి,నల్లగొండ జిల్లాల్లో తాగునీరు సాగునీరు అందిం చే లక్ష్యాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లాకొల్లా పూర్ మండలంలోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుంచి నీటిని రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌మండలం లక్ష్మీదేవిపల్లి వరకు సరఫరాచేస్తారు. వర్షాకాలంలో 60రోజులలో రోజుకు 1.5టిఎంసి చొప్పున 90టిఎంసిలు నీటిని ఎత్తిపోయాలనే ప్రాజెక్టు లక్ష్యంగా నిర్మించారు.

## 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామా!

### అమెరికాలో ఫలిస్తున్న ట్రంప్ వ్యూహం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 6:** గాజానుస్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికి తోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా మిత్రదేశాలైన సౌదీ, జోర్డాన్‌లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. ట్రంప్ దీనిని చాలా స్పష్టం చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్‌నిర్మించగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తున్నారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశ్ మనుషులకు నివాస యోగ్యం కాదు. ఇలాంటి >>2



# జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

### మార్చి 10న నోటిఫికేషన్, 12 నుంచి దరఖాస్తులు

### షెడ్యూలు విడుదల చేసిన బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2025కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 12 నుంచి స్వీకరించనున్నారు. మే 13 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 1న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2025కి సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి గురువారం విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఎడ్‌సెట్-2025 కమిటీ మొదటి సమావేశంలో గురువారం జరిగింది.

ఎడ్‌సెట్‌ను ఈ ఏడాది కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనుంది. కమిటీ సమావేశం అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌తోపాటు వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డి, ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బి వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. మార్చి 10న ఎడ్ సెట్-2025 నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు.

మార్చి 12 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మే 13 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 1న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు.

మార్చి 17 నుంచి పిఇ సెట్ దరఖాస్తులు 3



మృతిచెందిన రిత్విక (ఫైల్)

# చిన్నారిని బలిగొన్న స్కూలు వ్యాన్

### డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలికను ఢీకొన్న వాహనం

**హాయత్‌నగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రైవేటు వ్యాన్ ఢీకొని ఎల్‌కేజీ విద్యార్థిని మృతిచెందిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. పెద్దఅంబర్‌పేటలోని హనుమాన్‌హిల్స్‌కు చెందిన బొబ్బిలోగామ నర్సింహ కుమార్తె రిత్విక(4) శ్రీచైతన్యస్కూల్‌లో ఎల్.కె.జి చదువుతోంది. ఈనెల 6న మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్కూల్ నుంచి తిరిగివస్తూ ఇంటికి సమీపంలో ప్రైవేటువ్యాన్‌దిగింది. వ్యాన్‌ముందునుంచి నడుచుకుంటూ వెళ్తుండగా వ్యాన్‌డ్రైవర్ కొమ్ము గణేష్ ఆమెను గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యాన్‌తో బాలికను ఢీకొట్టాడు. ప్రమాదంలో వ్యాన్‌టైర్ రిత్విక తలపై నుంచి వెళ్లడంతో ఆమెఅక్కడికక్కడే మృతిచెందింది. బాలికకుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





మధ్యప్రదేశ్‌లోని బహ్రేటా సాని గ్రామంలో గురువారం కూలిపోయిన మిరేజ్ 2000 శిక్షణ విమానం

## కుప్పకూలిన వాయుసేన శిక్షణ విమానం

**భోపాల్, ఫిబ్రవరి 6:** వాయుసేనకు చెందిన మిరేజ్2000 శిక్షణ విమానం రాష్ట్రంలోని బహ్రేటా సాని గ్రామంలో కూలిపోయింది. శివపురిజిల్లాలోని ఈ గ్రామంలోని పొలాల్లో కూలిపోయింది. అయితే ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడగలిగారు. ఈసంఘటనలో ఎవ్వరికీ ప్రాణహానిలేదని అధికారులు తెలిపారు. స్థానికఅధికారులు వెంటనే సహాయక బృందాన్ని స్థలానికి పంపించారు. ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. విమానం ఒక పొలంలో కూలిపోయిందని,గ్రామస్తులు అనేకమంది ఆ ప్రాంతానికి చేరి శకలాలను పరిశీలిస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. ప్రమాదంపై వాయుసేన విచారణకు ఆదేశించింది. 2024 నవంబరులో కూడా ఇలాగే మిగ్ 29 విమానం ఒకటి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో పొలాల్లో కూలిపోయింది. శిక్షణకోసం రోజువారిగా ఇచ్చే కార్యక్రమంలో పైకి ఎగిసిన విమానం సాంకేతిక లోపంతో కూలిపోతే ఆ ప్రమాదంలో కూడా పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు.

## జనసేనకు తెలంగాణలో కూడా గాజు గ్లాస్ గుర్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** జనసేన పార్టీకి తెలంగాణ ఎలక్షన్ కమిషన్ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కామన్ సింబల్‌తో పోటీ చేసే వెసులుబాటు కల్పించింది. అయితే జనసేన తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో లేనట్టే కనిపిస్తోంది. ఎన్డీయే కూటమిలో భాగంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ తెలంగాణలో కొన్ని స్థానాల్లో పోటీ చేసింది. పవన్ కళ్యాణ్ పోటీకి సుముఖంగా లేనప్పటికీ బీజేపీ ఒత్తిడితో ఆఖరి నిమిషంలో 8 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలబెట్టారు. పోటీ చేసిన అన్ని చోట్లా డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారు. అనంతరం పూర్తిగా ఏపీ ఎన్నికలపైనే దృష్టి పెట్టారు. అక్కడ పోటీ చేసిన 21 స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఫోకస్ ఏపీ రాజకీయాలపైనే ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ స్థానిక ఎన్నికల్లో జనసేన పోటీ చేయకపోవచ్చునని అంటున్నారు.

## రాధాకిషన్ రావును అరెస్టు చేయొద్దని హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్‌రావుకు ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల 12వ తేదీ వరకు రాధాకిషన్‌రావును అరెస్టు చేయవద్దని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తన ఫోన్ ట్యాప్ చేశారన్న చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో రాధాకిషన్‌పై కేసు నమోదు అయ్యింది. దీంతో ఈ కేసును కొట్టివేయాలని రాధాకిషన్‌రావు.. గతంలో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాడు. తాజాగా ఈ కేసులో దాఖలైన పిటిషన్ పై విచారించిన కోర్టు.. రాధాకిషన్ రావును అరెస్టు చేయొద్దని చెప్పింది.

## బేగంపేట విమానాశ్రయంలో ప్రమాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** బేగంపేట విమానాశ్రయంలో ప్రమాదం చోటు చేసుకోవడం కలకలం రేపుతుంది. ఇందుకు సంబందించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ల్యాండ్ అవుతున్న క్రమంలో ఓ ట్రైనీ ఎయిర్ క్రాఫ్ట్ అదుపుతప్పి రన్ వే నుంచి పక్కకు ఒరిగి పోయింది. ఎయిర్ క్రాఫ్ట్ ముందు చక్రం వంగిపోవడంతో రన్ వేను చీల్చుకుంటూ కొంత దూరం ముందుకు వెళ్లింది. దీంతో రన్ వే దెబ్బతిన్నది. ఈ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడినట్లు తెలిసింది. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే ఎయిర్ పోర్టు సిబ్బంది స్పందించి అవసరమైన చర్యలు చేపట్టారు. పాడైన రన్ వే ను ప్రస్తుతం అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. దీంతో బేగంపేట విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ఆలస్యంగా సాగినట్లు సమాచారం. సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లే ముందు ఈ ప్రమాదం చోటు చేసుకోవడం కలకలం రేపింది.

## చైనా డీప్‌సీక్‌పై దక్షిణకొరియా నిషేధం!

**సియోల్, ఫిబ్రవరి 6:** కృత్రిమమేధ రంగంలో తాజా సంచలనం చైనాకు చెందిన దీప్‌సీక్ ఒకవైపు దూసుకుపోతుంటే మరోవైపు ఈ సంస్థపై అనుమానాలు కూడా ఎక్కువ వస్తున్నాయి. డీప్‌సీక్ వాడకంపై ఇప్పటికే పలు దేశాలు నిషేధం విదించగా తాజాగా దక్షిణకొరియా సైతం ఆ జాబితాలోచేరింది. ఆ దేశ రక్షణ వాణిజ్య కంప్యూటర్లలో డీప్‌సీక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. డీప్‌సీక్ వినియోగంపై పలుదేశాలనుంచి వస్తున్న ఆందోళనల నేపథ్యంలోనే దాన్ని నిషేధించాలనినిర్ణయించామని ఇంటెలిజెన్స్ అధికారులు వినియోగంలోజాగ్రత్తలు వహించాలనియూజర్లకు చెందిన వ్యక్తిగత సమాచార సేకరణ వ్యవస్థకు సంబంధించిన వివరాలు అస్పష్టంగా ఉన్నాయని రక్షణ వాణిజ్యమంత్రిత్వశాఖలు వెల్లడించాయి. దేశ పర్యావరణ మంత్రిత్వశాఖసైతం ఇదే హెచ్చరికలుజారీచేసింది. అమెరికాలో నిషేధం ఎదుర్కొన్న చైనా ప్రభుత్వరంగ టెలికాం కంపెనీతో డీప్‌సీక్‌కు సంబంధాలున్నాయని నిపుణులు చెపుతున్నారు. కంప్యూటర్ కోడ్ ద్వారా యూజర్లకు చెందిన లాగిన్‌సమాచారాన్ని ఆ టెలికాం సంస్థకు చేరవేస్తోందని చెపుతున్నారు. తొలుత కెనడాకు చెందినఫీరూట్ సెక్యూరిటీసంస్థ దీన్ని గుర్తించి అసోసియేట్‌ప్రెస్ వార్తాసంస్థతో పంచుకుంది. ఈవివరాలను స్వతంత్రకంప్యూటర్ నిపుణులుధృవీకరించారు. అయితే డేటా బదిలీజరిగిందా లేదా అన్నది మాత్రం ఈ సంస్థలు గుర్తించలేదు. ఈ ఆరోపణలపై అటు డీప్‌సీక్‌గాని చైనా మొబైల్‌కానీ స్పందించలేదు. దీనితో డీప్ సీక్ సేవలపై ఆస్ట్రేలియా, ఇటలీ, తైవాన్‌దేశాలు ఇప్పటికే నిషేధంప్రకటించాయి. ప్రభుత్వ కంప్యూటర్లు,డివైజ్‌లలో వాడకంపై ఆస్ట్రేలియా నిషేధం ప్రకటించింది వ్యక్తిగత డివైజ్‌లపై మాత్రం నిషేధంలేదు. డీప్‌సీక్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలని పౌరులకు అక్కడి ప్రభుత్వం సూచించింది. ప్రైవసీ ఆందోళనలు పరిష్కరించడంలో డీప్‌సీక్ విఫలం అయిన నేపథ్యంలో దేశంలో చాట్‌బాట్‌ను బ్లాక్‌చేస్తున్నట్లు ఇటలీ డేటా ప్రొటెక్షన్ అథారిటీ వెల్లడించింది. ప్రభుత్వ సంస్థల్లో డీప్‌సీక్ వినియోగం నిషేధిస్తూ తైవాన్‌కూడా ఇలాగే ఆదేశాలు జారీచేసింది.

# ఢిల్లీలో ఏఐసిసి పెద్దలతో చర్చోపచర్చలు షురూ!

### స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కేబినెట్ విస్తరణ అజెండా

### కెసి వేణుగోపాల్‌తో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కేబినెట్ విస్తరణ, కులగణన,ఎస్సీ వర్గీకరణలపై బహిరంగ సభలు తదితర అంశాలపై ఏఐసిసి పెద్దలతో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దల చర్చోపచర్చలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ చీఫ్ మహేశ్ గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. వారి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రాత్రి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో వారు భేటీ అయ్యారు.

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు,కులగణన,ఎస్సీ వర్గీకరణ,పిసిసి కార్యవర్గం కూర్పు,స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం. శుక్రవారం కూడా వారి భేటీలు కొనసాగనున్నాయి. కాగా, ఏఐసీసీ నుంచి పిలుపు రావడంతో పర్యటన కొనసాగింది. దీనికి అనుగుణంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగే సమావేశాన్ని కూడా ఉదయమే నిర్వహించేలా ప్రీపోన్ అయింది. సీఎల్పీ తరహాలోనే ఈ సమావేశాన్ని నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. తొలుత నిర్ణయించుకున్న షెడ్యూలు ప్రకారం మధ్యాహ్నం తర్వాత ఈ సమావేశం జరగాల్సి ఉన్నది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడి తర్వాత ఏఐసీసీ నేతలతో భేటీ కావాలని సీఎం భావించారు. కానీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిపోవడంతో ఏఐసీసీ నుంచి వచ్చిన పిలుపు మేరకు వారు వెళ్లారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన కులగణన, ఎస్సీ వర్గీకరణ తీర్మానాల గురించి ఏఐసీసీ నేతలకు వివరించనున్నారు. ఎన్నికల మేనిఫెస్టో, డిక్లరేషన్‌లలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని తెలియజేయనున్నారు. వీటితో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండిపోయిన క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితరాలపై కూడా చర్చించే అవకాశమున్నది. గత నెలలో ఢిల్లీ పర్యటన సందర్భంగానే అధిష్టానం ముందు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన పెట్టినట్లు తెలిసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత చర్చిద్దామని వాయిదా వేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏఐసీసీ నుంచి పిలుపు రావడంతో క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాలు కొలిక్కి వచ్చే అవకాశమున్నది. మంత్రివర్గంలో చోటు లభిస్తుందని ఆశలు పెట్టుకున్నవారికి ఈసారి సీఎం ఢిల్లీ ట్రిప్‌తో ఉత్కంఠకి తెరపడుతుందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలనుకుంటున్నందున ఈ అంశాన్ని కూడా ఏఐసీసీ నేతల దృష్టికి తీసుకెళ్ళే అవకాశమున్నది. ఢిల్లీ టూర్ ఎన్ని రోజులుంటుందనేది తేల లేదు. ఫిబ్రవరి 15 లోగానే పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వస్తుందంటూ మంత్రి పొంగులేటి ఇటీవల వ్యాఖ్యానించడంతో ఆ లోపే క్యాబినెట్ విస్తరణ కంప్లీట్ అవుతుందా?.. లేక మరోసారి వాయిదా పడుతుందా?.. అనే కొత్త సందిగ్ధత ఆశావహుల్లో మొదలైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ, క్యాబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలు చర్చకు వస్తాయనేది పార్టీ నేతల్లో ఆసక్తికరంగా మారింది. సీఎంతో పాటు పీసీసీ చీఫ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కూడా ఢిల్లీ పెద్దల సమావేశంలో పాల్గొంటున్నందున కీలకమైన అంశాలపై హైకమాండ్ దిశానిర్దేశం చేయనుంది.

## ప్రతీకారం తప్పక తీర్చుకుంటా!

### బంగ్లాలో తమ నివాసాల ధ్వంసంపై షేక్ హాసీనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** చరిత్రను బంగ్లాదేశ్ విధ్వంసకారులు మరువకూడదని, చరిత్రను విస్మరించలేరని, అలాగే చరిత్రను ధ్వంసం చేస్తేప్రతీకారం తీర్చుకుంటుందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హాసీనా హెచ్చరించారు. ఢాకాలో తన తండ్రి షేక్ ముజిబుర్‌రెహామాన్ ఇంటిని ధ్వంసంచేయడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశ రాజ్యాంగం, స్వాతంత్ర్యాన్ని విస్మరించిన దుండగులు నేడు జాతీయ పతాకాన్ని సైతం ధ్వంసంచేస్తారని ఆమె ఆరోపించారు.

వేలాదిమంది అమరులైన తర్వాత ఎంతో అతికష్టంపై దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చామని ఈనాటి ప్రభుత్వం చరిత్రను విస్మరిస్తోందని ప్రస్తుత మహ్మద్ యూనస్ కేర్‌టేకర్‌ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఢాకాలోని 32ధన్‌మోండి నివాసంగా చెపు తున్న బంగ్లా జాతిపిత షేక్‌ముజిబుర్ రెహామాన్ ఇంటిని ఆందోళనకారులు ర్యాలీగా వెళ్లి ధ్వంసంచేసారు. అలాగే భవనంలో పలు భాగాలకు నిప్పుపెట్టారు. అలాగే పలువురు ఆవామీ లీగ్ నాయకుల ఇళ్లు, ఆవామీలీగ్ కార్యాలయాలను కూడా ధ్వంసంచేసారు. షేక్ బుజబుర్‌రెహమాన్ విగ్రహాలను కూడా ధ్వంసంచేసారు.

హాసీనా భర్త వాజేద్‌మియాన్ నివాసం సుధా సదన్, ఆమె సోదరులు షేక్ హెలాల్‌ఉద్దీన్, షేక్ సలావుద్దీన్ జ్యూయెల్‌ల నివాసాలను కూడా ధ్వంసంచేసారు. ఈ విధ్వంసకాండపై తీవ్రంగా స్పందించిన హాసీనా చరిత్రను ధ్వంసంచేయలేరని, అలాగే అదే చరిత్రకు ప్రతీకారం తీర్చుకోడం కూడా తెలుసని వ్యాఖ్యలుచేసారు.

హాసీనా వ్యాఖ్యలపై బంగ్లా విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. ఢాకాలోని తాత్కాలిక భారత్ రాయబారిని పిలిపించి బంగ్లాదేశ్ విదేశాంగ ప్రతినిధి తౌహుద్‌మహ్మద్ హాసీనా వ్యాఖ్యలపట్ల నిరసన, తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.

## 18 మెడికల్ కాలేజీలకు యుజిసి షోకాజ్ నోటీసులు

### యాంటీ ర్యాగింగ్ నిబంధనలు పాటించక పోవడంతో నోటీసులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేశంలోని మెడికల్ కాలేజీలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) షాక్ ఇచ్చింది. ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని మెడికల్ కాలేజీలకు యుజిసి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ర్యాగింగ్ నిరోధక నిబంధనలను పాటించలేదనే ఆరోపణలతో దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు యుజిసి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరిలలో రెండు చొప్పున కాలేజీలు ఉండగా, ఆంధ్రప్రదేశ్, బిహార్‌లలో మూడు, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కటి ఉన్నాయి.

ర్యాగింగ్‌ని అరికట్టడానికి 2009 యాంటీ ర్యాగింగ్ రూల్స్‌లో నిర్దేశించిన తప్పనిసరి అవసరాలను కళాశాలలు పాటించలేదని పేర్కొంటూ యుజిసి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. యాంటీ ర్యాగింగ్ నిబంధనల ప్రకారం విద్యార్థులకు సూచనలివ్వడంలో ఈ కళాశాలలు విఫలమయ్యాయని యూజీసీ కార్యదర్శి మనీష్ జోషి నోటీసులో పేర్కొన్నారు. యాంటీ ర్యాగింగ్ రూల్స్- 2009 ప్రకారం.. విద్యార్థి, వారి తల్లిదండ్రులు కళాశాలలో అడ్మిషన్ తీసుకునే సమయంలో, ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో ర్యాగింగ్ నిరోధక ఒప్పందాన్ని సమర్పించాలని స్పష్టం చేశారు. కానీ ఈ విద్యా సంస్థలు వాటిని పాటించలేదని తెలిపారు. అందుకే నోటీసులు జారీ చేసినట్టు పేర్కొన్నారు. నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు కళాశాలలను ఈ లోపానికి గల కారణలపై లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ నోటీసులు జనవరి 23న యుజిసి జారీ చేయగా.. రాష్ట్రంలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించి అందుకు తగిన పత్రాలను ఇప్పటికే యుజిసికి కూడా సమర్పించినట్టు తెలిసింది.



గురువారం హైదరాబాద్‌లో జగ్గీ వాసుదేవ్‌కు మెమొంటో అందజేస్తున్న సిఎం రేవంత్

## సిఎం రేవంత్‌రెడ్డితో జగ్గీ వాసుదేవ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సద్గురు కలిసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శాలువతో సద్గురున సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. వారిద్దరు దాదాపు 30 నిమిషాలు సమావేశం అయ్యారు. తమ ఫౌండేషన్ చేపట్టనున్న కార్యక్రమాలకు రేవంత్ రెడ్డిని సద్గురు ఆహ్వానించారు.

## ‘గీత’ దాటితే కఠిన చర్యలే

>> వర్గీకరణ మోక్షం లభించిందని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీ కులగణన జరిగన ఏకైన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బీహార్ వంటి రాష్ట్రాలు కులగణన చేపట్టినా కార్యరూపం దల్చలేదని పేర్కొన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ ఈ రెండు కీలకమైన నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడి సూచించారు. బీసీ కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై.. రెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సీఎల్పీ సమావేశం దాదాపు ఐదున్నర గంటల పాటు కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం అయిన ఈ సీఎల్పీ మీటింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగింది. పార్టీ లైన్ దాటుతున్న నేతలపై సీరియస్‌గా ఉండాలని హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీ విధానాలను సొంత పార్టీ నేతలే తప్పుబడితే ప్రజల్లో కన్ఫ్యూజన్ అవుతోందని చెప్పారు. పార్టీలోనే ఉంటూ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పార్టీ విధానాలపై అనుమానాలు ఉంటే పార్టీ ఇంటర్నల్ వేదికలపై మాత్రమే చర్చించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సిఎల్పీ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి సహా రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవడం తప్పేం కాదు: మహేశ్‌కుమార్‌గౌడ్

సీఎల్పీ సమావేశం అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు.

ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించినట్లుగా ఆయన వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారని,ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశామని తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారని పేర్కొన్నారు.కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించామని తెలిపారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నారని ఆయన వివరించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించామని తెలిపారు. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నామన్న ఆయన ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని వివరించారు. సూర్యాపేట లో కులగణన పై రాహుల్ గాంధీతో భారీ బహిరంగ సభ, ఎస్సీ వర్గీకరణపై మెదక్‌లో ఖర్గేతో బహిరంగ సభ కోసం ఆహ్వానించాలని డిల్లికి పోతున్నామని తెలిపారు. కేటిఆర్ బీజేపీతో లోపాయకారి ఒప్పందం కోసం ఢిల్లీ పోయిండు అని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సిఎల్పీ సమావేశంలో చర్చించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులకు ,ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశామని పేర్కొన్నారు. కులగణనపై అధికారిక డాక్యుమెంట్ ను అసెంబ్లీలో ఉంచామని, బీసీ సంఘాలను తప్పుదోవ పట్టించే విధంగా బీఆర్ఎస్, బీజేపీ వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.పీసీసి కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నామని, రెండు మూడు రోజుల్లో ఏర్పాటవుతుందన్నారు. మంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక పరిస్థితులపై,ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. వర్గీకరణ,కులగణన ను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు,డీసీసీలకు దిశా నిర్దేశం చేశామన్నారు.

## విద్యార్థులకు తీవ్ర నష్టం

>> ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలియజేశామన్నారు. నో సూటబుల్ క్యాండిడేట్ ఫౌండ్ అనే ఒక నిబంధనను తీసుకురావడం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఉన్న రిజర్వేషన్ల ప్రకారం కాకుండా అభ్యర్థులు దొరకలేదని సాకుతో ఆ ఉద్యోగాలు ఇతర కేటగిరీలను భర్తీ చేసే ప్రమాదముందన్నారు. ఇది భారత రాజ్యాంగం ఆయా సామాజిక వర్గాలకు ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన హక్కును హరించడమేనని చెప్పారు. యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీలో కేవలం విద్యార్హతల పైన మాత్రమే కాకుండా పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించామన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని హక్కులను హరించకుండా యుజిసి నూతన నిబంధనలను రూపొందించాలని కోరామన్నారు.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విజ్ఞప్తి మేరకు బిఆర్ఎస్ తరఫున.. సిరిసిల్ల వరకు నిర్మాణం అవుతున్న జాతీయ రహదారి 365 బిని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారిని 63 కలిపేలా విస్తరించాలని విజ్ఞప్తి చేశామన్నారు. పార్టీ మారిన వారి పైన బిఆర్ఎస్ పార్టీ తరఫున వేసిన కేసును కూడా ఫాలో అప్ చేస్తామని,. ఈ మేరకు మా పార్టీ నేతల బృందం న్యాయవాదులతో సమావేశం అవుతుందని, కచ్చితంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన వేటుపడేలా.. కోర్టులో కొట్లాడుతామని పేర్కొన్నారు.

## సిఎల్పీ సమావేశానికి వెళ్లని పార్టీ మారిన ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి6:** సిఎల్పీ సమావేశం వేళ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు కీలక నిర్ణయం తీసుకున్నారు. గురువారం జరిగిన సిఎల్పీ సమావేశానికి వారు హాజరు కాలేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవలే ఈ 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పుపై లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న వారిలో దానం నాగేందర్,కడియం శ్రీహరి,తెల్లం వెంకటరావు,ప్రకాశ్‌గౌడ్,బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి,అరికెపూడి గాంధీ,గూడెం మహిపాల్‌రెడ్డి, కాలె యాదయ్య,సంజయ్‌కుమార్ నోటీసులు అందుకున్నారు. అయితే వీరంతా సమాధానం ఇచ్చేందుకు గడువు కోరారు. పార్టీ ఫిరాయించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉండటంతో సిఎల్పీన సమావేశానికి హాజరు కావొద్దని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 7-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.9.26
రోహిణి సా.6.39
వర్జ్యం : రా.12.07-12.41
దు.ఉ.9.03-9.49 2) మ.12.52-1.38
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-5.50
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహన సౌఖ్యం. బంధువుల కలయిక.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలు చేపడతారు. రుణాలు తీరుస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి. నూతన పరిచయాలు.

**కన్య :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పట్టుదల పెరుగుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించుకొంటారు. విలువైన వస్తువులు జాగ్రత్త.

**వృశ్చికం:** ఖర్చులు అధికం.మిత్రుల నుండి వత్తిడులు పెరుగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. పెద్దల సలహాలు స్వీకరిస్తారు. ఇంటా బయట అనుకూలం.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధికమిస్తారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**కుంభం:** మీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కొత్త విషయాలు తెలుసుకొంటారు.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖుల కలయిక. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఉద్యోగులు రాజీనామా!

>> పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్లకూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటున్నాం. ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించాలనుకుంటున్నామన్నారు. ట్రంప్ ఈ ప్రపంచంలో అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఒప్పందం చేసుకొంటారు. అని ఆమె వెల్లడించారు. బందీలను విడిపించడానికిఅమెరికా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గాజాలో పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ట్రంప్‌తో భేటీ అయ్యారు. గాజాలో ఉన్న 20 లక్షల మంది పాలస్తీనియన్లు వేరే ఏదైనా ప్రాంతానికి వెళితే గాజా ప్రాంతాన్ని అమెరికా పునర్నిర్మించాలనుకుంటుందన్నారు.

## ఫ్యామిలీ ఫస్ట్

>> గంతలు కట్టి అధికారాన్ని నిలబెట్టుకున్నారన్నారు. అందుకే ఆ పార్టీలో సబ్‌కా సాత్‌సబ్‌కా వికాస్ సాధ్యం కాదని ప్రజలు మాకు అధికారం ఇచ్చారని, దశాబ్దాలుగా ఓబీసీలు ఇబ్బందులు కష్టాలు మేం విన్నామనిమోడీ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకోసం 10 శాతం రిజర్వేషన్లు తెచ్చామని ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇబ్బందిలేకుండా 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఇచ్చామని ఈడబ్ల్యు రిజర్వేషన్లను ఒబిసిలు కూడా స్వాగతించారన్నారు. దివ్యాంగులకోసం ఎన్నో ఉపాధి కల్పన ప్రణాలికలు అమలుచేస్తున్నామన్నారు. ట్రాన్స్ జెండర్లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చరిత్రాత్మకమైన నారీశక్తి వందన్‌చట్టంకూడా చేసామని, కొత్తపార్లమెంటుభవనంలో తొలినిర్ణయం నారీశక్తికి సంబంధించినదే కావడం పట్ల ఎంతో గర్వంగా ఉందని మోడీ అన్నారు. కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి చరిత్రలో ఎక్కడచూసినా కాంగ్రెస్ తప్పులే కనిపిస్తాయనిప్రధాని ధ్వజమెత్తారు. దేశానికి తొలిప్రధానిగా ఉన్న సమయంలో నెహ్రూకూడా ప్రజలను వంచించారన్నారు. ముంబయిలో కార్మికుల సమ్మెజరిగితే గీతరచయి మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటపాడారని, అందుకు నెహ్రూ ఆయన్ను జైల్లో పెట్టారన్నారు. అందుకు నిరసనగా బలరాజ్‌సాహ్ని నిరసన ఊరేగింపులో పాల్గొంటే ఆయన్ను కూడా జైలులోపెట్టారని, లతా మంగేష్కర్ సోదరుడు హృదయనాథ్‌మంగేష్కర్ ఆలిండియా రేడియోలో వీర్ సావర్కర్‌పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీనికారణంగా ఆయన్ను ఆకాశవాణినుంచే తొలగించారని మోడీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు.

# తెలంగాణకు 176.5 కోట్లు కేటాయించిన కేంద్రం

## ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయ పథకం కింద సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 176.5 కోట్లు కేటాయించింది. జాతీయ రోడ్డు రవాణా శాఖ.. రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయం 2024-2025 పథకం నిర్వహణలో భాగంగా.. కీలకమైన మైలెస్టోన్స్ సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి అదనపు ప్రోత్సాహక సహాయాన్ని కేంద్రం అందించింది. తెలంగాణ రాష్ట్రం మైల్‌స్టోన్ 1లో రూ. 125 కోట్లను.. మైల్‌స్టోన్ 2లో రూ. 51.5 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత రూ. 50 కోట్లు కేటాయించారు. మైల్‌స్టోన్ 2లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికను పంపినది. ఈ పథకం కింద రూ 75 కోట్లు అర్హత సాధించినది తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాల్లో.. 21 జిల్లాలు ప్రయారిటీగా తీసుకున్నందుకు రూ. 31.5 కోట్లు అర్హత సాధించింది. మరో రూ.20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం కేటాయించారు. మొత్తం రూ 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 176.5 కోట్లు రాష్ట్రానికి కేటాయించారు.

# మార్చి 15 నుంచి పిఇ సెట్ దరఖాస్తుల స్వీకరణ

## ఆ నెల 12న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్ (పీఈసెట్)-2025కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 12న జారీ చేయనున్నారు. పీఈసెట్-2025ను పాలమూరు యూనివర్సిటీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పీఈసెట్-2025 కమిటీ మొదటి సమావేశం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో గురువారం జరిగింది. అనంతరం పీఈసెట్-2025 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడిన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, పీఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ పాల్గొన్నారు. పీఈసెట్ దరఖాస్తులను మార్చి 15 నుంచి మే 24 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 500తో మే 30 వరకు స్వీకరించనున్నారు. పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# ఉరి వేసుకొని టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రూ.50 వేల ఆర్థిక సహాయం



బాలిక (ఫైల్)

**బాలానగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ మండల కేంద్రంలోని జనరల్ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఉదయం జరిగింది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆరాధ్య (15) విద్యా ర్థులందరూ ప్రార్థన కొరకు సిద్ధమవుతున్న సందర్భంలో, ఎవరు లేని సమయం చూసి ఏడవ తరగతిలో చీరతో ఉరి వేసుకోగా, తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు విద్యార్థిని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం షాద్ నగర్ తరలించగా.. అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. బాలిక స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, రజిత కూతురు. ఈ సంఘటన తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు బాలిక ఆత్మహత్యకు పాఠశాల ఉపాధ్యాయులే కారణమని పాఠశాల ఎదుట ధర్నా చేపట్టారు. పోలీసులు పాఠశాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేం దిర బోయి పాఠశాలను సందర్శించి, విద్యార్థి మృతికి గల కారణాలు పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. బాలిక కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాన్ని కల్పిస్తామని, ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా.. రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# 12లోగా షోకాజ్ నోటీసుకు వివరణ ఇవ్వాలి

## తీన్మార్ మల్లన్నకు క్రమశిక్షణ కార్యనిర్వాహక కమిటీ(డిఏసి) చైర్మన్ చిన్నారెడ్డి లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కార్యనిర్వహణ (డిఏసి) తీన్మార్ మల్లన్నకు జారీచేసిన షోకాజ్ నోటీసుకు ఈనెల 12లోగా వివరణ ఇచ్చుకోవాలని ఆదేశాలు జారీచేసింది.డిఏసి చైర్మన్ జి.చిన్నారెడ్డి పేరుతో అధికారికంగా గురువారం నోటిసులు వెలువడ్డాయి. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మానసపుత్రిక కులగణన దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా పకడ్బందిగా నిర్వహిస్తే వాటి ప్రతులను దగ్ధం చేసి కాంగ్రెస్ విధానాలను అవమాన పరిచారని మీ క్రమశిక్షణారాహిత్యంపై పలు ఒబిసి సంఘాలు, ఇతర ప్రజలు,పార్టీ శ్రేణులు నాయకుల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో నోటిసులు జారీచేస్తున్నామని జి.చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన "బిబి"ఫామ్‌తో కాంగ్రెస్‌పార్టీ బ్యానర్‌తో పార్టీశ్రేణుల సహకారంతో వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలుపొందిన విషయం మరిచిపోయి మీరు పట్టపగలు జాతీయకాంగ్రెస్ సిద్దాంతాలకు క్రమశిక్షణ నియమాళికి భిన్నంగా ప్రవర్తించి కులగణ ప్రతులను దగ్దంచేశారని నోటిసులో చిన్నారెడ్డి అభిశంసించారు. ఫిబ్రవరి 4న శాసన సభలో ముఖ్యమంత్రి సర్వేను ప్రవేశపెట్టారని అయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం 50రోజుల్లోకులగణన పూర్తిచేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఈ గణనలో 56శాతం వెనుకబడిన 10శాతం మైనార్టీలు నిర్ధారించబడ్డాయని నోటిసులు వివరించారు. తీన్మార్ మల్లన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతో పాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్‌మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతోన్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

## సిసి కెమెరాలతో పర్యవేక్షణ.. ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సీసీ కెమెరాల మధ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్ బోర్డు అధ్వర్యంలో మొదటిసారిగా ప్రాక్టికల్ పరీక్షలను సీసీ కెమెరాల మధ్య నిర్వహిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన కమాండ్ కంట్రోల్‌ను బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల తీరును.. పరీక్షల నిర్వహణ గురించి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్(సీవోఈ) జయప్రదబాయి ఇంటర్ బోర్డు అధికారులు భీంసింగ్, మోహన్, జ్యోత్స్న, వసుంధరతో కలిసి బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య గురువారం మీడియాకి వివరాలను తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఏవరైనా విద్యార్థులు అనారోగ్యంతోపాటు ఇతర ఏదైనా కారణాలతో హాజరుకాలేకపోతే వారు సరైన కారణాలను చూపుతూ తమకు అవకాశం ఇవ్వాలని జిల్లా పరీక్షల కమిటీ(డీఈసీ)లను సంప్రదిస్తే.. కారణాలను పరిశీలించి ఆయా విద్యార్థులకు తిరిగి ప్రాక్టికల్ పరీక్షలను తదుపరి స్పెల్‌లో నిర్వహించడంపై డీఈసీలు నిర్ణయం తీసుకుంటాయన్నారు. పరీక్షలను నాలుగు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రాక్టికల్ పరీక్షలకు ఉపయోగిస్తున్న సీసీ కెమెరాలను భవిష్యత్‌లో జరగబోయే థియరీ పరీక్షలకు కూడా కొనసాగించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల నామినల్ రోల్స్‌లో తప్పుల సవరణకు గురు, శుక్రవారాల్లో అవకాశం కల్పించినట్టు తెలిపారు. సోమవారం(ఈనెల 3) నుంచి ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు నాలుగు స్పెల్స్‌లో కొనసాగుతూ 22 వరకు కొనసాగను న్నాయి. మొదటి స్పెల్ నేటి(ఫిబ్రవరి 7)తో ముగియనుంది. సెకండ్ స్పెల్ ఈ నెల 8 నుంచి 12 వరకు, మూడో స్పెల్ 13 నుంచి 17 వరకు.. చివరగా నాలుగో స్పెల్ ఈ నెల 18 నుంచి 22 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలకు 4,29,052 మంది హాజరు కానున్నారు. పరీక్షల కోసం 2008 కేంద్రాలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసింది. పరీక్షలను ఉద యం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. ప్రతి సెంటర్‌లో 20 మందికి ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతాయి.

# వర్గీకరణ మందకృష్ణ మాదిగతోనే సాధ్యం

## మాదిగలకు రిజర్వేషన్లు 11 శాతం రావాల్సిందే

## వందల డప్పులతో రోడ్డెక్కిన మొయినాబాద్ మాదిగ యువకులు




**మొయినాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** 30 యేళ్ల వర్గీకరణ పోరాటంలో ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి ముక్తకంఠంతో వర్గీకరణ సుసాధ్యం చేశారు, మందకృష్ణ మాదిగ పోరాటంతోనే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు, మాల ఉపకులాలకు రిజర్వేషన్‌లు వచ్చాయని.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాష్ట్రాలు అమలు చేసుకోవాలని తెలిపిందన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 30 యేళ్ల వర్గీకరణ పోరాటం గుర్తుంది కాని మాదిగల చిరకాల ఆంకాంక్షను నేరవేర్చిన మంద కృష్ణ పేరును కూడ అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలకపోవడం పట్ల మాదిగలు, మాదిగ ఉపకులాలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నామని, మొయినాబాద్ మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేల గొంతులు, లక్షడప్పుల కార్యాక్రమంలో భాగంగా మద్యలేటి మాదిగ ఎంమార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, ఎమార్పీఎస్ రాష్ట్ర నాయకులు శంకరరావు మాదిగ అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాదిగలకు జనాభా ప్రాతిపదిక వాటా పంచినా, వెనక బడిన జాతుల ప్రకారమైనా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలన్నారు. పంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగితే ఇంతకన్నా పెద్ద ఎత్తున ప్రభుత్వంపై యు ద్ధం చేయడానికి మాది గలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. రాష్ట్రం లో ఎవరివాటా వారికి పంపకం చాతకాలేదా ఈ ముఖ్యమంత్రికి లేదా మాలల వత్తిడికి తలొగ్గి మాదిగలకు కేవలం 9 శాతం రిజర్వేషన్ ఇచ్చారా అంటు ప్రశ్నించారు. దాదాపు 300 వందల డప్పులతో వందల సంఖ్యలో మాదిగలు చౌరస్తాపైకి వచ్చి డప్పులను కొడుతుంటే చౌరస్తా మారుమోగింది, మాదిగల డప్పుల విన్యాసాలు, ఆట పాటలు అందరిని ఆకట్టుకున్నాయి, మండల అధ్యక్షుడు కొండి గారి మహేందర్ మాట్లాడుతూ ఇంకా రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన పంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగిందనడానికి లేదని, ఇంకా వేల గొంతులు, లక్షడప్పుల కార్యాక్రమానికి ఇంకా పెద్ద ఎత్తున డప్పులను పెంచాలని మండలంలోని గ్రామాల ఎమార్పీఎస్ అధ్యక్షులకు ఆయన పిలుపునిచ్చారు,



ప్రమాదానికి గురైన శిక్షణ విమానం

# శిక్షణ విమానానికి తప్పిన ముప్పు

## స్వల్పంగా దెబ్బతిన్న రన్‌వే

**హైదరాబాద్( బేగంపేట) ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పైలట్లకు శిక్షణ ఇచ్చే ప్రైవేటు ఛాపర్‌కు పెను ప్రమాదం తప్పింది.గురువారం బేగంపేట విమానాశ్రయం నుంచి రన్‌వే పైన టేకాఫ్ తీసుకునే సమమంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అప్రమత్తమైన వారు కిందికి దించేందుకు ప్రయత్నించారు.అయితే దిగే సమయంలో వేగంగా రన్‌వేను ఢీకొనడంతో విమానం టైర్ పంక్చర్ అయింది.దీంతో విమానం ఒక్కసారిగా రన్‌వేపైనే వేగంగా పక్కకు ఒరిగి పోయింది.దీంతో రన్‌వే స్వల్పంగా దెబ్బతింది.అయితే ఈ సంఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా వూపిరి పీల్చుకున్నారు.గురువారం మధ్యాహ్నం 2.30నిల సమయంలో పైలట్లకు శిక్షణ ఇచ్చే విమానం ఆకాశం నుంచి బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే లో దిగే సమయంలో ఒక్క సారిగా విమానంలో సాంకేతిక సమస్య నెలకొంది.దీంతొ పైలట్లు ఆందోళణకు గురై వెంటనే కిందికి దించే ప్రయత్నం చేసారు.ఈ విమానంలో ఉన్న ఇద్దరు సురక్షితంగా బయట పడ్డారు.అయితే సాయంత్రం గం 4 లకు సిఎం రేవంత్‌రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి డిల్లీకి వెళ్లాల్సి ఉంది. దీంతో అధికారులు కొంత ఆందోళణకు గురయ్యారు. వెంటనే రన్‌వేను సరిచేయడంతో విమానాల రాకపోకలకు ఇబ్బంది కలగలేదు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ సహకార గ్రామీణ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయం
#5-10-193, 1వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్-500004

నిట్: (109/EE/HYD/RIC/SDF/2024-25), తేది: 05.02.2025), SDF 2023-24 పథకం క్రింద హైదరాబాద్ జిల్లా మలక్‌పేట అసెంబ్లీ నియోజక వర్గంలో 3 నం.ల అభివృద్ధి పనుల నిమిత్తం 'ఇ' టెండర్ కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం: 06.02.2025న సా.06.00 గం. బిడ్ దాఖలుకు ముగింపు తేదీ, సమయం: 10.02.2025న మ.2.00 గం. టెండర్ డాక్యుమెంట్లు https://Telangana ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ వద్ద అందుబాటులో ఉన్నాయి. ఏ తదుపరి స్పష్టతకైనా శ్రీ గురు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫోన్: 9000554769 వారిని సంప్రదించవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
T.G.C.R.I.C. లిమిటెడ్, హైదరాబాద్ డివిజన్
DIPR.No.10027-PP/CL/Advt/1/2024-25, తేది: 06.02.2025

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA,
1st Floor At Triveni Complex, Abids, Hyderabad.

O.A.NO.527 OF 2024

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB RULE (2A) OF RULE 5 OF THE DEBT RECOVERY TRIBUNAL (PROCEDURE) RULE, 1993

The Karur Vysya Bank Ltd., SR Nagar Branch, Hyderabad.
Verses
M/s KK Enterprises

To
**M/s KK Enterprises** Rep. by its Proprietor **Krishna Kishore Sikharam, S/o S.Satyanarayana,** D.No.1-10-373 to 338, Flat No.210, Shreemukhs Kontham Towers,Brahmanwadi, Begumpet, Hyderabad-500016.

SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas the **OA No.527 OF 2024** was listed before the Registrar on **31-01-2025.**
Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.41,78,290.26 Ps.**
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, **on 17-03-2025 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
(By Order Of Hon'ble Registrar, Debts Recovery Tribunal-II, Hyderabad)
The Registrar,
Debts Recovery Tribunal-II
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001

# పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

## సర్కారుకు ఎంపి డికె అరుణ సూటి ప్రశ్న

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ సర్కారుపై ఎంపి డికె. అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో రెండురోజులుగా విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిన్న షాద్‌నగర్‌లో పాఠశాలపై నుంచి నీరజ్ దూకగా, బాలానగర్ గురుకులంలో ఉరిసుకొని 10వ తరగతి విద్యార్తి ఆరాధ్య గురువారం ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈ వరుస ఘటనలపై ఎంపి డికె అరుణ ఆందోళన వ్యక్తం చేశారు. బాలానగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆరాధ్య ఆత్మహత్యపై డికె. అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ ఘటనపై ఆరా తీశారు. అసలు ప్రభుత్వ వసతి గృహాలలో ఏం జరుగుతుందన్నారు.

స్టూడెంట్స్ ఆత్మహత్యలకు గల కారణాలు నిగ్గుతేలేలా సమగ్ర విచారణ చేయాలన్నారు. విద్యార్థుల మరణాలు ఈ ప్రభుత్వానికి పట్టవా అంటూ ప్రశ్నించారు.




అభివాదం చేస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, మల్లు రవి తదితరులు

# దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలి

## బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయం చేయాలి

## జాతీయ ఒబిసి సెమినార్‌లో ఎంపిలు ఆర్.కృష్ణయ్య, ఈటల, మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కులగణన చేసి బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు బిసి ఎంపిలు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం ఢిల్లీలోని ఏపి భవన్‌లో బిసి సంక్షేమసంఘం ఏపీ అధ్యక్షులు బోను దుర్గానరేష్ ,జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ ఓబిసి సెమినార్ నిర్వహించగా దీనికి తెలుగు రాష్ట్రాల నుండి 9 మంది ఎంపీలు ఆర్ కృష్ణయ్య, మల్లు రవి, ఈటల రాజేందర్, బీద మస్తాన్ రావు, పార్థసారథి నాగరాజు అంబిక లక్ష్మీనారాయణ పుట్ట మహేష్ యాదవ్, ప్రసాదరావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారని రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 76 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారని ఇటీవల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారన్నారు. అలాగే జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించడమేనన్నారు. కావున ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టి సారించి దేశంలోని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కర్రి వేణుమాధవ్, భీమవరపు హేమ సురేష్, యుగంధర్, గణేష్ భవాని,లాల్ కృష్ణ, షణ్ముఖం, నీలా వెంకటేష్, విక్రం, చింతా, రఘుపతి, శ్రీను, అశోక్, జ్యోతి, జయంతి, సుగుణ, మణికంఠ, రాజు, శారద తదితరులు పాల్గొన్నారు.

एनएमडीसी
NMDC
NMDC Limited
(A Govt. of India Enterprise)
CIN: L13100TG1958GOI001674

STANDALONE & CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER & NINE MONTHS ENDED 31ST DECEMBER, 2024

(Pursuant to regulation 47 of the SEBI (Listing obligations and disclosure requitement) Regulations, 2015

The result can be accessed through the following link
https://www.nmdc.co.in/cms-admin/Upload/Financial_Result_Document/b4cc900d3d404bc3a0336b4902409849_20250206161736302.pdf
or scan

by order of the Board
NMDC Limited
sd/-
(Amitava Mukherjee)
Chairman-Cum-Managing Director
(Additional Charge), Director (Finance)
Din NO. 08265207
Date: 06/02/2025 Place: Hyderabad

(STANDALONE)

| QUARTERLY HIGHLIGHTS | NINE MONTHS HIGHLIGHTS |
|---|---|
| 1944 Cr. PAT ▲ | 5196 Cr. PAT ▲ |
| 6531 Cr. Turnover ▲ | 16715 Cr. Turnover ▲ |
| 13.29 MnT Production ▲ | 30.77 MnT Production |
| 11.94 MnT Sales ▲ | 31.74 MnT Sales |

RESPONSIBLE MINING



HEAD OFFICE: KHANIJ BHAVAN, MASAB TANK, HYDERABAD - 500028, INDIA. | /nmdclimited | nmdc.co.in

వార్త


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-స-సాలస్ట్

# ఎన్ని పని గంటలు అవసరం?

ఒకప్పటి బానిసత్వాన్ని వదిలించుకుని ఇప్పుడే స్వేచ్ఛాయుత వాతావరణంలో కార్మికులు పనిచేసుకుంటున్నారు. ఎన్నో ఉద్యమాలు,పోరాటాల పర్యవసానంగా కనీసం 8గంటల పనికాలాన్ని సాధించుకున్న కార్మికులు పని గంటల పెంపు చర్చతో కొత్త ఉచ్చులోకి పడే పరిస్థితులున్నాయి. చెప్పాలంటే పని గంటలు పెంపు అనేది సాధారణ కార్మికులకు కాదు. అవన్నీ కేవలం సాఫ్ట్వేర్ ఉద్యోగులకు కదా! అని కొట్టిపారేసే వారున్నారు. నిజానికి మేధివర్గాలుగా చెప్పబడే ఐటీఉద్యోగుల సేవలను ఎక్కువగా ఉపయోగించుకోవాలన్న కార్పొరేట్ల ఆలోచనా ధోరణిని ఇక్కడ వ్యతిరేకించే పని లేదు. ఇటీవల కొందరు కార్పొరేట్లు పనిగంటల పెంపు విషయంలో కొత్తకొత్త వాదనలు తెస్తున్నారు. ఆ వ్యాఖ్యలు ఈ విధానాన్ని అవహేళన చేసేలా ఉన్నాయి. ఉద్యోగులను మేథో వర్గాలుగా భావిస్తున్నారా లేక పని యంత్రాలనుకుంటున్నారా! అన్న సందేహం తలెత్తుతుంది. కనీసం వారానికోసారి ఇచ్చే వీక్లీ ఆఫ్, సెలవులన్నవి లేకుండా ఇంటిని, ఇల్లాలిని పక్కన పెట్టిపని చేయాలన్న సూత్రీకరణ అంతా గౌరవప్రదంగా లేదు.పనిని దైవంగాను, పని చేసే ప్రదేశాన్ని దేవాలయంగాను భావించే భారతీయులకు ప్రస్తుతం వినిపిస్తున్న ప్రతిపాదనలు ఎందుకోగానీ ఎబ్బెట్టుగా అనిపిస్తున్నాయి. ఇలాంటి ఆలోచనలను ఆదిలోనే తుంచివేయడం అవసరమని కొందరు భావిస్తుండగా, సాఫ్ట్వేర్ ఉద్యోగాలలో జీతాన్ని బట్టి పని గంటలు, పని గంటలను బట్టిజీతాలు ఉంటాయి కనుక అది వారిష్టం అని ఎంత మాత్రమూ కొట్టిపారేయలేం. పని గంటలను 80నుంచి 90కి పెంచే ఆలోచనఏదీ తమకులేదని, కేంద్ర మంత్రి శోభ కరంద్లాజే స్పష్టం చేసారు. అయినా ఉద్యోగుల్లో గుబులు ఉండనే ఉంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న తరుణంలో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాల్సిన బాధ్యత విపక్షాలపై వుంది. ప్రభుత్వ ఆలోచనలపై ఇంకా స్పష్టత తీసుకురావాల్సి ఉంది.పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో , ఎప్పుడు వదిలిపెట్టాల్సి వస్తుందో తెలియని పరిస్థితి వస్తోంది. ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలను నిర్దేశించేలా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం కల్పిస్తే చాలు. అలా ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు వారంతట వారేమంచిగా విధి నిర్వహణ చేసుకుంటారు.అలాంటిపని చేసే పరిస్థితులు కల్పించడం ముఖ్యం. అంతేతప్ప పని గంటల విషయంలో జరిగే చర్చను పొడిగించేలా కొనసాగించడం అంత మంచిదికాదేమో ఆలోచించాలి. బ్యాంకులు, స్థానిక ప్రభుత్వాలు సైతం తమ సిబ్బందికి పని గంటలు తగ్గించడమో,ఆదివారం తప్పనిసరి సెలవు దినంగానూ,రెండో,నాలుగో శనివారాలు సెలవు ప్రకటించడమో చేస్తున్న వేళ తాజా ప్రతిపాదనలను అంగీకరించడం కష్టమే కావచ్చు. ఇక అసలు విషయానికి వస్తే వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సరికావనే అభిప్రాయాలు మంచి చర్చకే దారితీశాయి. ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోవడాన్ని కూడా ఆయన విమర్శించడం ఐటి ఉద్యోగుల్లో కలకలం రేకెత్తింది. కొన్నాళ్లుగా ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా పనిగంటలు,వర్క్ ఫ్రం హోం విషయంలో నిర్దిష్ట అభిప్రాయాలను వెల్లడిస్తూనే ఉన్నారు. వారానికి 70 గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి వారానికి 90 గంటలు పనిచేసి తీరాలనడం లేదా ఆవిధంగా ప్రతిపాదించడం మళ్లీ ఉద్యోగ లోకాన్ని గందరగోళ పరచడమే! అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నది ఆయన ఆలోచన.దానిని కాదనలేం. కానీ ఈ వ్యాఖ్యలపై కార్మిక లోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు, కార్మిక చట్టాలు ఇవన్నీ పటిష్ఠంగా అమలులో ఉండగా కొత్త కొత్త ఆలోచనలు ఎక్కడికి దారితీస్తాయో చెప్పలేం. వారు ఉద్యోగులు పనియంత్రాలుకాదు కనుక వారిపై ప్రయోగించే ఏ అస్త్రమైనా విఫలయత్నం కాగలదు. అందుకే వారి మీద ఈ రకపు ప్రతిపాదనలు, ప్రస్తావనలు ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు,రియల్ ఎస్టేట్ల వంటి సంస్థలలో వెట్టిచాకిరీ చేస్తున్న విషయం లోకవిదితమే.కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పుపట్టారు.కేంద్రం పనిగంటల విషయమై తన వైఖరిని పార్లమెంట్లోనే స్పష్టం చేయడం అవసరం. అప్పుడు కానీ ఇలాంటి పరిస్థితుల్లో ఈఅంశంపై చర్చ ఆగదు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పని గంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఎక్కువ గంటలు పని చేయాలన్న కార్పొరేట్ కంపెనీల ఆలోచనను ప్రభుత్వాలు వత్తాసు పలికిత కార్మిక సంఘర్షణ,తద్వారా సంక్షోభం ఏర్పడే పరిస్థితి కనుచూపు మేరలోనే ఉందని గ్రహించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. అప్పుడు మానవునికి పని గంటలు లాగే, విశ్రాంతి సమయాలు కూడా అవసరం అన్న విషయం ద్యోతకమౌతుంది .

> నీ బాధకు ఏదైనా కారణం కావచ్చు! కాని ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.



బుద్ధుడు

> చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే కష్టాల్లోనే సత్యాలు గోచరమవుతాయి.



శంకరాచార్యులు

# ప్రజావాక్కు



### పారదర్శక పాలన అవసరం

కేసుల గురించి మాట్లాడేటప్పుడు రాజకీయ నాయకులు తప్పించుకునే పదం ఏమంటే చట్టం తనపని తాను చేసుకుంటూపోతుందని. నిజంగా అలా జరుగుతోందా అని ప్రశ్నిస్తే ద్వందసమాధానాలు వస్తున్నాయి. ఉదహరణకు ఏనేరం నిరూపించకుండావట్టినే చంద్రబాబు నాయుడు గారిని 53రోజులు కారాగారం పాలు చేసారు. అదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మీద అనేక అవినీతి కేసులున్నా, పదిసంవత్సరాల పైగా బైయిల్ మీద ఉన్నా,వేలమీద కోర్టులలో వాయిదాలుపడుతున్నా కేసుల పరిష్కారానికితీవ్రజాప్యం జరుగుతుండడాన్ని ఏమనాలి? చట్టం దాని పని అది చేసుకుపో తోందనాలా? కోట్లకొలది కేసులు దేశంలోని అన్నికోర్టులలోనూ దశాబ్దాల తరబడి పరిష్కారంకాకుండా పేరుకుపోయిన్నాయంటే ఏమనాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పత్రికల్లో వస్తేనే విచారణలా?

ఇటీవలకాలంలో పలువురు వైకాపా పెద్దలు అధికారంలో ఉండగా అటవీ భూములను, అసైన్డ్ భూములను అక్రమంగా కైంకర్యం చేసిన ఉదంతాలు పూర్తి ఆధారాలతో పత్రికల్లో వస్తున్నాయి.ఆపైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విచారణకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇదే సందర్భంలో కొంత మంది మంత్రులు అసలు పత్రికల్లో వస్తున్నది గోరంతే, వైకాపా పెద్దలు వందల ఎకరాలు దోచుకున్నారు అనిప్రకటించారు.ఎవరినీ వదలం, తిన్నది కక్కిస్తాంఅన్నారు.అటవీ భూములను కైంకర్యంచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి! ఆ మేరకు నివేదికలు ఇచ్చినా నమోదు చేయడం లేదు! చట్టబద్ధ పాలనలో చట్టాలు పని చేయని దుస్థితి నెలకొంది.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మద్దతు ధర కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతులు పండించిన కందులు, వేరుశనగ మార్కెట్ యార్డ్లకు తీసుకు రావడం జరిగింది.రైతులుమార్కెట్యార్డులలో మద్దతుధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎదురు చూస్తున్నారు. కానీ సరైన ధర లేదని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ప్రమాదాలకు కళ్లెం వేయాలి

అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ఇలా ఎన్నో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. సీసీటీవీ కెమెరాలు, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇలాంటి ప్రమాదాలకు సంబంధించిన ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో వేదికగా వైరల్ అవుతున్నాయి.అయినా ప్రజలలో మార్పు రావడం లేదు. ఈ మధ్య కాలంలో యువత బైక్లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖవారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమ మోటార్ బైక్లను నడుపుతూ పలు ప్రమాదాలకుకారణమవుతున్నారు. ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను,వాహనాలపైప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలనుకూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండటం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### భారత విద్యార్థులకు భరోసా ఇవ్వాలి

అమెరికా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్ నిర్ణయాలతో భారతవిద్యార్థులు ఉలిక్కి పడుతున్నారు. అక్కడ పార్ట్ టైమ్ జాబ్స్ చేస్తే వేటు వేస్తున్న నిబంధనతో ఉక్కిరిబిక్కిరి అవుతూ వున్నారు. మన దేశం నుండి ప్రతీ ఏటా లక్షల విద్యార్థులు అమెరికావెళ్లి ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు చేసి జీవిస్తారు. భారత్ ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడుతో సన్నిహిత సంబంధాలు ఉన్నందున భారత్ విద్యార్థులకు ఉద్యోగాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసి మన విద్యార్థులకు పూర్తి భరోసా ఇవ్వాలని అందరి కోరిక.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### సర్వే ఫలితాలు నిరాశాజనకం

ఇటీవల రాష్ట్రంలో వివిధ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షచేసే సర్వేజరిగింది. ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి. విద్యార్థులు ఏకాగ్రత, ఉత్సాహంగా పాఠాన్ని, ఇంటి చదువునీ పట్టించక వృథా నష్టంకలిగించే వాటిలో నిమగ్నమవుతున్నారు. ఈ స్థితిలో అవగాహన సేవా భావంతో పిల్లలను ప్రశాంత వాతావరణంలో వారి టెక్స్టుక్లను చదివిస్తున్నారు.ఆ సమయం వారు పర్యవేక్షి స్తున్నారు. ఇది మహత్తరమైన పరిష్కారం. కొందరు సేకరించిన సామాన్య పుస్తకాలను వారికి ఇచ్చి ఇంటి వద్ద చదివి వాటి సారాంశాన్ని అడుగుచున్నారు.

-బొల్లోజు మేఘానాథం విశాఖపట్నం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# చట్టసభలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి

**ప్రపంచ దేశాలలో మహిళలు జనాభాలో సగభాగం ఉండి శాస్త్ర సాంకేతిక రంగంలో పురుషులతో సమానంగా పోటీపడుతూ ఉన్నప్పటికీ చట్టసభల్లో సభ్యులుగా 20 నుంచి30శాతం పార్లమెంటుకు ఎన్నిక కాని దుస్థితి దాపురించింది. భారతదేశంలో యువతకు అధికారంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని అభివృద్ధిలో వారిని సంపూర్ణ భాగంగా చేయాలన్న వాదనలు రోజు రోజుకు బలపడుతున్నాయి.ఎలాంటి రాజకీయ అనుభవం లేని లక్షమంది యువకులు క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని అప్పుడు మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుంది.**



నేదునూరి కనకయ్య

బ్రిటిష్ వారి పాలన అంతమైన తర్వాత స్వపరిపాలన కొరకు దేశ పరిస్థితులకనుకూలంగా జాతీయ నాయకులు అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యానికి బదులుగా పార్లమెంటరీ ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థను ఎంపిక చేసుకొని ప్రజాపాలనకు శ్రీకారం చుట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్రమైన చర్చలు జరగాలని ప్రశ్నలు సరైన జవాబులతో కార్య నిర్వాహక వర్గాన్నిప్రభుత్వ యంత్రాంగాన్ని చట్టసభలకు జవాబుదారీ తనం చెయ్యాలనే ఉద్దేశంతో పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది. రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరాలంటే పార్లమెంట్ రాష్ట్రాల చట్టసభలు(అసెంబ్లీలు) ఎక్కువ కాలం సమావేశం కావాలి. ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో చూయించే శ్రద్ధచట్టసభల సమావేశాలు నిర్వహించడంలో చిత్త శుద్ధి కొరవడింది. దేశంలోచట్టసభల సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. దేశంలో నెలకొన్న సమకాలీన రాజకీయ ఆర్థిక పరిస్థితులు రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా ఉన్నాయి. అధికార పక్షం ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా సమస్యలను పక్కదారి పట్టించే డైవర్షన్ రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నాయి.ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. చట్ట సభలు తరచుగా సమావేశాలు కావాలన్న నిబంధనలు పాటించకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయనితాజాగా అఖిల భారత స్పీకర్ల సదస్సులో లోక్సభాపతి ఓం బిర్లా ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు సమావేశమయ్యేరోజులు తగ్గిపోతున్నాయి. చట్టసభల్లో సభామర్యాదలు తగ్గాయి. వ్యక్తిగత విమర్శల్లో అధికార పక్షం ప్రతిపక్ష సభ్యుల మధ్య పోటీ నెలకొంది. నిర్మాణాత్మక చర్చలు జరగడం లేదు.నిర్మాణాత్మక విమర్శల స్థానంలో పరస్పర ఆరోపణలు వ్యంగ్యాస్త్రాలు రాజకీయ ప్రసంగాలు చోటు చేసుకుంటున్నాయి. సభా సాంప్రదాయాలు ప్రజాస్వామిక విలువలు తగ్గిపోతున్నాయి. అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య స్వాగతించదగిన చర్చలు ఆచరణకు నోచుకోవడం లేదు. జాతీయ ప్రయోజనాల కొరకు అధికార పక్షం ప్రవేశపెట్టిన బిల్లులపై సమగ్రమైన చర్చ జరుగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి. రాజ్యాధికారంలో అందరికి సమాన అవకాశాలు కల్పించే ప్రజాస్వామ్య వ్యవస్థ పురుడు పోసుకుంది. దేశ ప్రజల సంక్షేమానికి ఉజ్వల భవిష్యత్తు కోసం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాం. మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేయడం గమనార్హం. మానవ వనరుల సంక్షేమానికి దోహదపడే చట్టాలను రూపొందించడంలో చట్టసభల్లో ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానాలను అనుసరిస్తున్నాం. వనరుల సేకరణ వనరుల వినియోగం, పెట్టుబడుల సమీకరణ, విదేశీ వాణిజ్యం, ఉత్పత్తి విధానాలు వ్యవసాయ పారిశ్రామిక సేవారంగాల్లో శీఘ్రతర అభివృద్ధికి ప్రణాళికలను అమలు చేస్తున్నాం. పార్లమెంటరీ పాలన వ్యవస్థలో ప్రజలందరికీ సమాన అవకాశాల కల్పన లింగ సమానత్వం ప్రాంతీయ సమానత్వం మైనార్టీ రక్షణ మానవ హక్కుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. యువజన మహిళా సాధికారిత పాలనలో యువతకు భాగస్వామ్యం కల్పించడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమం, పాలనలో జవాబుదారీతనం, సుపరిపాలన పాలనలో పారదర్శకత జవాబుదారీతనానికి పెద్దపీట వేయడం జరిగింది.సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటరీ విధానం ద్వారా ఎంపికైన ప్రభుత్వాలు పార్లమెంటరీ విలువలకు తిలోదకాలివ్వడం.ఎన్నికైన ప్రభుత్వాలు అహంకారం, నియంతృత్వం,అవినీతి, అరాచక ఏకపక్ష పాలనా విధానాలకు పెద్దపీట వేయడం ద్వారా ప్రజాస్వామ్యం ఆశించిన స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం ఎండమావిగానే మారిపోయింది. ప్రజలు ఎదుర్కొనే మౌలిక సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కొరకు



వ్యక్తిగత రాగద్వేషాలకు తిట్లకు చట్టసభలు వేదికలు కావడం శోచనీయం. చట్ట సభలు అప్రజాస్వామిక పద ప్రయోగ శాలలుగా మారిపోయినాయి.ప్రజా ప్రయోజనాలు కాకుండా జనస్వామ్యం స్థానంలో ప్రమాదకర నేత స్వామ్యంగామారే పరిస్థితులు దాపురించే అవకాశం వుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలు తరుచుగా భేటీ కావాలి. రాజ్యాంగ విలువలే గీటురాళ్లుగా ప్రభుత్వాల పనితీరును నిష్పాక్షికంగా సమీక్షించాలి. పాలకుల తప్పులను తూర్పారపడుతూ పౌరసేవల్లో నాణ్యత పెంచడానికి మెరుగైన సూచనలు అందించాలి. అందుకు విరుద్ధంగా సమావేశాలు మొక్కుబడి తంతులవుతున్నాయి. సమకాలీన భారతంలో ఈ ఆదర్శాలు చెల్లని కాసులైనాయి. అఖిలభారత స్పీకర్ల సదస్సులో లోక్సభాపతి ఆవేదనవ్యక్తం చేస్తూ చట్టసభల సమావేశాలు తగ్గిపోతున్నాయి.సభా కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కల్పించే పెడపోకడలు పెరిగిపోతున్నాయి. వీటన్నింటి మూలంగా మన చట్టసభల గౌరవ మర్యాదలు మంట కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీకి నాయకులకు కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సామాన్యుల సాధికారిత నినాదంగానే మిగిలిపోయింది. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే ఒంటెద్దు పోకడలు ఆధిపత్యం అహంభావ ధోరణులు ప్రభుత్వాల్లో నెలకొన్నాయి. ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ సూచించినట్లు ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యం మౌలిక వసతుల కల్పన పట్ల చట్టసభల్లో ఆశించిన మేరకు పనిచేయని స్థితిలో వున్నాయి. ఆర్థికశక్తి కేంద్రీకరణ జరిగి ఆర్థిక అసమానతలు ఏర్పడ్డాయి. కార్పొరేట్ ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను కొనసాగించడం వల్ల దేశంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే కేంద్రీకృతమై మిగతా ప్రాంతాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి పోయి దారిద్రం తాండవిస్తోంది. అనేక ప్రాంతాలు వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల్లో వెనుకబడిపోయినాయి. ప్రజలు తీవ్ర ఆర్థిక అసమానతలతో అల్ప జీవన ప్రమాణాలతో కూడు,గూడు గుడ్డ లేని గడ్డు పరిస్థితిలో పేదరికంలోకి వెళ్లే విచిత్ర పరిస్థితులు నెలకొనడం విచారకరం. పార్లమెంట్లో జాతీయ సమస్యల మీద ప్రతిపక్షం అధికారపక్షం సమగ్రంగా చర్చించకపోవడం వల్ల రూపొందించే చట్టాలు అమలులో అనేక సవాళ్లు ఎదురౌతున్నాయి. ఆధునిక సాంకేతిక యుగంలో సంభవించిన మార్పులు పేదలకు అండగా నిలువడంలేదు. ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో ఆశించిన మేరకు పనిచేయడం లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం అధికారంలో ఉన్నపార్టీలను చీల్చడం రాజకీయ చదరంగంలో ప్రజలను పావులుగా వాడుకునే సంస్కృతికి అలవాటుపడిన రాజకీయ పార్టీలకు ఇటీవల దేశంలో జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పిప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటడం స్వాగతించదగిన పరిణామం. అధికార పార్టీ స్వార్థపర రాజకీయాలు మానుకోవాలి. ప్రజల హక్కులకు రక్షణ,భద్రత కరువైంది. ఉపాధి కల్పన ఊసే లేదు. మహిళా సాధికారిత, యువజన సాధికారిక గ్రామీణ అభివృద్ధి చేతివృత్తుల రక్షణ స్వదేశీ పరిశ్రమల స్థాపన, ఖాదీ గ్రామీణ పరిశ్రమల నిర్లక్ష్యం కొనసాగుతూనే వుంది.మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుచేయడానికి పాలన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు మాటలకే పరిమితమైనాయి. మెజారిటీ ప్రజలకు రాజ్యాధికారంలో వాటా లభిస్తే ప్రజాస్వామ్యం పరిపుష్టమౌతుంది. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు బీసీలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టి వేయబడి రెండవ తరగతి పౌరులుగా పరిగణించబడుతున్నారు.పార్లమెంటరీ ఎన్నికల్లో ఎంపీలుగా చట్టసభల్లో మహిళలు 15 శాతం మించి ఎన్నిక కాని దుస్థితి కనబడుతుంది. చట్టసభల్లో బలహీన వర్గాలకు మహిళలకు సముచిత ప్రాతినిధ్యం లేదు. బలహీన వర్గాల మహిళలసమస్యలపై గొంతుకలు పార్లమెంటులోలేకపోవడం విచారకరం. ప్రపంచజనాభాలో 40ఏళ్ల వయసున్నయువత 40శాతంలోపు యువత ఉన్నప్పటికీ పార్లమెంటరీ వ్యవస్థలో చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం 15శాతం మాత్రమే వుంది. ప్రపంచ దేశాల్లోని 33శాతం పార్లమెంట్లో 30లోపు వయసు వున్న యువతకు ప్రాతినిధ్యం లేదు. ప్రపంచ దేశాలలో మహిళలు జనాభాలో సగభాగంఉండి శాస్త్ర సాంకేతిక రంగంలో పురుషులతో సమానంగా పోటీపడుతూ ఉన్నప్పటికీ చట్టసభల్లో సభ్యులుగా 20 నుంచి30శాతం పార్లమెంటుకు ఎన్నిక కాని దుస్థితి దాపురించింది. భారతదేశంలో యువతకు అధికారంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని అభివృద్ధిలో వారిని సంపూర్ణ భాగంగా చేయాలన్న వాదనలు రోజు రోజుకు బలపడుతున్నాయి.ఎలాంటి రాజకీయ అనుభవం లేని లక్షమంది యువకులు క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని అప్పుడుమాత్రమే వికసిత్ భారత్లక్ష్యం నెరవేరుతుంది అన్నదేశప్రధాని పిలుపు యువతకు మేలుకొలుపు కావాలి. ●

# ప్రజారోగ్య సమస్యలను అధిగమించలేమా?


డా :చిట్యాల రవీందర్

ప్రజారోగ్యం అనేది సమాజంలోని వ్యక్తుల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును పరిరక్షించడం మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక బహుముఖ రంగం. ఇది వ్యాధులను నివారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను నిర్ధారించడం వంటి అనేక అంశాలను కలిగి ఉంటుంది. ప్రజా ఆరోగ్యం అనేక కారణాల వల్ల చాలా ముఖ్యమైనది. టీకాలు, స్క్రీనింగ్ కార్యక్రమాలు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా, ప్రజా ఆరోగ్యం అనేక వ్యాధుల వ్యాప్తిని తీవ్రతను తగ్గించగలదు. వ్యాధులను నివారించడం,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా, ప్రజాఆరోగ్యం ప్రజల జీవిత కాలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. వ్యాధులను నివారించడం ద్వారా, ప్రజా ఆరోగ్యం ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించగలదు. ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను నిర్ధారించడం ద్వారా, ప్రజారోగ్యం సమాజంలో సమానత్వాన్ని ప్రోత్సహించగలదు. ప్రజారోగ్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. కోవిడ్19 వంటి అంటు వ్యాధులు ప్రజా ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణానికి ప్రధాన కారణాలలో ఒకటి. పర్యావరణ కాలుష్యం ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. పేదరికం అసమానత ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ప్రజా ఆరోగ్యసవాళ్లను పరిష్కరించడానికి అనేక పరిష్కారాలు ఉన్నాయి. ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ సేవలకు సమానమైన ప్రాప్యతను కలిగి ఉండాలి. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రజల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ప్రజారోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వం, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ప్రజలు కలిసి పనిచేయడం ద్వారానే మనం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. కోవిడ్ 19, వంటి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు సంసిద్ధతను కలిగి ఉండటం చాలా ముఖ్యం.వ్యాధుల వ్యాప్తిని ముందుగా గుర్తించడానికి వేగంగా స్పందించడానికి బలమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం చాలా అవసరం. దీనిలో వ్యాధి కేసులను గుర్తించడం,నివేదించడం విశ్లేషించడం వంటివి ఉంటాయి. వ్యాధులను నిర్ధారించడానికి వాటి వ్యాప్తిని ట్రాక్ చేయడానికి తగినంత పరీక్షా సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడానికి ఆసుపత్రులు ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో తగినంత సామర్థ్యం ఉండాలి. వ్యాధులను నివారించడానికి టీకాలు ఇతర నివారణ చర్యలను అభివృద్ధి చేయాలి. ప్రజలకు వ్యాధుల గురించివాటిని ఎలా నివారించాలనే దాని గురించి అవగాహన కల్పించాలి. ప్రజలకు ఆరోగ్య సంరక్షణ నిపుణులకు సమాచారం అందించడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వివిధ ప్రభుత్వశాఖలు సంస్థలు కలిసి పనిచేయడానికి సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ●

# పిల్లలపై వార్షిక పరీక్షల ప్రభావం

బి. మధుపాళి

మార్చి, ఫిబ్రవరి మాసాలు భారత్లో వార్షిక పరీక్షల సీజన్గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాంకుల వేటలో తమతమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచి ఫలితాలు సాధించాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారుఅవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచిస్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగెటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తిడిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహత్తుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తారస్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకులకన్న కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణయోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తి సామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలు పడడంతోపాటు గతం కన్న తక్కువస్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారి తీస్తాయి. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరుగుతుంది.పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతులు, జీర్ణ సంబంధ సమస్యలు, గుండె వేగం పెరగడం, శ్వాస మందగించడం, తల నొప్పి, కోపం పెరగడం, అధిక బిపీ, ప్రతికూల ఆలోచనలు వెంటాడడం, భయ దాడి (పానిక్అటాక్) లాంటి అవలక్షణాలు కనుపిస్తాయి. భావోద్వేగ ఆందోళన వల్ల అభద్రతా భావం, తన శక్తి నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదో తెలియని లోపం వెంటాడడం, ప్రతికూల స్వయం భావనలు, అనవ సర ఆలోచనలు వెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొన డం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయట పడతా యి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచల త్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరు లతో అనవసరంగా పోల్చుకోవడం, నిద్ర లేమి సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణంగా కనిపిస్తుంది. రాబోయే



పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. పరీక్షా ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి.సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిపినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి. మనం చదివే చదువుపై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తి పలకాలి. నా శక్తివంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధింగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగుపరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి. దినచర్యను నిర్ణయించుకొని, మధ్య మధ్య పాలు లేదా టీ లాంటివని తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. చదువుతున్న పాఠంలోనిముఖ్య అంశాలను అండర్లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్లు,లెక్కలు, డయాగ్రామ్స్, సూత్రాలు,సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. కరినమైన అందాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతి రోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి. అవసరమని భావించినపుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి. చక్కెరలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. పరీక్ష రోజున కనీసం 15 -30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్ననట్స్, గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకోండి. అవసరమనించినప్పుడు కొద్దిపాటి నీరుతాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి.ఒక్క నిమిషం ఆసలస్యం అయినా పరీక్ష హాల్లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్షహాల్లో ఒత్తిడి పెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండునిమిషాలు కళ్లు మూసుకొని,నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలు తీసుకొని వదలడం చేసిన తర్వాతమళ్లీ రాయడం మొదలుపెట్టండి.పరీక్షలో సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. మార్కులను బట్టిఏప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించుకొండి. కనీసం 10-15 నిమిషాల ముందు రాయడం పూర్తి చేసి, ఏం రాసామో, ఎలా రాసామో పేపర్ను తిరగేసి పరిశీలించండి. పరీక్షలే జీవితం కాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోయాలి. ●

# సంకెళ్లు వేసి భారత్‌కు తేవడమా?




## మోడీ, ట్రంప్ మంచి మిత్రులైనా ఇలా ఎందుకు జరిగింది?

### నిరసన ప్రదర్శనలో ధ్వజమెత్తిన ఎంపి ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అమెరికాలో సరైన పత్రాలులేకుండా నివసిస్తున్నారన్న కారణంతో వందమందిని నిర్బంధంగా భారత్‌కు పంపించి వేసిన సంఘటనకు సంబంధించి కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ప్రధానిమోడీకి మధ్య ఉన్న సంబంధాలవల్లనే ఇలా జరిగిందని లేనిపక్షంలో ఇలా ఎందుకు జరిగిందోప్రధానిమోడీ వివరణ ఇవ్వాలని ఆమె డిమాండ్‌చేసారు. పిఎం మోడీ, అధ్యక్షుడు ట్రంప్ మంచి స్నేహితులని అనేక సంఘటనలు రుజువుచేసాయని, అలాంటప్పుడు ఈసంఘటన ఎలా జరిగిందని నిర్బంధంగా వారిని భారత్‌కు తీసుకురావడంపైనా ఆమె తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. అవసరమయితే భారత్ తమ వారిని తీసుకురావడానికి సొంత విమానాన్ని పంపించాలే కానీ అమెరికన్ల విమానంలో నిర్బంధించి తీసుకురావడం ఏమిటని ఆమె నిలదీసారు. మనం మన సొంత విమానం వారి కోసం పంపించలేమా అమెరికా సిబ్బంది మన భారతీయులను మనుషులుగా చూసారా బేడీలు వేసి కాళ్లను కట్టివేసి భారత్‌కు తెచ్చారని విదేశాంగమంత్రి, ప్రధానిమోడీలు తక్షణమే వివరణ ఇవ్వాలని ప్రియాంక డిమాండ్‌చేసారు. ఇందుకు సంబంధించి పార్లమెంటులో చర్చించాలంటూ విపక్ష ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు. అమృత్‌సర్ కాంగ్రెస్ ఎంపి గురుజీత్‌సింగ్ ఔజ్లా కూడా ఈ నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఆయన చేతులకు బేడీలు వేసుకుని మరీ ఈ నిరసనలో పాల్గొన్నారు.

మన భారతీయులను తీసుకువచ్చిన విధానం మంచి సాంప్రదాయం కాదని అన్నారు. వారిని ఎంతో హింసించారని అన్నారు. వారి చేతులు కాళ్లకు గొలుసులు వేసారని వారిని దేశానికి అప్పగిస్తున్నట్లు మన ప్రభుత్వానికి తెలిసినా కూడా సకాలంలో ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ఇలా పంపిస్తారని తెలిసినపుడు మన భారత విమానాన్ని ఎందుకు పంపించలేదని మనమే వారిని తెచ్చుకునేవారం కదా అని ఆయన నిలదీసారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్ర యాదవ్ మరికొందరు నాయకులు కూడా ఈ నిరసనలో చేతులకు బేడీలు వేసుకుని మరీ పాల్గొన్నారు. పార్లమెంటుప్రధాన ద్వారం వద్దనే ఈ ప్రదర్శననిర్వహించి భారత పౌరులను అమెరికా ఏవిధంగా వేధింపులకు గురిచేసిందోచూడాలంటూ నినాదాలుచేసారు. వారంతా మానవులని ఖైదీలు కాదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ ఇందుకు సంబంధించి వాయిదా తీర్మా నాన్ని కూడా ప్రవేశపెట్టింది. వెంటనే ఈ సంఘటనపైచర్చలుజరగాలని డిమాండ్‌చేసింది. విపక్ష సభ్యుల నిరసనలతో లోక్‌సభను మధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదా వేసారు. మళ్లీప్రారంభం అయినా అదే నిరసన కొనసాగడంతో మరుసటి రోజుకు వాయిదా వేసారు.



## గాజా వ్యవహారంలో ట్రంప్‌కు

# నెతన్యాహు మద్దతు

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 6:** పాలస్తీనీయుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనపై అంతర్జాతీయంగా విమర్శలు తలెత్తాయి. దీనిపై తాజాగా స్పందించిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. ట్రంప్‌నకు మద్దతు పలికారు. ఆయన చేసిన ప్రతిపాదనలో తప్పేమీ లేదున్నారు.

ఇజ్రాయెల్ భీకర దాడుల కారణంగా గాజా శిథిలాల కుప్పగా మారింది. అయినవారిని కోల్పోయి ఎంతోమంది పౌరులు నిరాశ్రయులుగా మారారు. అయితే... ఈ అంశంపై ఇటీవల ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తాము గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. పాలస్తీనీయులను తరలించి ఆ ప్రాంతాన్ని తామ హస్తగతం చేసుకోవాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. ధ్వంసమైన భవనాలను పునరుద్ధరించి.. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు, ఇళ్లు నిర్మించవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గాజాను స్వాధీపం చేసుకోవాలనే ప్రతిపాదనపై అంతర్జాతీయ విమర్శలు గుప్పుమన్నాయి.

దీనిపై నెతన్యాహు మాట్లాడుతు.. 'ట్రంప్ ఆలోచనలో తప్పేమీలేదు. ఒకవేళ గాజా వాసులు ఆ ప్రాంతాన్ని విడిచివెళ్లిపోవాలని నిర్ణయించుకుంటే అలాగే చేయవచ్చు. లేదా అక్కడే ఉండాలని అనుకుంటే ఉండొచ్చు. ఏదేమైనా గాజాను పునర్మించాలి' అని ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు.

'హమాస్‌కు వ్యతిరేకంగా పోరాడేందుకు అమెరికా దళాలను గాజాకు పంపడం, ఆ ప్రాంత పునరుద్ధరణకు క సహాయం చేస్తానని చెప్పడాన్ని నేను నమ్మలేకపోయా' అని నెతన్యాహు అన్నారు. ఇదిలా ఉండగా.. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి.



## రాజస్థాన్‌లో ఘోర

# రోడ్డు ప్రమాదం

### ఎనిమిది మందిమృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**జైపూర్, ఫిబ్రవరి 7:** రాష్ట్రంలోని దుడురీజియన్‌లో జైపూర్ అజ్మేర్ హైవేపై జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. ఒక బస్సు అదుపు తప్పి కారును ఢీకొట్టడంతో భారీ సంఖ్యలోప్రాణనష్టం వాటిల్లింది. రాజస్థాన్‌లోని దుడు రీజియన్‌లో జైపూర్ అజ్మేర్ హైవేపై మౌఖంపూరాకు అతిసమీపంలోనే ఈప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ముందు టైరు పేలిపోవడంతో అదికాస్తా అదుపు తప్పిందని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో బస్సును డ్రైవర్ కంట్రోల్ చేయలేకపోయారని అందువల్లనే ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టినట్లు చెప్పారు. కారులో ఉన్న పలువురుప్రాణాలు కోల్పోగా కొందరు తీవ్రగాయాలపాలయ్యారు. గాయపడిన వారిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తుచేపట్టారు.

## అమెరికాలో వలసదారులకు

# సంకెళ్లు వేసి పంపిస్తున్నారు



### సభలో ప్రకటించిన కేంద్ర మంత్రి!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్ర మంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్ల వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా 2019లో 2 వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత అని జైశంకర్ వివరించారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లలో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకు ఇది వర్తిస్తుంది.

ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే మహిళలు, చిన్నారులను నిర్బంధిం చలేదని ఐసిఇ అధికారులు మాకు సమాచారం ఇచ్చారు అని జైశంకర్ పేర్కొన్నారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి.

అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించిందన్నారు. కేంద్ర ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.

## దాడిచేసిన నిందితుడిని గుర్తించిన

# సైఫ్ ఇంటి సిబ్బంది!

**ముంబయి,ఫిబ్రవరి 6:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికేసులో బంగ్లాదేశీ నిందితుడిని ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది ఇద్దరు గుర్తించారు. షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్‌మహ్మద్ రోహిల్లా అమిన్‌ఫకీర్(30) అలియాస్ విజయ్‌దాస్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడు. ముంబయి పోలీసులు నిందితుడితో సైఫ్ ఇంటి మనుషులవద్ద గుర్తింపుపెరేడ్‌నిర్వహించారు. సైఫ్ ఇంట్లో పనిచేస్తున్న ఎలియమ్మ ఫిలిప్(56) ఏళ్ల మహిళ షరీఫుల్‌ను గుర్తించింది. తహసీల్దారు, మరో ఐదుగురు పంచానామాచేసే సిబ్బంది సమక్షంలోజరిగిందని పోలీసులు తెలిపారు. ఫిలిప్ తొట్టతొలిసారిగా నిందితుడిని ఆరోజు చూసిందని, ఆమెపైనా నిందితుడు దాడికి దిగాడని ఆమె చెప్పింది. గతనెలలోనే ముఖగుర్తింపు టెక్నాలజీ సాయంతో నిందితుడేనని ఖరారుచేసారు. సిసిటివిఫుటేజితో నిందితుడి ముఖం సరిపోల్చారు. సత్‌గురు షారన్ భవనంలో ఉన్న సిసికెమేరాల్లో రికార్డయిన నిందితుడు ఇతడు ఒక్కడేనని తేల్చారు. సైఫ్ కుటుంబం నివసిస్తున్న 12వ అంతస్తులోకి చాకచర్యంగా ప్రవేశించాడని, సిబ్బంది అరుపులు కేకలతో అక్కడికి వచ్చిన సైఫ్‌ను ఆరుసార్లు పొడిచి అక్కడినుంచి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. ముంబయిలోని థాణె నగరంలో మూడురోజుల తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# విద్యారంగంలో ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిళ్లు



### యుజిసి ముసాయిదా నిబంధనలపై రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** యూనివర్సిటీలు, కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలకు సంబంధించి యుజిసి విడుదలచేసిన ముసాయిదా నిబంధనలు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని విద్యారంగంలోకి జొప్పించాలన్న కుట్ర కనిపిస్తోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్ గాంధీ ఆరోపిం చారు. యుసిసి రూపొందించిన ముసాయిదా నిబంధనలకు నిరసనగా డిఎంకె నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లా డారు. అన్ని చారిత్రక అంశాలు, సంస్కృతి సాంప్రదాయాలను తొలగించి కేవలం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని మాత్రమే ఉంచేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ యోచన అంతా ఒకే చరిత్ర ఒకే సాంప్రదాయం, ఒకేభాష ఒకే సంస్కృతి ఉండాలన్న తపన కొనసాగుతోందని కాంగ్రెస్ చీఫ్ ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్ తన అజెండాను రాష్ట్రాల్లో అమలుచేసేందుకే ఈ నిబంధనలు రూపొందించారన్నారు. ప్రతిరాష్ట్రా నికి వేరువేరు సాంప్రదాయాలు, చరిత్ర, భాషా సంస్కృతి వంటివి ఉన్నాయని, రాజ్యాంగంలో కూడా ఈవ్యవస్థను యూనియన్ ఆఫ్ స్టేట్స్ అని పొందుపరిచారని గుర్తుచేసారు. అన్ని భాషలను మనం గౌరవించుకోవాలని, అన్ని సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అవి ఎక్కడి నుంచి మనకు వర్తించాయో తెలుసుకోవాల్సిన చారిత్రిక మూలాలను ఇపుడు ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిడితో ఈయుజిసి కాలరాస్తోందని ఆరోపించారు.

తమిళప్రజలకు సొంత చరిత్ర, భాష సాంప్రదాయాలున్నాయని ఆయన అన్నారు. ఈ చర్యలు తమిళప్రజలను కించపరచడం మాత్రమేనని ఇతర రాష్ట్రాల్లోకూడా ఇదే వర్తింపచేయాలని చూస్తున్నారని, ఆర్‌ఎస్‌ఎస్ తన ఆధిపత్యం చాటిచెప్పాలనిచూస్తోందని ఆరోపించారు.

సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్‌మాట్లాడుతూ బిజెపిఆర్‌ఎస్‌ఎస్‌లు తమ భావజాలాన్ని విద్యారంగంలోకిక కూడా చొప్పించే కుట్రలుచేస్తున్నాయని, అంతేకాకుండా రాష్ట్రాల అదికారాలనా కైవసంచేసుకోవాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాజకీయ నాయకులు పారిశ్రామికవేత్తలకు నౌకర్లుగా చేయాలనిచూస్తోందని, కొత్త విద్యావిధానాన్ని ఎప్పటికీ ఆమోదించబోమని ఆయన అన్నారు. తనవరకూ తాను నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకమని బిజెపికి తాను వ్యతిరేకమని అఖిలేష్ అన్నారు.

బోధనబోధనేతర సిబ్బంది నియామకాలకు సంబంధించి రూపొందించిన మార్గదర్శకాలు అత్యంత ప్రమాదకరమైనవని రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రకటించి, వెంటనే వాటిని నిలిపివేయాలనికూడా డిమాండ్‌చేసింది. ఈ ముసాయిదా నిబంధనలపైనే చర్చించేందుకు విద్యాశాఖమంత్రులతో కర్ణాటక విద్యామంత్రి ఎంసి సుధాకర్ సమావేశం నిర్వహించారని, కర్ణాటక, కేరళ, తెలంగాణ, తమిలనాడు, హిమాచల్‌ప్రదేశ్; జార్ఖండ్ రాష్ట్రాల విద్యామంత్రులు హాజరయ్యారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ వెల్లడించారు. యుజిసి ప్రమాదకర ముసాయిదాకు వ్యతిరేకంగా 15 అంశాలతోకూడిన తీర్మానంచేసారని జైరామ్ రమేష్ అన్నారు.

## యాంటీ ర్యాగింగ్ చర్యలు తీసుకోనందుకు

# 18 కళాశాలలకు యుజిసి నోటీసులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ దేశంలోని 18 మెడికల్ కళాశాలలకు సంజాయిషీనోటీసులు జారీచేసింది యాంటి ర్యాంగింగ్ నిబంధనలు అమలుచేయనందుకుగాను యుజిసి ఈ నోటీసులు జారీచేసినట్లు ప్రకటించింది. ఢిల్లీ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరిల్లో రెండేసి, ఆంధ్రప్రదేశ్, బీహార్‌లలో మూడుచొప్పున వైద్యకళాశాలలున్నాయి. మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కోకళాశాల ఉందని యుజిసి వెల్లడించింది. 2009లో జారీచేసిన యాంటి రాగింగ్ నిబంధనలకకు అనుగుణంగా చర్యలు తీసుకోలేదని కళాశాలల్లో రాగింగ్ నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని 2009లోనే ఆదేశాలు జారీచేసామనియుజిసి తెలిపింది. విద్యార్థులనుంచి యాంటీర్యాగింగ్ అండర్ టేకింగ్స్ తీసుకోవడంలో ఈసంస్థలు విఫలం అయ్యాయని అందువల్లనే వాటికి నోటీసులు జారీచేసినట్లుయుజిసి కార్యదర్శిమనిష్ జోషి వెల్లడించారు. ఈ నిబంధనలప్రకారం ప్రతి విద్యార్థి, వారి తల్లితండ్రులు, సంరక్షకులు విధిగా యాంటి ర్యాగింగ్ అండర్‌టేకింగ్ ప్రవేశం సమయంలోనే ఇవ్వాల్సి ఉంటుంది. వీటివల్ల కళాశాలల్లో ర్యాగింగ్‌ను అరికట్టగలుగుతామని యుజిసి భావిస్తోంది. కళాశాలలు ఇలా తీసుకోకపోవడంవల్ల జూనియర్లుగా వచ్చే కొత్త విద్యార్థులకు అక్కడ మనుగడ రిస్క్ అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందువల్లనే ఖచ్చితంగా ఈ నిబంధనలు పాటించాలనిసూచించినట్లు యుజిసి వెల్లడించింది. వెంటనే ఈ నిబంధనలు అమలుచేయాలని కూడా కోరుతూ ఇప్పటివరకూ ఎందుకు అమలుచేయలేదో, చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలియజేయాలంటూ నోటీసుల్లో పేర్కొంది. జరిమానాలతోపాటు ఇతర కఠిన చర్యలు కూడా తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లోవివరించింది.

## బిల్లులపై నిర్ణయానికి యేళ్లతరబడి మౌనమా?

### తమిళనాడు గవర్నర్ వైఖరికి సుప్రీం తీవ్ర అసంతృప్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** తమిళనాడు రాష్ట్రప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై తన నిర్ణయాన్ని ప్రకటించకుండా ఏళ్లతరబడి మౌనం వహిస్తారా అంటూ తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతోప్రశ్నలువేసింది. గవర్నర్ అనుసరిస్తున్న వైఖరి రాజ్యాంగంలోని 200వ అధికరణానికి విరుద్ధంగా ఉన్నాయని తమిళనాడుప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. యూనివర్సిటీలకు ఉపకులపతుల నియామకాల్లో యుజిసి ఛైర్మన్‌ను కూడా చేర్చాలని గవర్నర్‌కోరడం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని హరించడమేనని వాదించింది. ఈ బిల్లుతోపాటే మరికొన్ని కీలక బిల్లులపై తన ఆమోదం తెలపకుండామౌనం వహించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఇలాంటి చర్యలు ప్రజలకు నష్టం కలిగించడమే కాకుండా రాజకీయ కార్యకలాపాలకు అడ్డుకట వేసినట్లవుతుందన్నారు. గవర్నర్ ఎంతకాలమైనా బిల్లులపై తన వైఖరి చెప్పకండా అలా మౌనంగా ఉండవచ్చా అని సుప్రీం బెంచ్‌ప్రశ్నించింది. అంతకుముందు విచారణలో సుప్రీంకోర్టు గవర్నర్ రవికి స్పష్టమైన ఆదేశాలిస్తూ తమిళనాడు ప్రభుత్వంతో చర్చలుజరిపి 24 గంటల్లోనే నిర్ణయానికి రావాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన నిర్ణయానికి ఉన్న ఆధారాలు తెలియజేయాలని గవర్నర్‌ను కోరింది. తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ ఆర్‌ఎన్‌రవిలమధ్య సుదీర్ఘకాలంగా వివాదాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపించిన అనేక బిల్లులను గవర్నర్ తన వద్దనే ఉంచుకున్నారు. రెండోసారి ఆమోదించి పంపించిన బిల్లులను నేరుగా రాష్ట్రపతికి పంపించారు. అవికూడా ఇప్పటికీ క్లియర్‌కాలేదని డిఎంకె ప్రభుత్వం విమర్శిస్తోంది. గవర్నర్ రాజ్యాంగ పరంగా తనకు ఉన్న అధికారాలనుకూడా అతిక్రమిస్తున్నారంటూ డిఎంకెప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. దీనివల్లనే రాష్ట్రప్రభుత్వం, గవర్నర్ మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయని వాదించింది. గవర్నర్ చర్యలు ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు ముప్పుతెచ్చేవిగా ఉన్నాయని ఆరోపిస్తుంటే తాను మాత్రం చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నట్లు చెపుతున్నారు.

## అమెరికా నౌకల ఉచిత ప్రయాణానికి

# రాయితీలు ఇవ్వలేదు



### పనామా అథారిటీ ప్రకటన

**పనామాసిటీ, ఫిబ్రవరి 6:** పనామా కాల్వలో నుంచి అమెరికా ప్రభుత్వ నౌకలు ప్రయాణించే సమయంలో వాటినుంచి ఎటువంటి ఫీజు వసూలు చేయమని పనామాచెప్పినట్లు అమెరికా ప్రకటించింది. ఆ దేశ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని పోస్టు చేసింది. కానీ, పనామా మాత్రం అబ్బే అలా రాయితీలేమీ ఇవ్వలేదంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందిస్తూ.. 'టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం.. మార్పులు వంటివి మా పరిధిలోకి వస్తాయి. ఇప్పటివరక ఎటువంటి సవరణలు చేయలేదు' అని ప్రకటించింది.

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈ వారం లాటిన్ అమెరికా దేశాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకురావాలని ఆయన గట్టిగా ఒత్తిడి చేయనున్నారు. ఆ దేశం చర్యలు తీసుకోకపోతే మాత్రం తాము ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు. ఆయన తాజాగా పనామా అధ్యక్షుడు జాస్ రౌల్‌తో భేటీ అయ్యారు.

దాదాపు 51 మైళ్ల పొడవున్న పనామా కెనాల్ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నవంబరులో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నాటి నుంచి ట్రంప్ పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకొంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందుకోసం సైనిక శక్తిని కూడా వాడే అవకాశం ఉందని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ చిన్న దేశంలో ఆందోళన మొదలైంది. వాస్తవానికి ఈకాల్వను అమెరికా నిర్మించి.. ఉదారంగా పనామాకు ఇచ్చేందని ట్రంప్ పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# సొంత సభ్యులపైనా హమాస్ హింస



**గాజాసిటీ, ఫిబ్రవరి 6:** పౌరులను బందీలు చేసుకుని ఇజ్రాయిల్‌పై సుదీర్ఘకాలంగా హమాస్ పోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. తమ చెరలో ఉన్నవారిపై హమాస్ మిలిటెంట్లు పాల్పడిన దారుణాలపై కథకథలుగా అనేకం వెలుగులోకి వచ్చాయి. చివరకు తన సొంత సభ్యులను కూడా హమాస్ హింసకు గురిచేసి మరణదండన విదించినట్లు తెలుస్తోంది. అదికూడా బందీలపై అకృత్యాలకు పాల్పడ్డారన్న కారణం వల్లనేనని చెపుతున్నారు. ఇజ్రాయెల్ పురుషులపై లైంగిక దాడికి పాల్పడినట్లు గుర్తించిన కొందరు మిలిటెంట్లపై హమాస్ కఠిన చర్యలు తీసుకుంది. ఆగ్రూప్‌నుంచి బయటకు వచ్చిన రహస్య డాక్యుమెంట్లు ఈ అకృత్యాలు బైటపెట్టాయి. హమాస్ 94 మంది ఫైటర్లు ఈనేరాలకు పాల్పడినట్లు తేలింది. వారిపై హోమో సెక్సువాలిటీకి సంబందించిన సంభాషణలు పరాయి మహిళలతోసన్నిహితంగా ఉండటం, చిన్నారులపై అత్యాచారం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఆరోపణలు వచ్చాయి. గాజాలో హోమోసెక్సువాలిటీ అనేది హమాస్ నిబంధనలకు విరుద్ధం. అలాంటి చర్యలకు పాల్పడినవారికి జైలు లేక మరణశిక్ష విధిస్తారు. 2023 అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ మారణహోమం సృష్టించింది. తర్వాత పలువురిని బందీలుగా తెచ్చింది. దాడిసమయంలోను బందీలుగా తీసుకువచ్చిన ఇజ్రాయెల్ పురుషులపై హమాస్ ఫైటర్లు కొందరు ఈనేరాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. స్వలింగ సంబంధాలతో ఉన్నాడని హమాస్ కమాండర్ మహ్మద్ ఇష్తివికి 2016లో మరణదండన విదించారు. ఆతడి గుండెల్లో మూడు బుల్లెట్లు దింపి చంపేసారు. దానికిముందు ఆతడికి జైలుశిక్ష విదించి చిత్రహింసలకు గురిచేసారు.

# విసిల నియామకంలో రాష్ట్ర అధికారాలకు గండికొడుతున్న కేంద్రం



గురువారం బెంగళూరులో జరిగిన ఆరు (బిజెపీయేతర) రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశంలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### బెంగళూరు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు
### డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్ 2025ను వ్యతిరేకిస్తూ
### ఆరు రాష్ట్రాల తీర్మానంలో పాల్గొన్న మంత్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలకు గండికొడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్–2025ను నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తున్నట్టు రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. గురువారం బెంగళూరులో జరిగిన ఆరు (బిజెపీయేతర) రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖను నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి బదులుగా ఆయన హాజరయ్యారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌ల విద్యామంత్రులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను ఆయన వెల్లడించారు. ఇప్పటిదాకా విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకాన్ని చీఫ్ సెక్రెటరీ సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ చేపట్టేది. అసలు రాష్ట్రానికి సంబంధమే లేకుండా కేంద్రం నియామకాలు చేపట్టేలా డ్రాఫ్ట్ రూపొందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఉన్నత విద్యకు తెలంగాణ ఏటా రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. అవసరమైన చోట కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉన్నత విద్యలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు అండగా నిలుస్తోంది" దీన్ని ప్రోత్సహించాల్సిందిపోయి ఆటంకాలు కల్పించడమేమిటని శ్రీధర్‌బాబు దుయ్యబట్టారు. ఉపకులపతులుగా పరిశ్రమల అధిపతులను, బ్యూరోక్రాట్లను, బయటి వ్యక్తులను నియమించే అవకాశాన్ని కల్పించాలన్న డ్రాఫ్ట్ రెగ్యులేషన్ లోని ప్రతిపాదన పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేసారు. ఉన్నత విద్యా సంస్థల్లో మూడు వేల మంది విద్యార్థులుంటేనే గ్రేడింగులు ఇస్తామని, ఉన్నత గ్రేడ్లు వస్తేనే కేంద్ర ప్రోత్సాహకాలు అందుతాయన్న ప్రతిపాదనను కూడా శ్రీధర్ బాబు వ్యతిరేకించారు. ఇది ప్రైవేటు యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలకు మేలు కలిగించే చర్య అని ఆరోపించారు. బిఏ, బికాం, బిఎస్సీ, బిబిఏ లాంటి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయాలనడం పేదలను ఉన్నత విద్యకు దూరం చేసే ఆలోచనగా ఆయన అభివర్ణించారు. దేశ సరాసరి గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో కేవలం 28 శాతం మాత్రమే ఉంది. అంటే ఉన్నత విద్య చదవాల్సిన వయసులో ఉన్న యువతలో నూటికి 28 మంది మాత్రమే కళాశాలల్లో చేరుతున్నారు. ఈ రేషియోను పెంచాలంటే ఎంట్రన్సులంటూ ఆలోచనలు ఆటంకాలు సృష్టిస్తాయని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇప్పటిదాకా వైస్ ఛాన్సలర్ల పదవీకాలం 3 సంవత్సరాలు ఉండగా యుజిసి రెగ్యులేషన్స్ లో 5 ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. జాతీయ విద్యా విధానం 2020 ను రాష్ట్రాలు అమలు చేయాలని పేర్కొనడం చాలా సమస్యలను తీసుకొస్తుంది. డిగ్రీ కోర్సులకు ఏడాదిలో రెండు సార్లు అడ్మిషన్లు నిర్వహించాలంటే సిబ్బంది కొరత, మౌలిక సమస్యలు ఉంటాయి. ఒకే విద్యార్థి ఏక కాలంలో రెండు కోర్సులు చదవొచ్చన్న ప్రతిపాదన అమలు విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకుని మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు అందజేయాలి. గ్రేడింగులకు అర్హత పొందకున్నా, జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకున్నా యుజిసి నిధులను విడుదల చేయమని పేర్కొనడం బెదిరింపు ధర్మంగా భావించాల్సి వస్తోందని, ఆన్లైన్, కరెస్పాండెన్స్ కోర్సులకు అనుమతులివ్వమని చెప్పడం విద్యార్థులకు నష్టం కలిగిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్ పై రాష్ట్రానికి అభ్యంతరాలను తెలియజేస్తూ సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ఇప్పటికే అధికారికంగా లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యకు సంబంధించిన ఏ ప్రతిపాదనలైనా రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే రెగ్యులేషన్లు రూపొందించాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. యుజిసి రెగ్యులేషన్స్ 2025లోని 15 అంశాలను వ్యతిరేకిస్తూ, అమలును నిలిపివేయాలని రాష్ట్రాల విద్యామంత్రులు, ప్రతినిధుల సమావేశం ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరుతూ తీర్మానం చేసింది. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలక్రిష్ణారెడ్డిలు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రశంసలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రత్యేకంగా ప్రశంసించింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారంటూ అభినందించింది. సుసంపన్నత, నగర రవాణా సౌకర్యాలు, సమన్యాయపూర్వక ఆర్థిక వృద్ధి వంటి అత్యవసరమైన గ్లోబల్ అంశాలపై రేవంత్ రెడ్డి దృష్టి సారించారని పేర్కొంది. సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది. ఈ మేరకు ముఖ్యమంత్రికి డబ్ల్యుఇఎఫ్ లేఖను రాసింది. ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయ బద్ధంగా ప్రజలందరికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యుఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది.

రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు డబ్ల్యుఈఎఫ్ సదస్సుకు హాజరైన పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది. ఆధునిక సాంకేతికత, ప్రతిభ, స్వచ్ఛమైన ఇంధనం, స్థిరమైన, సమానమైన వృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలపడానికి ఉద్దేశించిన రైజింగ్ తెలంగాణ 2050 లక్ష్యాన్ని నెరవేర్చడానికి రాబోయే కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాల గురించి భారతదేశంపై కంట్రీ స్ట్రాటజీ డైలాగ్‌లో తెలుసుకోవడానికి ప్రపంచ పెట్టుబడిదారులు ఆసక్తి చూపారని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికల అమలుకు మీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి మేము ఎదురు చూస్తు న్నామని డబ్ల్యుఈఎఫ్ పేర్కొంది. తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సిఎం రేవంత్‌రెడ్డి సంక ల్పానికి. ప్రణాళికలకు, నూతన ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమ విధానాలు, అభివృద్ధి పథకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం పట్ల కాంగ్రెస్ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.




## మారుతి సుజికి ఇ-విటాకా కారు ఆవిష్కరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మారుతి సుజికి కార్ నెక్సా డీలర్ వరుణ్‌మోటార్స్ షోరూమ్‌లో గురువారం మొదటి ఎలక్ట్రిక్ కార్ ఇ–విటారాను ఆవిష్కరించారు. మారుతి సుజికి సౌత్‌ఈస్ట్ రీజియన్ కమర్షియల్ బిజినెస్ హెడ్ వినిత్‌జైన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజినల్‌మేనేజర్ అమిత్‌కుమార్‌సింగ్, కార్పొరేట్ జోనల్‌మేనేజర్ సాహిల్ అరోరా, వరుణ్ గ్రూప్ డైరెక్టర్ డికెరాజు, జనరల్‌మేనేజర్ శ్రీధర్‌పాల్‌లు పాల్గొన్నారు. వరుణ్ మోటార్స్ సంస్థ 20 ఇన్విఫోటన కారులను యూరో క్యాబ్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ కుల్దీప్‌కు ఆపరేషన్‌హెడ్ దీపక్ డైరెక్టర్ డికెరాజు, జనరల్‌మేనేజర్ శ్రీధర్‌పాల్‌కు అందజేశారు. నెక్సా వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా క్రాఫ్టెడ్ ఫ్యూచరిజం ఇ విటారా హైటెక్ అడ్వంచర్‌తో రూపొందిచారు.

# బిసిల అభ్యున్నతికి ఊతమిచ్చేలా కులగణన

### ఎఐసిసి అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలోని బహుజనులు ముఖ్యంగా బిసిల అభ్యున్నతికి ఊతం ఇచ్చేలా కులగణన సమర్థవంతంగా నిర్వహించారని ఎఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ వివరిస్తూ ఓ లేఖ రాశారు. ఈ లేఖలో పలు విషయాలను ప్రస్తావించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని సంతృప్తిని వ్యక్తం చేస్తూ జాతీయ నాయకత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎఐసిసి అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించిందని అన్నారు.. అందుకు కృషి చేసిన ఏఐసీసీ అగ్రనేతలకు రెండు బలహీనవర్గాల కులాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న వడ్డమూరి కృష్ణస్వరూప్

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 14న 'రాష్ట్ర బంద్'

### పిలుపునిచ్చిన మాలమహానాడు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్‌లను సిఎం రేవరంత్‌రెడ్డి వర్గీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 14న 'తెలంగాణ రాష్ట్ర బంద్' పాటించాలని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్.రాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ మాల సామాజిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షామీర్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో అమోదించే ముందు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రాజ్యాంగ నిబంధనలను పాటించలేదని, ఎస్సీ జాతీయ కమిషన్‌ను ఆర్టికల్ 338 ప్రకారం సంప్రదించకుండా ఏకపక్షంగా వర్గీకరణ పూనుకున్నదని ఆరోపించారు. మాదిగలు బిజెపికి ఓట్లు వేస్తే, మాలలు కా ంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రేవంత్‌రెడ్డిని సిఎంగా చేస్తే మాలలకు ఆయన వెన్నుపోటు పొడిచారని ఆయన ధ్వజమెత్తారు. 14న జరిగే రాష్ట్ర బంద్‌లో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలు ఎక్కడ?

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు మేధావులు, ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అందరికి అన్నీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు.. ఇప్పుడు ఎవ్వరికీ ఏదీ చేయలేమనే పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డిఏలను పెండింగులో ఉంచారన్నారు. 317 జిఓ విషయంలో ఉద్యోగుల సమస్యలపై బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ పెద్దఎత్తున పోరాటం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులు మరిన్ని జఠిలమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలేదు. మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వస్తుందన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడంలేదు..? అంటూ ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ అద్భుతమైన కేంద్ర బడ్జెట్ తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వేతన జీవులందరికీ రూ. 12 లక్షల వరకు ఇన్ కం ట్యాక్స్ మినహాయింపును అందించడం హర్షణీయం అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సరోత్తమ్ రెడ్డికి మద్దతు తెలపాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు సాయిరెడ్డి అనేక పోరాటాలు చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని బిజెపి నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# తెలంగాణలో అన్ని వర్గాలను మోసగిస్తున్న ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా బిసి కులగణన సర్వే పూర్తిగా అశాస్త్రీయంగా కనబడుతుందన్నారు. 134 బిసి కులాలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిసిల జనాభా 46.25 శాతమని తక్కువగా చూపిస్తూ, వారి హక్కులను హరించేందుకు కుట్ర చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా 4.10 కోట్ల మంది కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.54 కోట్లు మాత్రమేనని చూపించారని, 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.51 కోట్లుగా ఉందని, 2014లో కెసిఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.68 కోట్లుగా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా ఎలా తగ్గింది..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 10 శాతం మైనారిటీలను బిసిల్లో కలిపి బిసిముస్లింలు అంటూ రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుందన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్రానికి అతిపెద్ద సమస్య



గురువారం గాంధీభవన్‌లో మంత్రి సీతక్క సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం

### అబద్ధానికి అంబాసిడర్ బిఆర్ఎస్: మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్రానికి అతిపెద్ద సమస్య తెలంగాణను పదేళ్లు పట్టించుకోక పోవడంతో అనేక సమస్యలు తిష్ఠ వేశాయని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశుసంక్షేమం మంత్రి సీతక్క అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో ఆదిలాబాద్ జిల్లా బోత్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలు పార్టీల నాయకులు తరలివచ్చి కాంగ్రెస్‌లో చేరారు. బోథ్ ఇంచార్జీ గజేందర్ నేతృత్వంలో గాంధీభవన్‌కు భారీగా చేరుకున్నారు. స్థానిక సంస్థల మాజీ ప్రతినిధులు ప్రజాప్రతినిధులు నేతలకు సీతక్క కండువా కప్పినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టి టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. దిగజారుడు రాజకీయాలు టిఆర్ఎస్ మానుకోవాలని సూచించారు. రైతుభరోసా నిధులు రైతుల ఖాతాలలో జమచేస్తున్నాం కొన్ని యూట్యూబ్ చానళ్ళు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆవేదన చెందారు. అబద్దాలు ఎంతో కాలం నిలవువని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 12వందల మంది చనిపోయారని చెప్పి అధికారంలోకి రాగానే 400కు కుదించారని ఆమె ఆరోపించారు. అబద్దానికి పుట్టిన పార్టీ బిఆర్ఎస్‌పార్టీ అబద్దానికి అంబాసిడార్ బిఆర్ఎస్ నేతలు అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. గ్రామసభలు పారద్శకంగా నిర్వహించి లబ్దిదారులను ఎంపికచేస్తాం అని తెలిపారు. బిఆర్ఎస్ సర్వే నివేదిక నిజంలేదు కాబట్టే అసెంబ్లీలో ప్రవేశపెట్ట లేదని ఆయన అన్నారు.

# యుజిసి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తీర్మానం

### తెలంగాణ విద్యా కమిషన్ సెమినార్‌లో నిర్ణయించిన మేధావులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) కొద్ది రోజుల క్రితం ప్రతిపాదించిన సిఫారసులను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని మేధావులు తీర్మానం చేశారు. యుజిసి యూనివర్సిటీల్లో వీసీల నియామకంతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం కొత్తగా ప్రతిపాదనలు సిద్ధం చేసి.. వాటిని అభిప్రాయ సేకరణకు పెట్టారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యా కమిషన్ గురువారం యుజిసి ప్రతిపాదనలపై రాష్ట్రంలోని విద్యావేత్తలతో ప్రత్యేకంగా సెమినార్ నిర్వహించింది. కమిషన్ కార్యాలయం ఉన్న భవనంలోని గోదావరి హాల్‌లో సెమినార్‌ను నిర్వహించగా.. పలువురు ప్రొఫెసర్లు సెమినార్‌లో పాల్గొన్నారు. యుజిసి ముసాయిదా నిబంధనలు– 2025 చర్చించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీర్మానించారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించి.. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు, మేధావులు అభిప్రాయ పడ్డారు. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని నియంత్రించేలా ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణం కింద రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కునేలాగా ప్రతిపాదనలు ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. యూజీ, పీజీలో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో కామన్ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించాలని యుజిసి నిర్ణయిం చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం యుజిసి ప్రతి పాదనలను వ్యతిరేకించాలని సెమినార్ తీర్మానం చేసింది. సెమినార్‌లో జస్టిసన బి సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, ఓయూ మాజీ వీసీ సులేమాన్ సిద్ధిఖీ, ప్రొఫెసర్ శాంతా సిన్హా, రమా మేల్కొటే, ప్రొఫెసర్ తిరుపతిరావు తదితరులు సెమినార్‌లో పాల్గొన్నట్టు విద్యా కమిషన్ ప్రకటించింది.

# మా హక్కులు కాపాడండి.. అవమానించకండి



సిసిఎల్ కార్యదర్శి మకరందును కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్ర రావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మ్నరసింహులు

### మాజీ విఆర్వోలకు మళ్లీ పరీక్షలు వద్దని సిసిఎల్ఏ కార్యదర్శికి వినతి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలకు పైగా ఉద్యోగం చేస్తున్న వీఆర్వోలకు మరల పరీక్షలు ఏమిటి ? యావత్తు ఉద్యోగుల చరిత్రలో లేనటువంటి చర్య ఇది.. 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఒక్క ప్రమోషన్ కూడా పొందలేకపోయాం అనే బాధ వెంటాడుతూనే ఉందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మ్నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ వీఆర్వోలను రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకునే కీలకమైన అంశంలో పరీక్ష విధానంతో తీసుకోవాలని ప్రభుత్వం సూచనలు చేయడం ముమ్మాటికి పూర్వ విఆర్వోలను అవమానించడమేనని అన్నారు. గురువారం గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అత్యవసర సమా వేశం నిర్వహించింది. ఇదే విషయాన్ని సిసిఎల్ఎ కార్యదర్శి మకరందును కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పిం చారు. ఎటువంటి ఆంక్షలూ లేకుండా జుళివీ లను రెవెన్యూ డిపార్టు మెంటులోకి తీసుకోవాలని కోరగా, స్పందిస్తూ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోతానని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో తమ ఆవేదన, మానసిక ఆందోళన గురించి తెలి యజేప్పేందుకు, భవిష్యత్తు కార్యాచరణ పై సమావేశం అయ్యామని గరికె ఉపేంద్రరావు, లక్ష్మీ మ్న నరసింహులు తెలియజేశారు. జీఓలు 39,903,231,1866,25(పీఆర్ సీ) లక్షలాది మందితో పోటీపడి ప్రభుత్వ నిబంధనలకు లోబడి, రాత పరీక్ష మరియు మోఖిక పరీక్షల ద్వారానే నియమింపబడ్డామని, గత ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు లోబడే నియమింపబడిన మమ్మల్ని అవమానించడమే కాకుండా.. ఆ జీవోలను కూడా తప్పుపడతారా ? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వండి...మా ఉద్యోగ హక్కులను కాపాడండి... మాకు పరీక్షలు పెడతానంటే యావత్ ఉద్యోగుల లోకంతో పాటు యావత్ సమాజం ముక్కు మీద వేలు వేసుకుంటుందని వారు ఎద్దేవా చేశారు. మీ చర్య అర్థరహితం... రెవిన్యూ మినిస్టర్ గారు ఒకసారి ఆలోచించండి... మా హక్కులను కాల రాయకండి.. అని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ వీఆర్వోలు రెవిన్యూ శాఖ యొక్క పరీక్షలు రెవిన్యూ టెస్ట్ 1,2,3, అకౌంట్ టెస్ట్ 8, సిపిసి, సిఆర్పిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, సర్వే శిక్షణ చేసి ఉత్తీర్ణులు అయి ఉన్నారనీ, గ్రామస్థాయి పరిపాలనపై అపారమైన పరిజ్ఞానం కలిగి ఉన్నారనీ, పూర్వ వీఆర్వోలను మాతృ సంస్థలోకి తీసుకొని హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాలకులు గ్రామస్థాయి రెవెన్యూ ఉద్యోగులను అవమానిస్తున్నారు.... సర్వీస్ లో ఉన్న వారికి పరీక్షలు పెట్టడం అవమానకరం, ఆందోళనకరం, అభ్యంతర కరమనీ, ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఈ విషయంలో ప్రభుత్వం పునరాలో చించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయవాద పార్టీ గెలుపునకు సమష్టిగా పనిచేయాలి

### బిజెపి నాయకుడు సాయిరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని బిజెపి నాయకుడు సాయిరెడ్డి అన్నారు. గురువారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో రెండుసార్లు పిఆర్టీయూ, రెండుసార్లు యూటీఎఫ్ గెలిచినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ఉపాధ్యాయులు, విద్యారంగంపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నాయన్నారు. వ్యక్తులు ముఖ్యం కాదు, పార్టీ ముఖ్యం, సిద్ధాంతం ముఖ్యం అన్నారు. దేశంలోని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు న్యాయం జరిగేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి బలపడాలని మనమంతా కృషి చేయాలన్నారు. నేను స్వచ్ఛందంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ నుంచి విరమించుకొని, బిజెపి అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి గారికి మద్దతు ప్రకటిస్తున్నానన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయవాద పార్టీ గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలన్నారు. ఉపాధ్యాయలోకం బిజెపి అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించి శాసన మండలికి పంపించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ నుంచి ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయలేదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్, రిక్రియేషన్ మిషన్ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పేరుతో తెలంగాణలో నిరుద్యోగుల నుంచి దాదాపు 6881 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు వచ్చిన ప్రకటన అవాస్తవం అని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి దరఖాస్తుకు రూ.399 చెల్లించాలని కూడా ప్రకటనలో పేర్కొన్నారని, అయితే కేంద్ర గ్రామీణాభివృద్ధి వాఖ సమాచారం మేరకు అలాంటి సంస్థగానీ, అలాంటి విభాగం గానీ లేదన్నారు. ఇలాంటి మోస పూరిత ప్రకటనలు చూసి నిరుద్యోగులు ఎవరూ మోసపోవద్దని అన్నారు.

# ఆగిఉన్న డిసిఎంను ఢీకొట్టిన బైక్

### ఇద్దరు యువకుల మృత్యువాత

### మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో దుర్ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో న్యూ టౌన్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. ఆగిఉన్న డీసీఎంను వేగంగా బైక్ ఢీకొట్టడంతో బైక్ ఉన్న ఇద్దరు అక్కడికక్కడే తనువు చాలించారు.

వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేట కు చెందిన శశాంక్(19) బీఎస్సీ రేడియాలజీ మొదటి సంవత్సరం, నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ (19) బీఎస్సీ రెస్పిరేటరీ కోర్సులు మహబూబ్గర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్నారు. గురువారం తెల్లవారుజామున ఇద్దరు కలిసి మోటార్ బైక్ పై వేగంగా వెళ్తూ న్యూటౌన్‌లో ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టారు. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందినట్లు టూటౌన్ సీఐ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జనరల్ ప్రధాన దవాఖానకు తరలిం చారు. అయితే తలకు బలమైన గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోయారని హెల్మెట్ ఉంటే బతికే వారని సంఘటనను చూసిన వారు చెబుతున్నారు.

వేగంగా వచ్చి డీసీఎంను ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని గమనించిన స్థానికులు పేర్కొన్నారు. అతివేగం హెల్మెట్ లేకపోవడమే ప్రమాదానికి ప్రధాన కారణమని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పోలీసులు చెబుతున్నారు. హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పేదని అభిప్రాయ పడుతున్నారు.




# ఈటో మోటార్స్ నుండి ఫ్లిక్స్‌బస్, ఎసి ఎలక్ట్రిక్ బస్సు

## ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో ఈటో మోటార్స్ నుండి ఫ్లిక్స్ బస్‌తోపాటు ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఈ పాలసీ ద్వారా రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్ 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి నగరంలో ఆర్టీసీ బస్సులు, ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు.

ఆటోలు ఇతర వాహనాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి వారికి సహకారాలు అందిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణలో ఈటో మోటర్స్ ఫ్లిక్స్‌బస్, ఎలక్ట్రిక్ బస్సును మొదటి సారి ప్రారంభించడం పట్ల వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలు పాటించాలని.. కాలుష్యాన్ని తగ్గించడానికి రాబోయే భవిష్యత్ తరాలకు మరిన్ని రకాల ఈవి బస్సులు రావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# అంగన్‌వాడీలకు అదనపు నిధుల కోసం కేంద్రంపై ఆశలు

## మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రతిపాదనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణలో అంగన్వాడీ సెంటర్లకు అదనపు నిధులు మంజూరు విషయంలో కేంద్రంపై రాష్ట్రం ఆశలు పెట్టుకుంది. తద్వారా రాష్ట్రంలోని పిల్లలకు పౌష్టికాహారం వంటి వాటిని అంద చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ భావిస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల కోసం అల్పాహార పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి సమర్పించిన అధికారులు అందుకు అదనపు నిధలపై ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో పాటు, అంగన్ వాడీ చిన్నారులకు అల్పహార పథక అవసరం, అలాగే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడం వంటి అంశాలపై ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు అందచేశారు. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం ద్వారా పూర్తి వేడి భోజనంతో పాటు గుడ్డు, స్నాక్స్ చిన్నారులకు అందజేస్తున్నారు. అయితే వివిధ కారణాల వల్ల కరోనా తర్వాత పలువురు చిన్నారులు పోషకార లోపంతో భాదపడుతున్నారని, ఆ కారణంగానే అంగన్వాడీ చిన్నారుల పోషణను మెరుగు పరిచేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

ప్రతిపాదిత అల్పాహార పథకం అమలు చేస్తే చిన్నారులు ప్రతిరోజూ అదనపు పోషకాహారం అందుకుంటారని, దీంతో పాటు చిన్నారులు ప్రీస్కూళ్లకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించినట్లు అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ పథకం వల్ల 8.6 లక్షల మంది అంగన్ వాడీ చిన్నారులు ప్రయోజనం పొందుతారని అంచనా. ఒక్కో చిన్నారికి రోజుకు అల్పాహారం కోసం రూ.8 ఖర్చు అయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. అంటే ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ.206 కోట్లు ఖర్చు అవుతాయని లెక్కకట్టారు.

# విద్యుత్ వినియోగంలో తెలంగాణ సరికొత్త రికార్డు

## 15,752 మెగావాట్ల గరిష్ట డిమాండ్

## ఈ వేసవిలో 17,000 మెగావాట్ల అంచనా

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటి నుంచే వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గురువారం విద్యుత్ డిమాండ్ 15,752 మెగావాట్ల గరిష్టానికి చేరింది. గతేడాది మార్చి 8వ తేదీన తెలంగాణ విద్యుత్ సంస్థలు 15,623 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను చేరుకున్నాయి. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉండటం చూస్తే వేసవి ప్రారంభం నాటికి ఇది 17000 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 17,000 మెగావాట్ల కంటే ఎక్కువ డిమాండ్‌ను తట్టుకునేలా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాయని ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పేర్కొన్నారు. తాము తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గడిచిన 13 నెలల వ్యవధిలో రూ.1,000 కోట్ల ఆదా జరిగినట్లు అధికారులు తెలిపారు. గత పద్నాలుగు నెలల్లో, వ్యవసాయ, పరిశ్రమ, గృహాలతో సహా అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం మరియు నమ్మదగిన విధంగా సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని వివరించారు. మునుపటి సంవత్సరాలతో పోలిస్తే డిమాండ్‌లో గణనీయమైన పెరుగుదల ఉంది. పెరుగుతున్న ఈ డిమాండ్‌ను తీర్చడానికి, పంపిణీ సంస్థలు ప్రస్తుత దీర్ఘకాలిక కాంట్రాక్టుల నుండి అలాగే విద్యుత్ ఎక్స్ఛేంజీల నుండి విద్యుత్‌ను సేకరించాలని ప్రణాళిక వేసుకున్నాయన్నారు. అన్ని దీర్ఘకాలిక ఒప్పందాల నుండి కొనుగోలు చేసిన అన్ని విద్యుత్ రేట్లను రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయిస్తుందని, ఏదైనా కొరతను పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కొనుగోళ్ల ద్వారా తీర్చవచ్చన్నారు. విద్యుత్ కొనుగోలు ఆప్టిమైజేషన్ ద్వారా స్వల్పకాలిక లోటును తీర్చడానికి మాత్రమే కాకుండా, విద్యుత్ కొనుగోలు ఖర్చును తగ్గించడానికి కూడా పంపిణీ సంస్థలు ఎక్స్ఛేంజీల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తాయని చెప్పారు. థర్మల్ పవర్ ప్లాంట్ల వేరియబుల్ కాస్ట్ కంటే ఎక్స్ఛేంజ్‌లోని రేట్లు తక్కువగా ఉన్నప్పుడల్లా, రోజులోని ఒక నిర్దిష్ట కాలంలో మార్కెట్ నుండి విద్యుత్తును కొనుగోలు చేసి, ఖరీదైన థర్మల్ పవర్ స్టేషన్లను వెనక్కి తీసుకోవడం ద్వారా పంపిణీ సంస్థలకు వచ్చిన పొదుపు డిసెంబర్‌లో రూ.196.68 కోట్లు మరియు జనవరిలో రూ.185.27 కోట్లు ఆదా అయినట్లు వెల్లడించారు. ఈ ఆప్టిమైజేషన్ కారణంగా పంపిణీ కంపెనీలకు రూ. 982.66 కోట్లు ఆదా అయిందని, ఈ విధంగా చేయకపోయి ఉండినట్లయితే, ఆ మేరకు రాష్ట్ర వినియోగదారులపై అదనపు భారం పడేదని పేర్కొన్నారు.

# తొలి వన్డేలో భారత్ బోణీ

## 4 వికెట్లు తేడాతో అద్భుత విజయం

## చిత్తుగా ఓడిన ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో భారత్ అద్భుత విజయం సాధించింది. నిర్దేశిత 249 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 4 వికెట్లు తేడాతో కేవలం 38.4 ఓవర్లలో 251 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన వన్డే తొలి మ్యాచ్‌లో భారత్ బౌలర్లు శుభమన్ గిల్, శ్రేయస్స్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్ధ సెంచరీలతో జట్టు స్కోరును పరుగులెట్టించారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 96 బంతుల్లో 87 పరుగులు, 14 ఫోర్లతో చెలరేగి ఆడాడు. ఒక వైపు కండరాల నొప్పి వెంటాడుతున్నా అద్భుతంగా పోరాటం చేశాడు. అలాగే అక్షర్ పటేల్ 47 బంతుల్లో 52 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తోను, శ్రేయస్ అయ్యర్ 36 బంతుల్లో 59 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో అర్ధ శతకాలు సాధించారు. మిగిలిన వారు పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. 249 పరుగుల సాధారణ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. 19 పరుగుల వద్ద ఓపెనర్లు ఇద్దరు ఔట్ అయ్యారు. 4.3 ఓవర్ వద్ద అర్చర్ బౌలింగ్‌లో ఫిల్ స్టాల్‌కు క్యాచ్ ఇచ్చి యశస్వి జైస్వాల్ 15 పరుగుల వద్ద ఔటయ్యాడు. అలాగే 5.2 ఓవర్ వద్ద కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి 2 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. మహ్మద్ బౌలింగ్‌లో లివింగ్ స్టోన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. అయితే తర్వాత క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌లు స్కోర్ బోర్డును రన్నింగ్ పెట్టారు.

అంతకు ముందు ఇంగ్లాండ్ 248 పరుగులకు ఆలౌట్ అయ్యింది. టీమిండియాకు 249 పరుగుల టార్గెట్ విధించింది. ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా, స్పిన్నర్ రవీంద్ర జడేజా అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లాండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకే కుప్ప కూలింది. కెప్టెన్ జోస్ బట్లర్, జాకబ్ బెతెల్ అర్ధ సెంచరీలు సాధించడంతో జట్టు 200 పైగా పరుగులు చేయగలిగింది. భారత్ తరఫున హర్షిత్, జడేజా తలా 3 వికెట్లు పడగొట్టగా, మహ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్‌యాదవ్‌కు తలో 1 వికెట్ దక్కింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ఫిల్ సాల్ట్ (43 పరుగులు), బెన్ డకెన్ (32 పరుగులు) జోడీ తొలి వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసింది. ఎనిమిదో ఓవర్లలో 75 పరుగులతో ఒక దశలో పటిష్టంగా కనిపించిన ఇంగ్లాండ్‌కు 8.5 ఓవర్లలో 75 పరుగుల వద్ద ఫిల్ సాల్ట్



రనౌట్‌గా వెనుదిరిగాడు. ఫిల్‌సాల్ట్ 26 బంతుల్లోనే 43 పరుగులు చేశాడు. సిక్స ర్లు, ఫోర్లతో టీమిండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆ తర్వాత ఓవర్‌లో హర్షిత్‌రాణా బౌలింగ్‌లో బెన్ డకెట్ (32), హ్యారి బ్రూక్ (డకౌట్)గా వెనుదిరిగారు. జోరూట్ (19) పర్వా లేదనిపించాడు. కెప్టెన్ జోస్ బట్లర్, జాక్ బెతెల్ ఇన్నింగ్స్ ను చక్క దిదారు. బట్లర్, జాకబ్ అర్ధసెం చరీలు చేసి పెవిలియన్‌కు చేరారు. ఇక చివరలో జోఫ్రా ఆర్చర్ రాణించడం (21 నాటౌట్)తో ఇంగ్లాండ్ 248 పరుగులు చేసింది.

# అనిర్వచనీయ పెనుభూతం అవినీతి

## సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** నేటి వ్యవస్థలో అవినీతి విశృంఖలనమై అనిర్వనీయ పెనుభూతంగా పరిణమించిందని సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ వాపోయారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించే మార్గదర్శనం చేయాల్సిన కొందరు ఐఎఎస్, ఐపీఎస్‌లు రాజకీయ అవినీతితో కుమ్మక్కయ్యే దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తపరిచారు. సాధారణంగా ఉన్నతస్థాయి అధికారులు నిజాయితీగా ఉంటే కిందిస్థాయి వారూ నిజాయితీగానే ఉంటారని స్పష్టం చేశారు. అవినీతిని ప్రశ్నించే .... న్యాయాన్ని నిలదీసే ....అక్రమాలను నిలువరించే .... హక్కు మనకు ఉందా ? నీతివంతులను ప్రోత్సహిస్తే.. నిజాయితీని గౌరవిస్తే .... నిజాయితీపరులను సత్కరిస్తే ..... హక్కు సంక్రమించదా ?? అంటూ అవే సంస్థ గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహించిన 15వ జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, ప్రత్యేక అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఏపి మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్, పుద్దుచ్చేరి మాజీమంత్రి మల్లాది కృష్ణారావు, అవే సంస్త వ్యవస్థాపక అధ్యక్షుడు వైకుంఠం ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనం చేసి ప్రసంగించారు. అసాంఘిక శక్తులు, పలువురు పారిశ్రామికవేత్తలు రాజకీయాలను ఆక్రమించుకోవడంతో మేధావులకు స్థానం లేకుండా పోయిందదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బులు ఉంటేనే టిక్కెట్ ఇస్తూ సామాన్యుడికి చట్టసభల్లో కూర్చునే అవకాశం లేకుండా చేస్తున్నారని, కనీసం సర్పంచ్ అయ్యే పరిస్థితి లేదని విమర్శించారు. కోట్లు పెట్టి చట్టసభల్లోకి అడుగుపెడుతున్న నాయకులు ప్రజాసమస్యలపై మాట్లాడే ఆలోచనే లేకుండా కేవలం సంపాదన మీదే దృష్టిసారిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో అవగాహన లేనివాళ్లు రాజకీయాల్లో ఉన్నవారిలో విభేదాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారని అన్నారు. ప్రజలను చైతన్యపరిచేందుకు స్వచ్ఛంద సంస్థలే ముందుకురావాలని జస్టిస్ పిలుపునిచ్చారు. చివరిగా మన మాతృభాష తెలుగును గౌరవించుకోవాలని, భాషా సంస్కృతి లేకపోతే జీవన విధానమే లేదని విశదీకరించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ అవే సంస్థ ఇలాంటి ఎంతో ముఖ్యమైన ప్రత్యేకతను సంతరించుకున్న అరుదైన కార్యక్రమాలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. నిజాయితీపరులను గుర్తించి గౌరవించడం ఎంతోమందికి స్ఫూర్తి, ప్రేరణ కలుగుతుందన్నారు. నేటి సమాజంలో రాజకీయ పార్టీలు అవినీతికి చిరునామాగా మారుతున్నాయని విమర్శించారు. నిజాయితీపరులు సొంత పార్టీలో ఉన్నా వారికి గుర్తింపు మృగ్యమేనన్నారు. ఈ వ్యవస్థ తప్పక మార్పురావాల్సిందేనని స్పష్టం చేశారు. ఒకే దేశం, ఒకే ఎన్నికలనే నినాదాన్ని కాకుండా ఒకే వేదికలో ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లోకి తాను గాంధీయవాదంతో వచ్చామని మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నేటి పరిస్థితులు అందుకు చిన్నాభిన్నంగా ఉన్నాయని చెప్పారు. నిజాయితీపరులకు అవార్డులను అందజేస్తున్న అవే సంస్థను అభినందించారు. చివరిగా పలువురు గుర్తించిన కొందరు నిజాయితీపరులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు.




నిజాయితీపరులను అవార్డులతో సత్కరిస్తున్న జస్టిస్ ఎన్వీరమణ, చిన్నారెడ్డి, బుద్ధప్రసాద్, ప్రభాకర్ తదితరులు

# కుటుంబ కలహాలతో ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలో పసర గ్రామం నందు కుటుంబ కలహాల తో తన సొంత ఇంట్లో ఆత్మహత్య కు పాల్పడ్డ ఏ,ఆర్. ఎస్సై సువర్ణపాక లక్ష్మీ నర్స్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం లో ఏ ఆర్ ఎస్‌ఐగా పనిచేస్తున్న సువర్ణపాక లక్ష్మీ నర్సు(36) టీజీఎస్పీలో ఆర్ ఎస్ ఐ గా 15 బెటాలియన్ ప్రస్తుతం బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం,మాణిక్యారం గ్రామం కాగా మృతుని భార్య టీచర్ వినోద మేడారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నది.వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా గురువారం తెల్లవారుజామున తన సొంత ఇంట్లోనే కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు చెబుతున్న బంధువులు.సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ సిబ్బందితో దర్యాప్తు చేపట్టారు.

# కలాన్ని కరవాలం చేసి ప్రజల పక్షాన పోరాడిన మహాకవి దాశరథి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్( చిక్కడపల్లి), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని తన కవితాధారలతో ప్రజల పక్షాన నిలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య సాహిత్య చరిత్రలో శాశ్వతంగా వుంటారని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'దాశరథి పురస్కారాల ప్రదానం' కార్యక్రమం ఎపి అధికారభాషా సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ పి.విజయబాబు అధ్యక్షతన జరిగింది. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎస్‌బి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాణి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివరించారు. దాశరథి కృష్ణమాచార్య శతజయంతి మహోత్సవం సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డాక్టర్ జివి.శ్రీనివాసమూర్తికి అందించగా ప్రముఖ గాయకుడు కె.రామాచారికి 'బాలగంధర్వ సారధి' బిరుదు, దాశరథి స్మారక పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. కళలు సాహిత్యం నాగరిక సమాజం ప్రతీకలు అన్నారు. అన్నీ శాస్త్రీయమేనని, సైన్స్ కు హద్దులు లేనట్లు కళలకు సాహిత్యానికి సరిహద్దులు లేవని, విజ్ఞానం విశ్వవ్యాపితం అని చెప్పారు. నాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వందే మాతరం వంటి గీత సాహిత్యం కళలు ప్రజలకి ప్రేరణ కలిగించాయన్నారు.

దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తి కలిగించేరని చెప్పారు. బిజెపి నాయకుడు మురళీధర్ రావు మాట్లాడుతూ రాజాశ్రయం కోరకుండా నిజాం ను ధిక్కరించి నిలిచిన దాశరథి శాశ్వతం గా నిలిచి వుంటారు అన్నారు. తెలుగు భాష వైభవం పెరిగే విధంగా ప్రతి తెలుగు వాడూ కృషి చేయాలి అన్నారు.

తెలుగు సాహిత్యం, తెలుగు భాష, తెలుగు సమాజం ఉన్నన్ని రోజులు ఈ ప్రపంచంలో అనేక మంది రాజులు వస్తారు పోతారు అనేక ప్రభుత్వాలు వస్తాయి కానీ అనంతకాలం వరకు అమరత్వాన్ని పొందినటువంటి వ్యక్తి ఎవరైనా ఉంటే అది దాశరథి కృష్ణమాచార్య మాత్రమేనని అన్నారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కవి తాగ్నులు కురిపించిన దాశరథి త్యాగం ప్రజలకు నిత్యస్మరనీయుడని అన్నారు. సవివరం గా దాశరథి కవితా సంపుటులు అగ్నిధార, అగ్నివీణ గురించి చెప్పారు. దాశరథి వైద్యశిరోమణి పురస్కారాలను వైద్యులు డాక్టర్ ఎ.శైలజ, డాక్టర్ బి.సుజాత, డాక్టర్ ఎం.జయప్రసాద్, డాక్టర్ ఎ.భాస్కర్, డాక్టర్ ఎన్.శశిధర్, డాక్టర్ ఎం.ఎరోష్, డాకస్టర్ కిషోర్‌గౌడ్‌లకు అందిస్తారు. గానసవ్యసాచి ఎస్‌బి.సుధాకర్ స్వరసారథ్యంలో సినీ సంగీత విభావరి అందరిని అలరించింది. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పిఎంకె.గాంధీ వ్యవహరించారు.




గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న కళా జనార్దనమూర్తి, చిత్రంలో ఓలేటి పార్వతీశం, ఎస్‌బి.సుధాకర్ తదితరులు




# వచ్చేనెలతో ముగుస్తున్న హెచ్‌వన్‌బి క్యాప్ రిజిస్ట్రేషన్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 6:** హెచ్‌వన్‌బీ వీసా 2025-26 సంవత్సరానికిగాను క్యాప్ రిజిస్ట్రేషన్‌ప్రక్రియ జనవరి 7వ తేదీనుంచి ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. ఈ క్యాప్‌ప్రక్రియ మార్చి 24న ముగిస్తున్నట్లుయునైటెడ్‌స్టేట్స్ సిటిజన్‌షిప్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ విభాగం అదికారికంగాప్రకటించింది. భారత్‌నుంచి ఎక్కువ డిమాండ్ ఉండే హెచ్1బి వీసా ఉద్యోగులకు ఆయా కంపెనీలు స్పాన్సర్‌చేస్తుంటాయి. అందుకు అయ్యే ఈరిజిస్ట్రేషన్ ఛార్జిలు భారీ మొత్తంలోచెల్లించుకోవాల్సి ఉంది. ఉద్యోగికి ఏదైనా సంస్థ హెచ్‌వన్‌బి వీసా ఇచ్చేందుకు ఈరిజిస్ట్రేషన్‌చేయాలంటే కంపెనీలు పది డాలర్లు చెల్లించాల్సి వచ్చేది. కానీ ఇపుడు ఆ కంపెనీలే ఏకంగా ఏడాదికి 125 డాలర్లరుసుం చెల్లించాల్సివస్తుందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గత ఏడాది జోబైడెన్‌ప్రభుత్వం బెనిఫిషియర్ సెంట్రిక్ వ్యవస్థను ప్రారంభించింది. ఆ విధానం ఈ ఏడాది కొనసాగుతున్నది. ఈ విధానంలోప్రతి దరఖాస్తుదారుడితరపున ఎన్ని రిజిస్ట్రేషన్లుచేసినా ఒక్కసారి మాత్రమే ఆతడిపేరు లాటరీలో నమోదవుతుంది.

# కులగనన రిపోర్టును పునఃసమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించేందుకు సిద్ధం

## రెండోవారంలో 'బిసి కులగణన రణభేరి'తో చలో హైదరాబాద్

## భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** సమగ్ర కులగనన రిపోర్ట్ పై బీసీ సంఘాలతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గురువారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కులగనన రిపోర్టును పున:సమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బీసీ సంఘాల నేతలు, బీసీ మేధావులు సంయుక్తంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగనన రిపోర్టును వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన బీసీ సంఘాలు బీసీ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేయడానికి క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి బౌవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హోటల్లో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకలాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి మేధావుల పోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టీ చిరంజీవులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బీసీ కుల సంఘాల జేఈసీ చైర్మన్ కుందారం గణేష్ చారి తోపాటు పలువురు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.బీసీ ఉద్యమాన్ని విస్తృత పరచడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఈ సమావేశంలో సుధీదీర్ఘంగా చర్చించిన బీసీ నేతలు భవిష్యత్ కార్యాచరణను ప్రకటిం చారు.

రాష్ట్రంలో రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్‌లో బీసీల జనాభాను తక్కువగా చూపిం చి బీసీలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి శుక్ర వారం 7 తేదీన సమగ్రంగా లేఖ రాయాలని నిర్ణయించారు.ఈనెల తొమ్మిదవ తేదీన ఆదివారం హైదరాబాదులో సమగ్ర కులగణన రిపోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం చెప్పున్నా లెక్కలు అదేవిధంగా బీసీ సంఘాలు చెప్తున్న లెక్కలపై 'ఏది నిజం' పేరుతో బీసీ ప్రజా ప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించాలని ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరాలను వెల్లడించాలని నిర్ణయించారు.రెండో వారంలో బీసీ బీసీ కులాల లెక్కలను తక్కువగా చేసి చూపించినందుకు నిరసనగా లక్షలాదిమందితో బిసి కులగనన రణభేరి పేరుతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మూడో వారం నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో పర్యటించి బీసీలలో సంఘటితం చేసి ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.



బిసి సంఘాల నేతలు, బిసి మేధావుల సమావేశంలో పాల్గొన్నవారిలో జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డు ఐఎఎస్ అధికారి చిరంజీవి, వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు

# మోడల్ స్కూల్ టీచర్లకు కారుణ్య నియామకాల కోసం కృషి చేస్తా

## కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముల్క కొమురయ్య .. టిఎంఎస్‌టిఎ మద్దతు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ముల్క కొమురయ్య తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో.. తమ మద్ధతును మల్క కొమురయ్యకు తెలుపుతున్నట్టు తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్(టీఎంఎస్‌టీఏ) ప్రకటించింది. మోడల్ స్కూల్స్ టీచర్స్ సమస్యలు పరిష్కారం చేస్తారనే నమ్మకంతో మద్దతు ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాక మల్లు తెలిపారు. గురువారం కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యను కలిసిన వారిలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ ఇర్షాద్ అలీ, వరప్రసాద్ భాస్కర్, రమేష్, కూల్దీప్ ఇన్నరెడ్డి, ఆసిఫ్, సదానందం తదితరులు ఉన్నారు. తమకు 010 పద్దు ద్వారావేతనాలు, నోషనల్‌సర్వీస్‌కారుణ్య నియామకాలు, హెల్త్‌కార్డులు వచ్చేలా కృషిచేస్తానని కొమురయ్య స్పష్టమైన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ఇండస్ట్రీలో శియా గౌతమ్ సంచలనం

మాస్ మహారాజా రవితేజ సరసన ఒకే ఒక్క సినిమాలో కనిపించింది. కట్ చేస్తే టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. అతి తక్కువ సమయంలోనే పాపులర్ అయిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాత్రం ఆ క్రేజ్ కొనసాగించలేకపోయింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఈ బ్యూటీని చూసి షాకవుతున్నారు ఫ్యాన్స్. తెలుగు సినీరంగంలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే పాపులర్ అయ్యింది. కానీ ఆ తర్వాత ఆ క్రేజ్ కొనసాగించలేకపోయింది. చాలాకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆ హీరో



యిన్.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయ్యింది. నిత్యం ఏదో పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట వైరల్‌వుతున్నాయి. ఆమె మరెవరో కాదు.. శియా గౌతమ్. ఈ పేరు చెబితే అసలు గుర్తుపట్టలేరు.. కానీ మాస్ మహారాజా రవితేజ నటించిన నేనింతే సినిమా హీరోయిన్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2008లో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. కానీ కమర్షియల్ హిట్ కాలేకపోయింది. కానీ ఇప్పటికీ ఈ సినిమాకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇందులో రవితేజ యాక్టింగ్, పూరీ డైలాగ్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ సినిమాలో రవితేజ సరసన నటించిన శియా గౌతమ్. ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో మెప్పించింది. ఈ సినిమాతో శియాకు మంచి ఫాలోయింగ్ పెరిగింది. ఆమె అసలు పేరు అదితి గౌతమ్. కానీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన పేరును మార్చుకుంది. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. నేనింతే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఫస్ట్ మూవీతో ఒక్కసారిగా ఫేమస్ అయినప్పటికీ అంతగా అవకాశాలు రాలేదు.

## ప్రతీ యేటా తెలుగు సినిమా పుట్టిన రోజు

తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలని నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించిన వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరఫున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరపు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్‌గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్‌గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు. కానీ బర్త్ ఆఫ్ సినిమా అనేది ముఖ్యం. రాబోయే తరాలు కూడా ఇది గుర్తుంచుకోవాలి. ఇక ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్‌ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్‌కి థ్యాంక్స్ చెబుతున్నాను అన్నారు.



ఛాంబర్ సెక్రెటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఇవాళ సినిమా పుట్టిన రోజు. ఫస్ట్ టాకీ ఫిల్మ్ భక్త ప్రహ్లాద. ఈచిత్రానికి హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి ముందు వేరే వేరే డేట్ అనుకునేవాళ్లం. రెంటాల జయదేవ్ గారు పరిశీలించి ఈ రోజు అని చెప్పడంతో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భక్త ప్రహ్లాద కంటే ముందే కాళిదాసు అనే సినిమా 1931లో వచ్చింది. కాళిదాసు చిత్రంలో నాలుగు రీళ్లు తెలుగులోనే పాటలు, డైలాగులు ఉండి.. తెలుగు దర్శకుడు హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు.. తెలుగువాడైన గంగాధర్ హీరోగా నటించారు.

## వరుస ప్రాజెక్టులతో తిరువీర్



జార్జ్ రెడ్డి, పలాస 1978 వంటి చిత్రాలలో తనదైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు తిరువీర్. ఆ తరువాత మసూద, పరేషన్ వంటి చిత్రాలలో ప్రధాన పాత్రలో ప్రేక్షకులను మరింతగా మెప్పించారు. ఇక తిరువీర్ కెరీర్‌లో మసూద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తిరువీర్ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తిరువీర్ ది గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో అనే చిత్రంలో ఫోటోగ్రాఫర్ పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. తిరువీర్ తన కొత్త చిత్రం గురించి మాట్లాడుతూ, వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పాత్రను పోషించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మొబైల్‌తో చాలాసార్లు ఫోటోలు తీశాను. కానీ ఇలా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌గా నటించడం చాలా కొత్తగా, ఛాలెంజింగ్‌గా అనిపిస్తోంది. స్టిల్స్ ఎలా పెట్టించాలి, కెమెరాను ఎలా పట్టుకోవాలి ఇలా చాలా విషయాల్ని నేర్చుకున్నాను. అందరినీ ఎంటర్టైన్ చేసేలా ఈ చిత్రం ఉంటుంద'ని అన్నారు. రీసెంట్‌గా ఈ మూవీ షూటింగ్ అరకులో జరిగింది. అక్కడి చలి తీవ్రతను తట్టుకుని మరి టీం అంతా ఎంతో కష్టపడి సినిమాను షూట్ చేశారు. ఈ సినిమాతో పాటుగా తిరువీర్ 'భగవంతుడు' అనే మరో ప్రాజెక్ట్‌ని కూడా చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌తో తిరువీర్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

## 'పోతుగడ్డ'లో వెంకట్ పాత్రకు మంచి రెస్పాన్స్

పృథ్వీ దండమూడి, విస్మయ శ్రీ, ప్రశాంత్ కార్తి, శత్రు, ఆడుకాలం నరేన్ ప్రముఖ పాత్రల్లో 24 సినిమా స్ట్రీట్ బ్యానర్ మీద అనుపమ చంద్ర కోడూరి, డా.జి. శరత్ చంద్రా రెడ్డి నిర్మించిన చిత్రం 'పోతుగడ్డ'. ఈ సినిమాకు రక్ష వీరమ్ దర్శకత్వం వహించారు. రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేసిన ఈ చిత్రం ఇటీవలే ఈటీవీ విన్‌లోకి వచ్చింది. ఈ చిత్రానికి ప్రస్తుతం మంచి స్పందన వస్తోంది. వెంకట్ అనే డిఫరెంట్ షేడ్స్ ఉన్న కారెక్టర్‌లో కనిపించిన ప్రశాంత్ కార్తి తన పాత్రకు వస్తోన్న స్పందన పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. కెమెరా మెన్ రాహుల్ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. అయితే ఈ చిత్రం కోసం గుబురు గడ్డం, పొడవాటి జుట్టు కావాలని అన్నారు. ఆ లుక్ కోసం ట్రై చేశాం. అయితే మధ్యలో కొన్ని కారణాల వల్ల నేను జుట్టు తీసేయాల్సి వచ్చింది. ఇక ఈ సినిమా ఆఫర్ పోయినట్టే అనుకున్న టైంలో డైరెక్టర్ రక్ష నుంచి కాల్ వచ్చింది. నా ఒరిజినల్ లుక్‌ని చూసి బాగుంది.. ఇదే ఫైనల్ చేద్దామని అన్నారు. అలా నా లుక్ ఇందులో చాలా నేచురల్‌గా కనిపిస్తుంది. పోతుగడ్డ సినిమాలో నా పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమా ఆరంభం, ముగింపులో తన పాత్రలోని షేడ్స్ కనిపిస్తాయి. ఆ వేరియేషన్ నాకు చాలా నచ్చింది. అందుకే ఈ చిత్రానికి వెంటనే ఓకే చెప్పాను. ఇక ఇందులో నా పాత్రకి మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇక ప్రత్యేకంగా నా పాత్రలోని వేరియేషన్, యాక్టింగ్ గురించి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



చంద్ర సిద్దార్థ, చంద్రశేఖర్ యేలేటి వంటి వారు ప్రశంసించడం ఆనందంగా ఉంది. పోతుగడ్డ షూటింగ్ మొత్తం కూడా నైట్ టైంలోనే జరిగింది. అది కూడా పూర్తి చలికాలంలోనే షూటింగ్ చేశాం. అంతటి చలిలోనూ మా టీంకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మా నిర్మాత అనుపమ, మాదర్శకులు రక్ష ఎంతో చక్కగా చూసుకున్నారు. టీంఅంతా ఓ ఫ్యామిలీలా కలిసి ఎంజాయ్ చేస్తూ షూటింగ్‌చేశాం. ఆర్టిసుల్ని, టెక్నీషియన్ల్ని మానిర్మాత ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నారు. టీంను ఆమె సపోర్ట్ చేయడం వల్లే సినిమా ఇంత బాగావచ్చింది. శ్రవణ్ భరద్వాజ్ పాటలు, మార్కస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందరి నీ ఆకట్టుకుంటోంది. పోతుగడ్డ సినిమాలో ఓ మంచి ప్రేమ కథ ఉంటుంది. యాక్షన్, ఎమోషన్స్ ఇలా అన్ని రకాల అంశాలు ఉంటాయి. రాజకీయం చుట్టూ కథ తిరిగినా కూడా ఓ అందమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఎక్కడా బోర్ కొట్టించుకుండా అందరినీ ఎంటర్టైన్ చేసేలా మాసినిమా ఉంటుంది. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో ఓ యాక్షన్ ప్యాక్డ్ మూవీని చేస్తున్నాను.



రిద్ధి కుమార్ నయా లుక్

## 'తల' ట్రైలర్ రిలీజ్

రణం మూవీతో దర్శకుడుగా సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ మరోసారి అద్భుతమైన చిత్రంతో వస్తున్నాడు. తల అనే టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్ర ట్రైలర్‌కు తెలుగులో అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఈ మధ్య కాలంలో ఇంత మంచి ట్రైలర్ రాలేదు అనే మాట ఇండస్ట్రీ నుంచి కూడా వినిపించింది. ఇక తాజాగా ఈ మూవీ తమిళ్ ట్రైలర్‌ను వెర్సటైల్ ప్యాన్ ఇండియా యాక్టర్ విజయ్ సేతుపతి చేతల మీదుగా విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను చూసిన విజయ్ సేతుపతి సైతం చాలా చాలా ఇంప్రెస్ అయ్యారు. ఓ స్టార్ హీరో రేంజ్‌లో కనిపిస్తోంది మూవీ అని ప్రశంసించారు. ఇలాంటి మూవీతో డెబ్యూ ఇవ్వడం అనేది ఖచ్చితంగా రాగిన్ రాజ్‌కు చాలా పెద్ద కెరీర్‌ను ఇస్తుందని కితాబునిచ్చాడు. తమిళ్‌లో ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి వంటి వారి నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో బిజినెస్ పరంగానూ తలా ఊహించిన దానికంటే చాలా ఫ్యాన్సీగా వెళుతోంది. అందుకు కారణం ఈ మూవీ కంటెంట్‌లో సూపర్ హిట్ గ్యారెంటీ అనే దమ్ము కనిపిస్తోందనే మాటలు బలంగా వినిపిస్తుండటమే. ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా తలను విడుదల చేస్తున్నారు. ఈ చిత్రాన్ని 'వయొలెంట్ వాలెంటైన్' అనే పేరుతో ప్రమోషన్స్ చేస్తూ విడుదల చేయబోతుండటం విశేషం. దర్శకుడు: అమ్మ రాజశేఖర్, నిర్మాత: శ్రీనివాస గౌడ్ బ్యానర్: దీపా ఆర్ట్స్.



## సినిమా హిట్‌కు ఫార్ములా అదే: ఖుషి కపూర్

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఖుషి కపూర్ ఇప్పటికే సినీ రంగ ప్రవేశం చేసింది. ది ఆర్చీస్ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన ఖుషి కపూర్ ఆ సినిమాతో ఫ్లాప్‌ను అందుకుంది. ప్రస్తుతం ఖుషి నటించిన లవ్ యాపా సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఖుషి చాలా యాక్టివ్‌గా పాల్గొంటుంది. లవ్ యాపా ప్రమోషన్స్‌లో భాగంగా ఖుషి ఏ సినిమాకైనా పబ్లిసిటీ చాలా ముఖ్యమని, మనం దేన్నైనా ఆడియన్స్ వరకు తీసుకెళ్తేనే వారు ఆదరిస్తారని, అలా కాకుండా సినిమా తీశాం చూస్తారులే అనుకుంటే కుదరదని ఈ సందర్భంగా ఖుషి తెలిపింది. లవ్ యాపా సినిమా అందరి కంటే యూత్ ను ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని, కచ్చితంగా ఈ సినిమాను యూత్ మొత్తం ఆదరిస్తారని ఖుషి భావిస్తోంది. 16 ఏళ్ల లోపు వయసున్న ప్రతీ ఒక్కరికీ లవ్ యాపా నచ్చుతుందని ఖుషి ఈ సందర్భంగా తెలిపింది.



అయినా మనం చేసిన సినిమా ప్రతీ ఒక్కరికీ నచ్చేలా తీయలేమని, తన మొదటి సినిమా ది ఆర్చీస్ సినిమాకీ, ఇప్పటికీ తాను చాలా డెవలప్ అవడంతో పాటూ చాలా నేర్చుకున్నానని, స్టోరీ సెలెక్షన్ విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఖుషి వెల్లడించింది. లవ్ యాపా సినిమా ఓటీటీలో కాకుండా థియేటర్లలో రిలీజవుతుండటం వల్ల కాస్త టెన్షన్ పడుతున్నట్టు ఖుషి తెలిపింది. ట్రైలర్ రిలీజ్ టైమ్‌లో బిగ్ స్క్రీన్ పై తనను తాను చూసుకున్నప్పుడు ఒణికి పోయానని, కానీ అలా చూసుకుని ఎంతో ఆనందపడ్డానని ఖుషి ఈ సందర్భంగా వెల్లడించింది. సినిమా సక్సెస్ అనేది కలెక్షన్స్ పై ఉంటుంది కాబట్టి ఆ కలెక్షన్స్ రావడానికి తన వంతు కృషి చేస్తానని ఖుషి ఈ సందర్భంగా చెప్పింది. ఆమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా నటించిన లవ్ యాపా సినిమాకు అద్వైత్ చందన్ దర్శకత్వం వహించగా ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించాడు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన మలయాళ సూపర్ హిట్ సినిమా లవ్ టుడే సినిమాకు రీమేక్‌గా లవ్ యాపా రూపొందింది. ఖుషి కపూర్ ఈ సినిమా విజయం పై ఎన్నో ఆశలు పెట్టుకుంది.

## ఏడు భాషల్లో విడుదలైన 'కోబలి'

ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్‌కు ఇంత మంచి రెస్పాన్స్ రావడం పట్ల నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు టిఎస్ఆర్ అనే బ్యానర్‌ను స్థాపించి ఇంతకు ముందు 'తికమకతాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్‌లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది. మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్‌లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు. 'కోబలి' సిరీస్‌లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్‌లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్‌లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్‌లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ రివెంజ్ డ్రామాలోని ఇంటెన్స్‌కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు. రేవంత్ లెవక డైరెక్ట్ చేసిన ఈ సిరీస్‌తో ఇన్నాళ్లూ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే కనిపించిన రవి ప్రకాష్ మెయిన్ లీడ్‌కు వచ్చి అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సీన్స్‌లో అతని నటన కట్టిపడేస్తుంది. ఫ్యాక్షన్ నేపథ్యంలో సినిమాల్లో రివెంజ్ అనేది కామన్ గానే ఉన్నా.. ఈ సిరీస్‌లోని రివెంజ్‌కు సంబంధించిన ప్లాట్ సరికొత్తగా ఉండటంతో ప్రేక్షకులు మరింత థ్రిల్ అవుతున్నారు.



నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు

## అన్ని జానర్లతో నెట్ ఫ్లిక్స్

నెట్ ఫ్లిక్స్ నుంచి ఈఏడాది అద్భుతమైన వెబ్ సిరీస్, అందరినీ అలరించే కంటెంట్ రాబోతోంది. ఈ ఏడాదిలో తమ నుంచి వచ్చే ప్రాజెక్టుల వివరాల్ని నెట్ ఫ్లిక్స్ ప్రకటించింది. కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్, రొమాన్స్, స్పోర్ట్స్ డ్రామా ఇలా అన్ని జానర్లను టచ్ చేస్తూ నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది ఊహించని స్థాయిలో వినోదాన్ని పంచేందుకు రెడీగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 700 మిలియన్లకు పైగా వీక్షకులను సంపాదించుకున్న నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది సరికొత్త కంటెంట్‌ను పంచేందుకు రెడీ అయింది. మాధవన్, సిద్దార్థ్, నయనతార, మీరా జాస్మిన్ వంటి అద్భుతమైన తారాగణంతో ఎస్. శశికాంత్ 'టెస్ట్' అనే సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. ఏ వైనాట్ స్టూడియో బ్యానర్ మీద చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. జీవితమే ఓ ఆట అనే కాన్సెప్ట్‌తో ఈ 'టెస్ట్' రాబోతోంది. భిన్న మనస్తత్వాలు, భిన్న దారుల్ని ఎంచుకున్న ముగ్గురు వ్యక్తుల జీవితాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. లవ్, అంతులేని కలలు, లక్ష్యాలు, కోరికలు, క్రికెట్ వంటి ఎమోషన్స్ చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. నెట్ ఫ్లిక్స్‌తో కలిసి ఈ సిరీస్‌ను అందరికీ అందిస్తుండటం ఆనందంగా ఉందని నెట్ ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనిక షెర్గిల్ అన్నారు. దర్శకత్వం: ఎస్. శశికాంత్, కథ: ఎస్. శశికాంత్, నిర్మాణం: చక్రవర్తి రామచంద్ర అండ్ ఎస్. శశికాంత్, తారాగణం: ఆర్.మాధవన్, నయనతార, సిద్దార్థ్, మీరా జాస్మిన్, రానా నాయుడు సీజన్2 కూడా రెడీ అయింది. రానా నాయుడు ఫస్ట్ సీజన్‌కు వచ్చిన ఆదరణ అందరికీ తెలిసిందే. ఇక ఈ రెండో సీజన్‌లో రానా నాయుడికి ఎదురైన కొత్త సమస్య ఏంటి? తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు రానా నాయుడు ఏం చేశారు? గతంలో చేసిన పనుల వల్ల ఏర్పడిన ఈ కొత్త సమస్యలు ఏంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో రెండో సీజన్ ఉంటుంది. లోగో మోటివ్ గ్లోబల్ మీడియా నిర్మాత సుందర్ అరోన్ మాట్లాడుతూ.. 'రానా నాయుడు రెండో సీజన్‌ను అందరి ముందుకు తీసుకు వస్తున్నందుకు నాకు ఆనందంగాఉంది. ఫస్ట్ సీజన్ కంప్లీట్ అయిన వెంటనే ఈ రెండో సీజన్ పనులు ప్రారంభించాం. ఈ రెండో సీజన్ స్టోరీ, స్క్రీన్ ప్లే, పెట్టిన బడ్జెట్ చూసి ఆడియెన్స్ ఫిదా అవుతారు. నెట్ ఫ్లిక్స్ సహకారంతో ఈ రెండో సీజన్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ఈ రెండో సీజన్ చూసిన తరువాత ఆడియెన్స్ అంతా ఆశ్చర్యపోతారు. ఎదురు చూపులకు తగ్గ ప్రతిఫలం దక్కిందని చెబుతారు' అని అన్నారు. కథ: కరణ్ అన్షుమాన్, దర్శకత్వం: కరణ్ అన్షుమాన్, సుబర్న్ వర్మ, అభయ్ చోప్రా, రచన: కరణ్ అన్షుమాన్, ర్యాన్ సోరస్, కర్మణ్య అహుజ్జా, అనన్య మోడీ, కరణ్ గౌర్, వైభవ్ విశాల్, ప్రొడక్షన్: సుందర్ ఆరోన్, నిర్మాణసంస్థ: లోగో మోటివ్ గ్లోబల్ మీడియా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: విశాల్‌బజాజ్, నిశాంత్ పాండే, ఆరిఫ్ మీర్, తారాగణం: రానా దగ్గుబాటి, వెంకటేష్ దగ్గుబాటి, అర్జున్ రాంపాల్, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా.



# నిరక్షరాస్య మహిళలకు ఉపాధి



ఎగుమతి చేస్తున్నారు. వాళ్లనలా తీర్చిదిద్దుతోంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన 'నవ' సాధికారతా కేంద్రం. సుమారు 4 వేల మంది మహిళలను ఉపాధి బాట పట్టించింది.నవ లిమిటెడ్.. పాల్వంచ కేంద్రంగా నడిచే బహుళ ఉత్పత్తుల అంతర్జాతీయసంస్థ. అధికారిక సామాజిక బాధ్యత భాగంగా మహిళా సాధికారత కేంద్రాన్ని 2013లో నెలకొల్పింది. దీనిద్వారా చదువుకున్నవారికి టాలీడీటీపీ... పెద్దగా చదువు కోని, నిరక్షరాస్య మహిళలకు బ్యుటీషియన్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జనపనార, తాటాకు ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నారు. మెట్రోనగరాల నుంచి శిక్షకులను రప్పిస్తున్నారు. బ్యుటీషియన్ కోర్సులకు సింగపూర్ నుంచి శిక్షకురాలిని రప్పించారు. కోర్సు పూర్తయ్యాక ఆసక్తి ఉన్నవారు ప్రాంగణం ఆన్‌లైన్ ఆర్డర్‌లపై ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తున్నారు. నూతన మహిళా సహకార సంఘాన్నిఖీ ఏర్పాటు చేశారు. నాబార్డ్, ఎలిప్, జాతీయ హస్తకళా సొసైటీ వంటి సంస్థల సహకారంతో మెట్రో, ఇతర నగరాల్లో స్టాల్స్ పెడుతున్నారు. తాటాకుతో తయారయ్యే బుట్టలు, గిఫ్ట్ ఆర్టికల్స్ క్స్‌కు బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నంతోపాటు విదేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. కేవలం తాటాకు ఉత్పత్తులను రూ.20 లక్షలు దాటింది. సొసైటీ మొత్తం లావాదేవీలను త్వరలో రూ. కోటికి చేర్చుతామంటున్నారు నిర్వాహకులు. సొంతంగా వ్యాపారాలు చేసుకోవాలంటే వారికి బ్యాంకు రుణాలిప్పిస్తున్నారు. టైలరింగ్ నేర్చుకున్న వారికీ రాయితీపై కుట్టుమెషీన్లు అందించారు. గత అక్టోబరులో భారత దేశ పర్యటనకు వచ్చిన ఐవరీకోస్ట్ దేశ పారిశ్రామిక ప్రత్యేక బృందం, మహిళా లాక్‌డౌన్‌లో ఆసుపత్రులకు పిపి కిట్లు, మాస్కులు తయారుచేసాం. ప్రభుత్వ కూలీ ధరకే 5 లక్షల ఏకరూప దుస్తులను ప్రభుత్వ విద్యార్థులకు అందించాం. వచ్చిన ఆదాయంలో ప్రతి పైసా మహిళలకే దక్కింది. పేదలకు స్థానికం గానే నైపుణ్యాన్ని నేర్పుతున్నాం. ప్రభుత్వ సహకారంతో ఏటా వెయ్యి మందికి ఉచిత వసతితో కూడిన శిక్షణ కల్పించ డమే మా లక్ష్యం అంటారు సంస్థ మేనేజర్ ఎంజీఎం ప్రసాద్.



# నైపుణ్యం ఉంటే సక్సెస్ అవుతాం..

ఆసక్తి, అభిరుచి ఉంటే చాలు, ఏ రంగంలోనైనా అద్భుతాలు చేసి చూపించొచ్చు ఈ అమ్మాయిలే ఉదాహరణ డాక్టర్ కావ్య నాసా శాస్త్రవేత్తగా పనిచేస్తూనే ఇతర రంగాల్లోనూ తనదైన ముద్రవేస్తున్నారు. ఇక, కరిష్మా యాదవ్‌రెడ్డి అర్కిటెక్చర్‌పై ఇష్టంతో గూగుల్ కొలువుని సైతం వదిలి ఈ రంగంలో రాణిస్తున్నారు.



**చందమామను చూపిస్తే నాసాదాకా వెళ్లా ! -కావ్య**

హైదరాబాద్లోనే పుట్టి పెరిగా. చిన్నప్పుడు అమ్మానాన్న ఇంటి టెస్పికి తీసుకెళ్లి చంద్రుణ్ని చూపిస్తూ అన్నం తినిపించేవారు. నేనేమో చందమామపైకి మనం వెళ్లొచ్చా? పైన డైనోసార్‌లు ఉంటాయా అంటూ ఎన్నోప్రశ్నలు వేసేదాన్నట. పెద్దయ్యే కొద్దీ ఆసక్తి మరింత పెరిగింది. నాన్న ఇది గుర్తించి 45 ఏళ్ల వయసులో తన బ్యాంక్ ఉద్యోగాన్ని సైతం నాకోసం వదులుకున్నారు. కంప్యూటర్ కోర్సులు నేర్చుకుని నన్ను నాసాలో చేర్చేందుకు అమెరికాకు నివాసం మార్చారు. పదో తరగతి నుంచి అక్కడే చదివా ఇంట్లో ఇద్దరం ఆడపిల్లలమే అయినా ఎలాంటి ఆంక్షలు లేకుండా. స్వేచ్ఛగా పెరిగాం.



జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాట్‌లో ఎంఎస్ పూర్తిచేశా. పదేళ్లపాటు సీఎస్టి 100 స్టార్‌లైనర్‌లో వేర్వేరు హోదాల్లో పనిచేశా. ప్రస్తుతం వాసాలో శాస్త్రవేత్తగా ఉన్నా. లూనర్ సర్ఫేస్ ఆపరేషన్లో టెక్నికల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నా. ఈ ప్రయాణంలో నాలుగు 'సి'లు ముఖ్యమైనవి గుర్తించా. మహిళలు ఏది చేయాలన్నా ధైర్యం(కరేజ్)గా అడుగు ముందుకేయాలి. ఇది స్వతహాగా రావాలి. ఏం చేయాలనేదానిపై స్పష్టత (క్లారిటీ) ఉండాలి. అప్పుడే ఆత్మవిశ్వాసం(కాన్ఫిడెన్స్) వస్తుంది. చేసే పనిని అంగీతభావంతో (కమిట్మెంట్) చేయాలి. వృత్తి విషయం పక్కన పెడితే నా అభిరుచులకు ప్రాధాన్యం ఇస్తా అందుకే, మరో పక్క ప్రైవేట్ పైలట్, స్కూబా డైవర్‌గా, పర్వతారోహకురాలిగా, భరతనాట్యకళాకారిణిగా నన్ను నేను నిరూపించుకుంటున్నా

**గూగుల్ కొలువు వదిలి.. ఆర్కిటెక్చర్‌గా మారి ! -**

కరిష్మా ఇంటీరియర్ డిజైన్ కావాలని ఉన్నా మా ఊరు ఆ అవకాశం లేదు. పైగా అర్కిటెక్చర్ అంటే ఐదేళ్లు చదవాలి, అవకాశాలు తక్కువ, అమ్మాయిలకు అంత అనుకూలంగా ఉండదని మా ఇంట్లోవాళ్లు నన్ను కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో చేర్చారు. కళాశాల టాపర్‌ను. గూగుల్ డెవలపర్‌గా ఎంపికయ్యా. మంచి వేతనం.. అంతా బాగుంది కానీ ఎక్కడో అసంతృప్తి. దాంతో ఉద్యోగం మానేశా. ఈ సమయంలోనూ ఆర్కిటెక్చర్ కాకుండా స్నేహితులు, ఇతరుల ప్రభావంతో ఫ్యాషన్ డిజైనింగ్ చేశా. బొటిక్ పెట్టుకోవచ్చు.. తమకు స్నేహితులు అవుతామని స్నేహితులు చెప్పడంతో ఈ కోర్సు చేశా. ఆ తర్వాత హైదరాబాద్‌లో నేనొక ఫ్లాట్ కొనుగోలు చేశా. ఇంటిరియర్ కోసం చాలా సంస్థలను కలిసినా నా ఆలోచనలు వారికి అర్థమయ్యేవి కావు. ఇక లాభం లేదని నేనే ఇంటి ఇంటీరియర్స్‌ను చేయించుకున్నా.ఇల్లు చూసి అందరూ బాగుందని మెచ్చుకోవడంతో నాలో విశ్వాసం వచ్చింది. అప్పుడు 'బియాండ్ హోమ్స్' పేరుతో ఇంటీరియర్ సంస్థ ఏర్పాటు చేశా. రెండేళ్లలోనే అంతా మారిపోయింది. ప్రస్తుతం నా చేతిలో 28 ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. ఆసక్తి ఉన్న రంగంలో చలించాలంటే ధైర్యంగా అడుగు ముందుకు వేయడంతో పాటూ అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి... శ్రమించాలి. అప్పుడే సక్సెస్ అవుతాం.

**కాలపరిమిత ఉండాల్సిందే ...**

**- ఫాల్గుణి నాయర్** వ్యవస్థాపకురాలు, నైకా




లక్ష్యం ఉండటం ఎంత ముఖ్యమో.. దానికి నిర్దేశిత కాలపరిమితి పెట్టుకోవడమూ అంతే ముఖ్యం. 50 ఏళ్ల వచ్చేసరికి సొంత వ్యాపారం ప్రారంభించాలనేది నా లక్ష్యం. అంతకు రెండేళ్లు ముందే 2012లో నా వ్యాపార ప్రయాణం మొదలైంది. అప్పటికి కోటక్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ ఎండీగా ఉంది. కెరియర్లో ఎలాంటి సమస్య లేదు. పిల్లలు పైచదువులకు అమెరికా వెళ్లారు. వ్యాపారం ప్రారంభం అదే మంచి సమయం అనుకుని ఉద్యోగం విడిచిపెట్టా.

# వీటికీ ఎక్స్‌పైరీ ఉంటుంది..

**చాలావరకు తినే ఆహార పదార్థాల విషయంలోనే తయారీ, గడువు తేదీలను ఒకటికి రెండుసార్లు చూస్తుంటాం. అదే.. రోజూ వాడే వస్తువులకూ ఎక్స్‌పైరీ ఉంటుందన్న విషయం విస్మరిస్తుంటాం.** నెలసరి సమయంలో మనం ఉపయోగించే శ్యానిటరీ ఉత్పత్తులూ దీనికి మినహాయింపు కాదు. అయితే ఈ నిర్దేశమే జననేంద్రియాల్లో ఫెక్షన్లకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది క్రమంగా వివిధ రకాల ప్రత్యుత్పత్తి సమస్యలకు దారితీస్తుందని, భాగస్వామిని వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్యానిటరీ ఉత్పత్తుల గడువు తేదీ గురించి కొన్ని విశేషాలు..!

**ఏది, ఎన్ని రోజులు వాడాలి?** నెలసరి సమయంలో పరిశుభ్రతను పాటించేందుకు ప్రస్తుతం వివిధ రకాల శ్యానిటరీ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.



న్యాప్‌కిన్‌లు, మెన్స్ట్రువల్ కప్స్/ డిస్కులు, ట్యాంపన్స్.. వంటి వాటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. అయితే వీటిని కొనుగోలు చేసే చాలామంది ప్యాకెట్లపై తయారీ, గడువు తేదీలను పట్టించుకోరు. ఎందుకంటే ఇవి శరీరానికి బయట వాడే ఉత్పత్తులు కాబట్టి ప్రమాదమేమీ ఉండదన్నది చాలామంది ఆలోచన. కానీ అన్ని వస్తువులులాగే వీటికీ ఎక్స్ పైరీ ఉంటుందని, దాన్ని భర్తీ చేస్తే వాటిని ఎన్ని రోజులు వాడా లో పరిశీలించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఈ కోసం..

**ఇన్ఫెక్షన్లకు కారణం.. అదేనా?** ప్యాకెట్ కొత్తగా ఉందా, లేదా అనేది తెలుసుకోవడం.. కానీ దాని ఎక్స్‌పైరీ తేదీపై మన దృష్టి పడింది. అయితే కొన్నిసార్లు ప్యాకెట్ కొత్తగా ఉన్నా.. ఏళ్ల తరబడి అవి మూలన పడి ఉండటం వల్ల ఆ ప్రదేశంలోని తేమ, హ్యుమిడిటీ కారణంగా.. వాటిపై కంటికి కనిపించని, వైరస్‌లు వృద్ధి చెందే ప్రమాదం ఉంది. ఇలాంటి వాటిని ఉపయోగించడం వల్ల జననేంద్రియాల్లో ఫంగల్ ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. ఫలితంగా ఆ భాగంలో దురద, ఎర్రటి దద్దుర్లు, మంట.. వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. నిపుణులు. అందుకే కోరి సమస్యను కొని తెచ్చుకునే కంటే. కొనుగోలు చేసేటప్పుడే తయారీ గడువు తేదీలను పరిశీలించడం, సరిగ్గా ప్యాక్ చేసిన వాటినే కొనడం మంచిదని గుర్తుపెట్టుకోండి..

# ఇండక్షన్ స్టవ్ వాడుతున్నారా?



ఇండక్షన్ మామూలు స్టవ్ పోలిస్తే దీని వాడకంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఒక్కోసారి కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశముంటుంది. ఈ క్రమంలో ఇండక్షన్ స్టవ్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఓసారి చూద్దాం..

✦ ఇండ క్షన్ స్టవ్ వాడుతున్న ప్పుడు సాధ్యమైనంత వరకు దానికి సరిపోయే పాత్రలనే ఎంచుకోవాలి.

✦ కొందరు ఇండక్షన్ స్టవ్ సైతం గ్యాస్ స్టవ్ పక్కనే పెడుతుంటారు. దీనివల్ల సాధారణ సమయాల్లో ఎలాంటి నష్టం కలగదు. కానీ ఎప్పుడైనా పొరపాటున గ్యాస్ లీకైతే మాత్రం ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే కిచెన్ ప్లాట్‌ఫారంపై వేర్వేరు చోట్ల అమ ర్చు కోవడం, తగిన జాగ్రత్త లు తీసుకోవడం తప్పనిసరి.

✦ ఇండక్షన్ స్టవ్‌ని రేడియోలు, టీవీలు, కంప్యూట ర్లకు దూరంగా ఉండాలి. ఎందుకంటే అయస్కాంత క్షేత్ర ప్రభావం వల్ల అవి పాడైపోయే అవకాశాలున్నాయి..

✦ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్‌టెన్షన్ ప్లగ్ బాక్సులకు ఇండక్షన్ స్టవ్ ప్లగ్‌ని అనుసంధానించ కూడదు.

✦ఇండక్షన్ స్టవ్‌ని శుభ్రం చేసే క్రమంలో నీటిని ఉపయోగించకుండా మెత్తని వస్త్రంతో మాత్రమే తుడవాలి.

✦ ఇండక్షన్ స్టవ్‌కి ఉన్న రంధ్రాల్లో దుమ్ము, ధూళి చేరకుండా చూసుకోవాలి.

✦ స్టవ్‌కి ఏమైనా పగుళ్ల వచ్చినట్లనిపిస్తే దానిని ఉపయోగించ కూడదు.

✦. అలాగే స్టవ్ దగ్గర్లో ఎలాంటి లోహ సామగ్రిని ఉంచకూడదు.

✦ ఇండక్షన్ స్టవ్ విద్యుత్‌తో పని చేస్తుంది. కాబట్టి వీలైనంత వరకు దీనిని చెక్క టేబుల్‌పై పెట్టడం మంచిది. అంతేకాకుండా సెరామిక్ టైల్స్, సిమెంట్ ఫ్లోర్ పైన కూడా పెట్టుకోవచ్చు. అయితే ఈ స్టవ్ మెటల్ టేబుల్ పైన మాత్రం పెట్టకూడదు. దీనివల్ల షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# ఓట్స్‌తో టేస్టీ స్నాక్స్

**కావలసినవి :**

ఆలుగడ్డలు: రెండు, చీజ్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, మసాలా ఓట్స్: అర కప్పు, మైదా: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్ ఫ్లోర్: పావుకప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ముందుగా ఆలుగడ్డల్ని ఉడకబెట్టి మెత్తగా మెదపాలి. ఓట్స్ను మిక్సీ జార్లో వేసి బరకగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో మైదా వేసి కొద్దిగా నీళ్లుపోసి జారుగా కలపాలి. మరో గిన్నెలో ఆలు ముద్ద, కారం, మిరియాల పొడి, ఉప్పు వేసి.. తగినంత కార్న్ ఫ్లోర్, చీజ్ వేసి ముద్దగా చేసుకుని అరగంట పాటు మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనె పోసి వేడి చేయాలి. మిశ్రమాన్ని చిన్నచిన్న ఉండలు చేసుకుని మైదా పిండిలో ముంచి, ఓట్లలో దొర్లించాలి. ఆ ఉండ లను కాగిన నూనెలో వేసి దొరగా కాల్చు కుంటే నోరూరించే ఓట్స్ చీజ్ బాల్స్ సిద్ధం.




# 'ఫేషియల్ కప్పింగ్' అవసరం?

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడుతుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేషియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్ను పోలి ఉన్నా.. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు. మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలి? తెలుసుకుందాం రండి..

**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్ కూడా ఇలాంటిదే కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి.. చర్మాన్ని పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటు న్నారు నిపుణులు, బాడీ కప్పింగ్లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్న ప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఫేషియల్ కప్పింగ్‌ల్లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

**కప్పింగ్.. దశల వారీగా!** బాడీ కప్పింగ్ మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్త మృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం..



◆ ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

◆ ఇప్పుడు చేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. ఈ కొన్ని చుక్కల ఫేస్ ఆయిల్/సీరమ్ని కూడా వాడవచ్చు. దీనివల్ల కప్ప మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.

◆ గడ్డం వద్ద నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్పి అమర్చుకొని.. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడ కప్పి కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారిగా కప్స్ని అమర్చుకొని తొలగించుకోవాలి.

◆ బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్ని కూడా ఉపయోగించవచ్చు. ఇలా అవసరమైన ముఖభాగాల్లో కప్పి ఉంచుకోవాలి.

◆ ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్ల కప్పడం పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడిపొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/ సీరం రాసుకొని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీనివల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసనిస్తుంది. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ◆ ఆపై మీ బ్యూటీ రొటీని ని యధావిధిగా కొనసాగించవచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాలను చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్ని ఇంట్లోనే చేసుకోవచ్చు.. లేదంటే నిపుణుల సహాయం తీసుకోవచ్చు. అంతేకానీ సొంత ప్రయత్నాలు మాత్రం వద్దంటున్నారు. నిపుణులు. ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడే సత్ఫలితాలు పొందొచ్చు.

అందరికీ సూటవుతుందా?అందాన్ని పెంచే ఫేషియల్ కప్పింగ్ పద్ధతిని పాటించాలంటే కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు.

◆ ఒకే ప్రదేశంలో ఎక్కువసేపు ఉంచకూడదు. దానివల్ల అక్కడ మచ్చలు పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి కప్ అమర్చుకునే ప్రదేశాన్ని నిర్ణీత సమయాల్లో మార్చాల్సి ఉంటుంది.

◆ సున్నితమైన చర్మతత్వం, వివిధ రకాల చర్మ సమస్యలు/ఇన్ఫెక్షన్లు ఉన్న వారు ఈ థెరపీ తీసుకోకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.

◆ అలాగే వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, నెలసరిలో ఉన్న వారు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు, కొవ్వులు అధికంగా ఉండే వారు.. ఫేషియల్ కప్పింగ్‌కి దూరంగా ఉండాల!

◆ ఫేషియల్ కప్పింగ్ కారణంగా కొంతమందిలో వికారం, అలసట, మగతగా అనిపించడం... వంటి దుష్ప్రభావాలు కనిపించడం!

కాబట్టి ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని, నిపుణుల సలహా ప్రకారం ఈ చికిత్స తీసుకోవడం వల్ల ఆశించిన ఫలితాలు సొంతం చేసుకోవచ్చు.

ఆధ్యాత్మికం

# దత్తాత్రేయుడు



దత్తాత్రేయుడు బ్రహ్మా, విష్ణు, మహేశ్వరుల అంశలతో అవతారమెత్తిన దివ్యమూర్తి, ఆ స్వామి మేడి చెట్టు (ఔదుంబర్) నీడలో కొలువై ఉంటాడు. మూడు శిరస్సులు, ఆరు చేతులు కలిగిన దత్తాత్రేయుని భిక్షువు రూపం అహంకార నాశనానికి ప్రతీక. సదా ఆయనను వెన్నంటి ఉంటే గోవు ధరణికి, శునకాలు వేదాలకు ప్రతీకగా భావిస్తారు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ పురాణం, రామాయణం, భారత, భాగవతాల్లో దత్తాత్రేయుని ప్రస్తావన ఉంది. ముఖ్యంగా శ్రీగురు చరిత్రలో దత్తాత్రేయుని అవతారాల గురించి వివరంగా లిఖితమైంది. ఆధ్యాత్మిక ప్రేరణ కల్గించే ఈ గ్రంథంలో దత్తాత్రేయుని గురుతత్వం, దైవత్వం, ఆధ్యాత్మిక బోధనలు ఉన్నాయి. దత్త జయంతిని పురస్కరిం చుకొని భక్తులు శ్రీ గురుచరిత్ర పారాయణ చేస్తారు. ఇలా చేయటం వల్ల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భక్తుల విశ్వాసం.24 చరాచరాలను గురువు లుగా భావించాడు. అవి 1. భూమి 2. జలం 3. అగ్ని 4. వాయువు దత్తాత్రేయుడు తన ఆత్మనే గురువుగా భావించి తనకు ఎంతో కొంత జ్ఞానాన్ని ప్రసాదించిన 19. శిశువు 20. కన్య 21, సర్పం 22. విలుకాడు 23. సాలీడు 24. గొంగళిపురుగు5. ఆకాశం 6. చంద్రుడు 7. సూర్యుడు 8.పావురం 9. కొండచిలువ 10. తేనెటీగ 11. తేనెటీగల పెంపకం దారుడు 12. గద్ద. 13. సముద్రం 14. చిమ్మట కీటకం 15. ఏనుగు 16. జింక 17. చేప 18. వేశ్య దత్తాత్రేయుడు. దత్తా త్రేయుని ఆలయాల్లో వినిపించే 'దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా' మంత్రం భక్తుల హృదయాల్లో ప్రశాంతత ఆవరిస్తుంది.

# మన తోటలో ఉల్లికాడ

**సూప్‌కి చక్కటి రుచి రావాలన్నా, వంటకాలకు చక్కటి ఆరోమాతో పాటు గార్నిష్ కూడా కావాలపించినా..** స్ప్రింగ్ ఆనియన్స్‌ని ఎంచుకుంటే చాలు. వీటిని వంటింటి బాల్కనీలోనూ సులువుగా పెంచుకోవచ్చు. అదెలాగో చూద్దామా !

ఉల్లికాడలు, ఉల్లికోళ్లు, ఉల్లిపరక, గ్రీన్ ఆన్స్... ఇలా స్ప్రింగ్ అన్ని చాలా పేర్లే ఉన్నాయి. దీన్ని ఉల్లిపాయగా మారకముందే కత్తిరించి కూరల్లో వాడతారు. ఇవి రుచిలో సాధారణ ఉల్లిపాయల కంటే కాస్త ఘాటు తక్కువగా ఉంటాయి. మెసపొటేమియా కాలం నాడే ఉల్లికాడల్ని వాడిన ఆధారాలూ దొరికాయట. ఈ పోషకాల ఉల్లి పొరకను చైనా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా వంటి తూర్పు ఆసియా దేశాల వంటకాల్లో ఎక్కువ వాడతారట. చైనీయులు సుమారు 2000 ఏళ్ల క్రితం నాటి నుంచే వీటిని వాడుతున్నారట.

మట్టి వదులుగా ఉల్లికాడలు, ఉల్లికోళ్లు, ఉల్లిపరక,

గ్రీన్ ఆన్స్... ఇలా స్ప్రింగ్ ఆన్నియు చాలా పేర్లే ఉన్నాయి. దీన్ని ఉల్లిపాయగా మారకముందే కత్తిరించి కూరల్లో వాడతారు. ఇవి రుచిలో సాధారణ ఉల్లిపాయల కంటే కాస్త ఘాటు తక్కువగా ఉంటాయి. మెసపొటేమియా కాలం నాడే ఉల్లికాడల్ని వాడిన ఆధారాలూ దొరికాయట.



ఈ పోషకాల ఉల్లి పొరకను చైనా, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా వంటి తూర్పు ఆసియా దేశాల వంటకాల్లో ఎక్కువ వాడతారట. చైనీయులు సుమారు 2000 ఏళ్ల క్రితం నాటి నుంచే వీటిని వాడుతున్నారట.



# సౌతాఫ్రికా టి20 లీగ్ టైటిల్ రేసులో సన్‌రైజర్స్

## సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ మరోసారి టైటిల్ రేసులో నిలిచింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో జొబర్గ్ సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది. సెంచూరియన్ వేదికగా సాగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూపర్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. ఓపెనర్లు బెడింగ్‌హాం (14 బంతుల్లో 27), టోనీ డి జోర్జి (9 బంతుల్లో 14) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించగా, జోర్డాన్ హెర్మాన్ (16 బంతుల్లో 12), అబెల్ (10 బంతుల్లో 10) నిరాశపరిచారు. ఈ క్రమంలో ఐడెన్ మార్క్రమ్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 40 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 62 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ 21 బంతుల్లో 26 పరుగులు చేయగా, ఆఖర్లో మార్కో జాన్సెన్ మెరుపు ఇన్నింగ్స్ (12 బంతుల్లో 23) ఆడాడు. ఫలితంగా సన్‌రైజర్స్ 6 వికెట్లు నష్టానికి 184 పరుగులు నమోదు చేయగలిగింది. జొబర్గ్ సూపర్ కింగ్స్ బౌలర్లలో ఇమ్రాన్ తాహిర్, విల్‌జోయెన్ చెరో 2 వికెట్లు దక్కించుకోగా, మహీశ్ తీక్షణ, మొయిన్ అలీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో జొబర్గ్ శుభారంభమే అందుకున్నా దానిని కొనసాగించలేకపోయింది. ఓపెనర్లలో డెవాన్ కాన్వే (20 బంతుల్లో 30) రాణించగా, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (18 బంతుల్లో 19) మాత్రం విఫలమయ్యాడు. మిగిలిన ఆటగాళ్లలో జేపీకింగ్ (9), విహాన్ ల్యూబే (13), మొయిన్ అలీ (0),




హార్డస్ విల్‌జోయెన్ (14) పూర్తిగా నిరాశపరచగా, వికెట్ కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ధనాధన్ దంచికొట్టాడు. కేవలం 17 బంతుల్లోనే 37 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా ఇవాన్ జోన్స్ (17 బంతుల్లో 22 నాటౌట్) రాణించాడు. కానీ అప్పటికేపరిస్థితి చేజారిపోయింది. 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్లు నష్టపోయిన జొబర్గ్ సూపర్ కింగ్స్ 152 పరుగులకేపరిమితమైంది. దీంతో 32 పరుగుల తేడాతో గెలుపొందిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జొబర్గ్‌ను ఎలిమినేట్ చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది.

# ఐపిఎల్ ఆరెంజ్ క్యాప్ హీరోస్

## బ్యాటింగ్ నైపుణ్యాలతో చెరగని ముద్ర

### ఈ యేడాది ఎవరిని వరించేనో?



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిష్టాత్మక టి20 టోర్నమెంట్ కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌కు ప్రదానం చేసే ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకోవడానికి ప్రతీ ఆటగాడు పోటీపడతాడు. త్వరలో జరగబోచూ ఐపీఎల్‌లో ఈ ఏడాది ఆరెంజ్ క్యాప్ ఎవరికి దక్కుతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. ఆరెంజ్ క్యాప్ విజేతలు తమ సుప్రీం బ్యాటింగ్ నైపుణ్యాలతో ఐపీఎల్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఐపీఎల్ ప్రారంభమైన 2008-2025 ఇప్పటి వరకూ ఆరెంజ్ క్యాప్ విజేతల జాబితాలో తొలిసారి ఆస్ట్రేలియా ప్లేయర్ షాస్ మార్స్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడి 616 పరుగులు చేశాడు. తదుపరి వరుసగా మాథ్యూస్ హెడెస్ (2009), సచిన్ టెండూల్కర్ (2010), క్రిస్ గేల్ (2011, 2012), మైఖేల్ హస్సీ (2013), రాబిన్ ఊతప్ప (2014), డేవిడ్ వర్నర్ (2015, 2017, 2019), విరాట్ కోహ్లీ (2016, 2024), వేస్ విలియంసన్ (2018), కేఎల్ రాహుల్ (2020), రుతురాజ్ గైక్వాడ్ (2021), జోస్ బట్లర్ (2022), శుభ్‌మన్ గిల్ (2023)లు ఆరెంజ్ క్యాప్‌లు గెలుచుకున్నారు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఈ స్టార్లు, క్రికెట్ చరిత్రలోనే రికార్డు సృష్టించారు. వీరిలో పలువుర

ు ఆటగాళ్లు రిటైర్మెంట్ అనంతరం కోచ్‌లు, కామెంటేటర్లు, టీం మెంటర్లు వంటి విభిన్న పాత్రల్లో కొనసాగుతున్నారు. తొలిసారి ఆరెంజ్ క్యాప్ గెలిచిన భరత్ ఆటగాళ్లలో 2010లో 618 పరుగులు చేసి ముంబై ఇండియన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన సచిన్ టెండూల్కర్, రిటైర్మెంట్ తర్వాత కూడా క్రికెట్‌కు దగ్గరగానే ఉన్నాడు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ మెంటర్‌గా సేవలు అందిస్తున్నాడు. విరాట్ కోహ్లీ 2016, 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడి 973, 741 పరుగులు చేశాడు, 2016లో విరాట్ కోహ్లీ సాధించిన 973 పరుగుల రికార్డ్ ఇప్పటికీ ఎవ్వరూ చేరుకోలేని ఘనతగా నిలిచింది. కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ, కోహ్లీ ఇప్పటికీ బెంగళూరు జట్టుకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున 670 పరుగులు చేసి 2020లో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. రాహుల్ ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భారత జట్టులో కూడా ప్రధాన బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కీలకంగా వ్యవహరించడమే కాకుండా, 635 పరుగులు చేసి తన సంచలనాత్మక ప్రదర్శనతో 2021లో చెన్నై జట్టును టైటిల్ గెలిపించాడు. ఇప్పటికీ సీఎస్‌కే తరపున నంబర్ 1 ఓపెనర్‌గా కొనసాగుతున్నాడు. భవిష్యత్తులో భారత జట్టుకు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టులో 2023లో ఆడి 890 పరుగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన గిల్, తన అద్భుతమైన ఫామ్‌తో భారత జట్టులో కీలక బ్యాట్స్‌మన్‌గా ఎదిగాడు. అన్ని ఫార్మాట్‌లలో అతను భారత క్రికెట్ భవిష్యత్తుగా నిలుస్తున్నాడు.






# గాయత్రికి పసిడి

## జాతీయ క్రీడల్లో టిజి టీమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదే ఖాతాలో మూడో స్వర్ణ పతకం చేరగా, మహిళల ఆర్చరీలో తెలంగాణ టీమ్‌కు కాంస్యం దక్కంది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల కనోయ్ స్లాలోమ్ కే-1 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాగిడి గాయత్రి పసిడి పతకం సాధించింది. అలాగే ఆర్చరీలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక రజతం, ఒక కాంస్యం లభించాయి. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తిరుమూరు గణేశ్ మణిరత్నం-మాదాల సూర్య హంసిని జోడీ రజత పతకం గెలిచింది. ఫైనల్లో గణేశ్-సూర్య హంసిని ద్వయం 148-154 పాయింట్ల తేడాతో రిషభ్ యాదవ్-దీప్షిక (హరియాణా) జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తిరుమూరు గణేశ్ మణిరత్నం కాంస్య పతకం సంపాదించాడు. మరోవైపు తెలంగాణ ఖాతాలో ఒక కాంస్య పతకం చేరింది. మహిళల ఆర్చరీ కాంపౌండ్ టీమ్ విభాగంలో చికిత, మానస నయన, శ్రేష్ఠరెడ్డి, మన్సూరా హసీబాలతో కూడిన తెలంగాణ జట్టు కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఇందులో తెలంగాణ జట్టు 232 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. తదుపరి పోటీలు ముగిసే సమయానికి ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, 1 రజతం, 4 కాంస్యాలతో కలిపి 8 పతకాలతో 18వ స్థానంలోనూ, తెలంగాణ 1 స్వర్ణం, 3 కాంస్యాలతో కలిపి 4 పతకాలతో 25వ స్థానంలో ఉన్నాయ.

# గుజరాత్ జెయింట్స్ మహిళా జట్టుకు కొత్త కెప్టెన్

**న్యూఢిల్లీ:** మహిళల ఐపీఎల్-2025 సీజన్ ప్రారంభానికి ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంత వరకూ పనిచేసిన కెప్టెన్‌ను మార్చి కొత్త కెప్టెన్‌ను గుజరాత్ యాజమాన్యం నియమించింది. ఇంత వరకూ పనిచేసిన బెత్ మూనీ (ఆస్ట్రేలియా) స్థానంలో ఆష్లే గార్డనర్‌ను (ఆస్ట్రేలియా) నూతన సారధిగా నియమిస్తున్నట్లు జెయింట్స్ యాజమాన్యం ప్రకటించింది. గత రెండు సీజన్లలో పేలవ ప్రదర్శనల నేపథ్యంలో కెప్టెన్‌ను మారుస్తున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. జెయింట్స్ గత రెండు సీజన్లలో (2023, 2024) చిట్ట చివరిస్థానంలో నిలిచింది. 2023 సీజన్లో 8 మ్యాచ్‌లు ఆడగా, అందులో 2 మ్యాచ్‌లను గెలిచిన జెయింట్స్, 2024 సీజన్లోనూ అదే ప్రదర్శనను పునరావృతం చేసింది.




గత రెండు సీజన్లలో జెయింట్స్ ప్రదర్శన బాగా లేనప్పటిక గార్డనర్ మాత్రం వ్యక్తిగతంగా రాణించింది. గార్డనర్ డబ్ల్యూ పీఎల్ మొత్తంలో 324 పరుగులు చేసి 17 వికెట్లు పడగొట్టింది. కాగా తనను కెప్టెన్‌గా నియమించడం పట్ల గార్డనర్ హర్షం వ్యక్తం చేసింది. జట్టును ముందుండి నడిపించడానికి ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. తమ జట్టులో భారతీయ ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొంది. జెయింట్స్ కెప్టెన్‌గా ఎంపిక కావడం తనకు దక్కిన గౌరవమని తెలిపింది. తదుపరి సీజన్లో జెయింట్స్‌కు నాయకత్వం వహించడానికిసిద్ధం గా ఉన్నానని ప్రకటించింది.

# 'ఇవి' రంగానికి బడ్జెట్ బూస్ట్..

**ముంబై, ఫిబ్రవరి 6:** ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని తొలగించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించడంతో ఎలక్ట్రిక్ వాహనాలు మరింత సరసమైన ధరకు అందుబాటులోకి రానున్నాయి. లిథియం అయాన్ బ్యాటరీలు, సంబంధిత రంగాల స్థానిక తయారీని పెంచడానికే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కీలకమైన చర్యలను తీసుకుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో కోబాల్ట్ పౌడర్, లిథియంఅయాన్ బ్యాటరీవ్యర్థాలు, స్క్రాప్, సీసం, జింక్, ఇతర పన్నెండు కీలకమైన ఖనిజాలపై బీసీడీ నుంచి పూర్తి మినహాయింపును ప్రకటించారు. అంతేకాకుండా అవసరమైన బ్యాటరీ ఉత్పత్తి పరికరాలపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్రం తాజా నిర్ణయంతో బ్యాటరీ తయారీ ఖర్చులు తగ్గి ఎలక్ట్రిక్ వాహనాలు మరింత తక్కువ ధరకే వినియోగదారులకు అందుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో బ్యాటరీలు, బ్యాటరీ సెల్లను ఉత్పత్తి చేయడంలో చురుకుగా పనిచేస్తున్న టాటామోటార్స్, ఓలా ఎలక్ట్రిక్, లాగ్9 మెటీరియల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి వాటితో స్థానిక ఉత్పత్తిదారులకు కేంద్రం చర్యలు మరింత ప్రోత్సాహకంగా మారనున్నాయి. భారతదేశంలో



బ్యాటరీలకు ప్రధాన సరఫరాదారులుగా కొనసాగుతున్న చైనా, దక్షిణ కొరియాతో సహా ఇతరమార్కెట్లపై ఆధారపడడాన్ని తగ్గించడానికి స్థానిక తయారీ ఊతం ఇవ్వడానికి కేంద్రం ఈచర్యలు తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశానికి సంబంధించిన బ్యాటరీ రీసైక్లింగ్, తయారీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి బడ్జెట్ 2025 కీలకంగా మారుతుందని వివరిస్తున్నారు. బ్యాటరీరీసైక్లింగ్, 'ఇవి' సరఫరా విషయాల్లో పెట్టుబడిని పెంపొందించడంతో పాటు 'ఇవి' మొబైల్ బ్యాటరీల తయారీ పెరుగుతుందని తద్వారా స్థానికులకు ఉద్యోగాలు కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈవీ బ్యాటరీ రంగం ప్రధానంగా పన్ను మినహాయింపు నుంచి ప్రయోజనం పొందుతుంది. ముఖ్యంగా కేంద్రం చర్యల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సరసమైనవిగా మారతాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ, దేశీయ మార్కెట్లు నష్టాల్లో ముగియడం విశేషం. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు వెలువడనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద క్రితం ముగింపు 78,271.28 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ, రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి సెన్సెక్స్ 213.12 పాయింట్లు నష్టపోయి 78,058.16 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.60గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి, స్టేట్



బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడయింది. భారతదేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజాగా ఉద్యోగులకు మార్చి నెలాఖరులోగా అన్యువల్ కాంపెన్సేషన్ రివిజన్ లెటర్స్ విడుదల చేస్తామని తెలిపింది. అయితే డెలివరీ యూనిట్ల నుంచి వచ్చిన సిఫార్సుల ఆధారంగా పెంపుపై పని చేస్తున్నట్లు చెప్పారు. జాబ్ లెవెల్ 5 అండ్ అంతకంటే తక్కువ ఉన్నవారికి జనవరి 1 నుంచి పెంపుదల అమల్లోకి వస్తుంది. అలాగే జాబ్ లెవెల్ 6 ఇంకా అంతకంటే పై ఉన్నవారికి ఏప్రిల్ 1 నుంచి వేతన పెంపు లభిస్తుంది అని బెంగళూరులోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ షాజీ మాథ్యూ ఉద్యోగులకు టౌన్‌హాల్‌లో తెలిపిన విషయం విదితమే.

# ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త: ఎల్‌ఐసి

**ముంబై, ఫిబ్రవరి 6:** ఫేక్ యాప్స్ అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్‌లు సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. ఎల్ఈసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్‌లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్‌లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఈసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఈసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ




వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి అని సూచి ంచింది. ఇతర మార్గాల ద్వారా చెల్లింపులకు ఎస్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎస్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురైతే. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన (ఆండ్రాయిడ్/ఐఓఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 6:** ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దాదాపు దశాబ్దానికి పైగా పతనం వల్ల మార్కెట్లో కనుమరుగయ్యాయి. విడిపోయినప్పుడు అన్నతో సమానంగా ఆస్తులు పొందిన అనిల్ తర్వాతి కాలంలో భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన సంగతి తెలిసిందే. అయితే దాదాపు ఏడాది కాలం నుంచి అనిల్ అంబానీ తన రెండవ ప్రయాణంలో అనేక విజయాలను నమోదు చేస్తున్నారు. కంపెనీలను అప్పులనుంచి విముక్తి చేస్తున్నారు. అయితే కుమారుల సహకారంతో వ్యాపారంలో తిరిగి పుంజుకుంటున్న అనిల్ అంబానీ నిరంతరం కొత్త విజయాలను సాధిస్తూ తన కంపెనీలను పునః నిర్మిస్తున్నారు. వివరాల్లోకి వెళితే అనిల్ అంబానీకి చెంది రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లలో భారీ పెరుగుదలను నమోదు చేశాయి. గురువారం ఇంట్రాడేలో స్టాక్ ధర 7శాతం మేర లాభపడి రూ.43.69కి చేరింది. దీనికి కారణం డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ పవర్ రూ.41.95 కోట్ల లాభాన్ని నమోదు చేయటమే. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ భారీ నష్టాన్ని చూసిన సంగతి తెలిసిందే. రిలయన్స్ పవర్ క్రమంగా తన అప్పుల భారాన్ని తగ్గించుకుంటూ, కొత్త ప్రాజెక్టులపై దృష్టిని కేంద్రీకరించటం కొనసాగించటంతో 5




ఏళ్ల కాలంలో స్టాక్ ధర 3700 శాతానికి పైగా పెరుగుదలను చూసింది. గత ఏడాది కంపెనీ పనితీరును పరిశీలిస్తే.. అంబానీ పవర్‌కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో రూ.1,136.75 కోట్ల నష్టాన్ని చూసింది. డిసెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ వ్యాపార ఆదాయం రూ.2159.44 కోట్లుగా ఉండగా.. ఖర్చులు రూ.2109.56 కోట్లుగా నమోదు చేసింది. ప్రస్తుతం కంపెనీ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ప్రాజెక్టులను దక్కించుకునేందుకు అడుగులు వేస్తోంది. ఇతర దేశాల్లో సైతం ప్రాజెక్టులను చేపడుతోంది. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్న ప్రధాన అంశం కంపెనీ పూర్తిగా రుణాలను చెల్లించి జీరో బ్యాంక్ లోన్స్ స్థాయికి చేరుకోవటమే. దీనికి తోడు ప్రస్తుతం కంపెనీ పనితీరు మెరుగుపడి త్రైమాసికంలో చాలా కాలం తర్వాత లాభదాయకమైన రిపోర్ట్ కార్డ్ రావటం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది. మార్చి 27, 2020లో పవర్ కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.1.13 రేటు వద్ద ఉన్నాయి. అయితే కంపెనీపై నమ్మకంతో ముందుకు సాగిన పెట్టుబడిదారులు ప్రస్తుతం స్టాక్ దూకుడు పెరుగుదల నుంచి మంచి లాభాలను ఆర్జిస్తున్నారు.

# ఎస్‌బిఐ నికర లాభం 84% వృద్ధి

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడవ త్రైమాసిక ఫలితాలను అదరగొట్టింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో స్టాండెలోన్ ప్రాతిపదికన రూ.16,891 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.9.163 కోట్ల నికర లాభంతో పోలిస్తే నికర లాభం 84శాతం పెరిగింది. మార్కెట్ అంచనాలు మించి నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే మాత్రం నికర లాభంలో 8శాతం క్షీణత నమోదైంది. రెండవ త్రైమాసికంలో నికర లాభం రూ.18,331 కోట్లుగా ఉంది. ఇక సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి 10శాతం వృద్ధితో రూ.1.17 లక్షల కోట్లకు పెరిగింది. గత త్రైమాసికంలో 2.13 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 2.07 శాతానికి తగ్గాయి. అలాగే 0.53 శాతంగా ఉన్న నికర ఎన్‌పిఎలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఫలితాల నేపథ్యంలో బ్యాంకు షేర్లు 0.39శాతం నష్టంతో 763.05 వద్ద కొనసాగింది.




# వాణిజ్యం

## బ్లాక్‌రాక్‌లో కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రపంచంలోనే ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ ఇంక్. భారత్‌లో దాదాపు 1,200 మంది కొత్త ఉద్యోగులను నియమించుకోనుంది. దీని ద్వారా దేశంలో తన ఉద్యోగుల సంఖ్యను విస్తరించే ప్రణాళికలను ప్రకటించారు. కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) సామర్థ్యాలను పెంచడం, ముంబై, గుర్గావలో బహట్స్‌గా పిలువబడే దాని సపోర్ట్ హబ్లను పెంచేందుకు ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ తోడ్పడుతుందని కంపెనీ ప్రకటించింది. మెరుగైన అసెట్ మేనేజ్మెంట్ సేవల కోసం ఏఐను ఉపయోగించుకోవాలంటే బ్లాక్ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ ఉద్యోగాలు కల్పించనున్నారు. ఇంజినీర్లు, డేటా నిపుణులతో సహ కృత్రిమ మేధ సాంకేతికతల అభివృద్ధి, వాటిని అమలు చేసే విభాగాల్లో రిక్రూట్‌మెంట్ ఉంటుందని కంపెనీ అధికారులు తెలిపారు. ముంబ్రి, గుర్గావ్ బ్లాక్‌లోని రాక్ బహట్లు




ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్, రిస్క్ మేనేజ్‌మెంట్ మెంట్, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్, బిజినెస్ ఆపరేషన్స్, డేటా అనలిటిక్స్ వంటి విలువ ఆధారిత సేవలకు సంబంధించి కొత్త ఆవిష్కరణలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఉద్యోగులతో మొత్తం భారత్‌లో వీరి సంఖ్య 3,500కు చేరుతుంది. బ్లాక్ సంస్థ ప్రికిన్ అనే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీని కూడా కొనుగోలు చేయనుంది. దానితో బెంగళూరులో 1,500 మంది ఉద్యోగులతో గ్లోబల్ సామర్థ్యాల కేంద్రాన్ని బ్లాక్‌రాక్ సొంతం చేసుకో నుంది. ఈ కొనుగోలు సంస్థ ఇంటెలిజెన్స్, అనలిటిక్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థకు కీలకమైన కార్యకలాపాలు స్థావరంగా ఈ బెంగళూరు కార్యాలయంలో ఉన్నట్లు కంపెనీ ప్రదర్శిస్తోంది. పెరుగుతున్న శ్రామిక శక్తికి అనుగుణంగా ముంబైలోని శివారులోని గోరేగావ్‌లో అదనపు కార్యాలయ ఒదిరాయ్ రియాల్టీ లిమిటెడ్ నుంచి బ్లాక్‌టెక్ లీజుకు తీసుకువెళ్లింది. దీనికి సంబంధించి ఇరు సంస్థల మధ్య దాదాపు రూ.400 కోట్లు విలువైన డీల్ కుదిరింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.